ఈ పేపర్ కోసం www.visionandhra.in చూడండి



# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

గురువారం 07-08 -2025 సంపుటి: 27 సంచిక: 121 | Thursday 07- 08- 2025 Vol.No 27 Issue No .121 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.4.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA www.visionandhra.in







# బిసి రిజర్వేషన్లపై మీకెందుకు కక్ష

- తెలంగాణపై గుజరాతీల పెత్తనం ఏంది?
- 42శాతం రిజర్వేషన్లు ఇస్తారా.. గద్దె దింపాలా?
- మోడీపై నేరుగా విమర్శలు గుప్పించిన సిఎం రేవంత్
- ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నాల ఉద్వేగ పూరిత ప్రసంగం
- బిజెపి, బిఆర్ఎస్ తీరును తూర్పారా పట్టిన రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ,ఆగస్ట్6: బీసీ రిజర్వేషన్ల బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపకపోతే.. ప్రధాని మోదీని గద్దెదించి, రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుని బీసీ రిజర్వేషన్లు సాధించుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధాని మోదీ మెడలు వంచేందుకే ఢిల్లీలో మహాధర్నా చేపట్టామని.. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లులకు ఆమోదం తెలకపోతే ప్రధాని మోదీని గద్దె దింపుతామని హెచ్చరించారు. బీజేపీ మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ చెప్పినా మోదీ ప్రధాని పదవి వదులుకోవడం లేదని.. 75 ఏళ్ల నిబంధన ఆయనకి వర్తించదా అని ప్రశ్నించారు. మోదీ గద్దె దిగనా.. దిగకపోయినా.. 2029లో మేమే ఆయనను గద్దె దింపి.. రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుంటామని..ఇదే మా శపథమని ఘాటు వ్యాఖ్యలు చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని 150 సీట్లకే పరిమితం చేస్తామని సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ టీ-పీసీసీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..రిజర్వేషన్లు 42 శాతం ఇవ్వాలని రెండు బిల్లులను ఆమోదించాం. ఆనాటి సీఎం కేసీఆర్ బీసీలపై కక్ష గట్టి తెలంగాణలో 50 శాతం మించకుండా చట్టం చేశారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే చట్టాన్ని తొలగించేందుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును చట్టం చేసి గవర్నర్ రాష్ట్రపతికి పంపించారు. 50 శాతం క్యాప్‌ను తొలగించే ఆర్డినెన్స్ కూడా రాష్ట్రపతి దగ్గరకు వచ్చింది. నాలుగు నెలలు గడిచినా ఆమోదం లేదు. బీసీలకు అన్యాయం చేస్తుంటే గల్లీ నుంచి ఢిల్లీకి వచ్చి ధర్నా చేపట్టాం అని అన్నారు. హైదరాబాద్‌లో, తెలంగాణలో చేస్తే తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు మాత్రమే ఉంటుంది. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేస్తే దేశ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు ఇస్తున్నారు. అదే విధంగా ఇండియా కూటమి పార్టీలు, నేతలు కూడా మద్దతు ఇస్తున్నారు. తెలంగాణ కోసం పార్లమెంటులో మోదీ సర్కార్‌?తో కొట్లాడుతామని ధర్నాకు వచ్చి అండగా నిలిచారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జోడో యాత్ర చేసి దేశానికి రాహుల్ హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో కులగణన చేస్తామని తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారని అంటూ, ఆ హామీ మేరకు 42శాతం చట్టం చేశామని అన్నారు. కామారెడ్డిలో 42 శాతం బీసీ డిక్లరేషన్ మిగతా2లో..



# కర్తవ్యభవన్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ



ఢిల్లీ, ఆగస్టు 6 : దేశ రాజధాని ఢిల్లీలో ఉమ్మడి కేంద్ర సచివాలయ ప్రాజెక్టు కింద మొత్తం 10 కార్యాలయ భవనాల నిర్మాణాన్ని 22 నెలల్లో పూర్తిచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని ప్రకటించింది. వాటిలో మొదటిదైన కర్తవ్య భవన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ప్రారంభించారు. కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ మీడియాకు ఈ విషయాన్ని వెల్లడించారు. సీసీఎస్-3గా పరిగణిస్తున్న కర్తవ్య భవన్‌లోకి కేంద్ర హోంశాఖ, విదేశీ వ్యవహారాల శాఖ, పెట్రోలియం శాఖలతోపాటు ప్రధానమంత్రికి ముఖ్య శాస్త్ర వ్యవహారాల సలహాదారు కార్యాలయాలు తరలివెళ్లనున్నాయి. 2019లో ప్రారంభించిన సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో సిద్ధమైన మొదటి భవనమిదే. ప్రస్తుతం శాస్త్రి భవన్, కృషి భవన్, నిర్మాణ్ భవన్, ఉద్యోగ్ భవన్‌లలో ఉన్న కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు సీసీఎస్ ప్రాజెక్టు కింద నిర్మితమయ్యే నూతన భవనాల్లోకి క్రమంగా మారిపోతాయి. అన్ని కార్యాలయాలు కొత్త భవనాల్లోకి మారిన తర్వాత పాత భవనాల కూల్చివేతకు టెండర్లు పిలువనున్నట్లు సమాచారం.

# తెలంగాణ రిజర్వేషన్ పోరాటానికి మా మద్దతు

- మహాధర్నాకు హాజరై సంఘీభావం ప్రకటించిన కనిమొళి



న్యూఢిల్లీ,ఆగస్ట్6 : బీసీ రిజర్వేషన్ల పెంపుకోసం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న పోరాటానికి డీఎంకే మద్దతు ఇస్తోందని ఆ పార్టీ ఎంపీ కనిమొళి అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ కోటా కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర జరుగుతోన్న మహాధర్నాకు హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన కనిమొళి.. రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు అన్ని స్థాయిల్లో తమ మద్దతు ఉంటుందన్నారు. కాంగ్రెస్ చేస్తున్న ఈ పోరాటంలో తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్‌కు డీఎంకే మద్దతు ఉంటుందన్నారు. కాంగ్రెస్ ఒక పెద్ద తప్పును సరి చేస్తోందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కేంద్రం అభివృద్ధిని అడ్డుకుంటోందని విమర్శించారు. ప్రజల యోగక్షేమం కోసం తాము ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటామన్నారు.రిజర్వేషన్ల పరిమితిని మిగతా2లో..

# బిసి బిల్లును వెంటనే ఆమోదించాలి

- మహా ధర్నాలో డిప్యూటి సిఎం భట్టి డిమాండ్



న్యూఢిల్లీ,ఆగస్ట్6 : బీసీ బిల్లులకు రాష్ట్రపతి వెంటనే ఆమోదం తెలపాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు జరిగితే.. దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా నిలుస్తుందని తెలిపారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలుపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తెలంగాణ మిగతా2లో..

# సంక్షేమ పథకాలపై సుప్రీంకోర్టు కీలక తీర్పు

న్యూఢిల్లీ, ఆగస్టు6 : సంక్షేమ పథకాల్లో సీఎం ఫోటోను వినియోగించే విషయంలో సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పును వెలువరించింది. ఇదే అంశంపై మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు తోసిపుచ్చుతూ తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి భారీ ఊరట కల్పించింది. జులై 31న ఇచ్చిన తన ఉత్తర్వుల్లో సంక్షేమ పథకాల్లో ప్రస్తుత, మాజీ ముఖ్యమంత్రుల ఫోటోలను ఉపయోగించకూడదని డీఎంకే ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. పిటిషనర్ అయిన ఏఐఏడీఎంకే నాయకుడు సీవీ షణ్ముగంకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్, జస్టిస్ ఎన్ వీ అంజరియాలతో కూడిన ధర్మాసనం రూ.10 లక్షల జరిమానా విధించింది. తమిళనాడు సంక్షేమ పథకాలలో ముఖ్యమంత్రి పేరును ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్ సరికాదని, చట్టపరమైన ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని సుప్రీంకోర్టు పేర్కొంది. రాజ్యసభ సభ్యుడు సీవీ షణ్ముగం సంక్షేమ పథకాల్లో సీఎం ఫోటోలను వినియోగించకుండా ఉత్తర్వులు ఇవ్వాలంటూ మద్రాస్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన కోర్టు.. కొత్తగా తీసుకురానున్న సంక్షేమ పథకాల్లో ప్రస్తుతం జీవించి ఉన్న నాయకుల పేర్లు వాడొద్దని.. పథకాలపై ప్రచారం చేసుకునే సమయంలో మాజీ సీఎంల ఫోటోలు, పార్టీ జెండాలను ఉపయోగించకుండా నిషేధం విధించింది. దీన్ని సవాల్ చేస్తూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును మిగతా2లో..



# నూతన బార్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం

- ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం
- 'స్త్రీశక్తి' పథకానికి 15న రాష్ట్రవ్యాప్తంగా శ్రీకారం
- అరకు, భవానీ ఐలాండ్స్‌లో మరిన్ని సౌకర్యాలు
- వైష్ణవి ఇన్‌ఫ్రా కంపెనీకి 25 ఎకరాల తితిదే భూమి
- 40వేల హెయిర్ కటింగ్ షాపులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్
- సింగపూర్‌లో జగన్ అక్కడి మంత్రులను బెదిరించారన్న చంద్రబాబు
- కేబినేట్ సమావేశ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి



అమరావతి,ఆగస్ట్6 : రాష్ట్రంలో నూతన బార్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని ఏపీ సమాచార, ప్రసారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. 'స్త్రీ శక్తి' పేరుతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందన్నారు. మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు పార్థసారథి వెల్లడించారు. బుధవారం వెలగపూడిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు కీలక అంశాలను ప్రస్తావించడంతోపాటు- తమ సింగపూర్ పర్యటనకు సంబంధించిన అంశాలను ఈ సందర్భంగా మంత్రులతో సీఎం చంద్రబాబు పంచుకున్నారు. పర్యాటక రంగంలో పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామని.. అరకు, భవానీ ఐలాండ్స్‌లో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి చెప్పారు. రూ.900 కోట్ల ఏపీ టీడీసీఎల్ రుణాలకు ప్రభుత్వ హామీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. వైష్ణవి ఇన్‌ఫ్రా కంపెనీకి 25 ఎకరాల తితిదే భూమిని ఇచ్చేందుకు క్యాబినెట్ అనుమతి ఇచ్చినట్లు వెల్లడించారు. బీసీ వర్గాల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని చెప్పారు. మత్స్యకారులు, నాయీ బ్రాహ్మణులకు గౌరవ వేతనం పెంచామన్నారు. 40వేల హెయిర్ మిగతా2లో..

# కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి ఊరట



హైదరాబాద్, ఆగస్టు 6 : కేంద్రం హోం మంత్రి అమిత్‌షా పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారనే కేసులో కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఈ కేసులో ఆయనకు జార్ఖండ్‌లోని ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు బెయిల్ మంజూరు చేసింది. రాహుల్ గాంధీ స్వయంగా చాయిబాసా కోర్టు ముందు బుధవారంనాడు హాజరయ్యారు. దీనికి ముందు, రాహుల్ గాంధీ కోర్టుకు హాజరవుతున్న నేపథ్యంలో కోర్టు చుట్టూ భద్రతను పెంచారు. శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని స్థానిక యంత్రాంగం భద్రతా ఏర్పాట్లు చేసింది. రాంచీ నుంచి చాయిబాసాకు రాహుల్ హెలికాప్టర్‌లో వచ్చారు. ఇందు కోసం టాటా కాలేజీ మిగతా2లో..

# మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే : జగదీశ్‌రెడ్డి



సూర్యాపేట, ఆగస్టు6 : వచ్చే ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని, కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. కాళేశ్వరం నివేదిక, ఢిల్లీలో కాంగ్రెస్ బీసీ ధర్నాపై మాజీ మంత్రి జగదీష్ రెడ్డి స్పందించారు. అది కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ కాదు.. కాంగ్రెస్, బీజేపీల ఆరోపణల చిట్టా అని విమర్శించారు. అసలు కమిషన్ రిపోర్ట్ తొక్కిపెట్టి కాంగ్రెస్ సొంత కథలు అల్లుతోంది. కాళేశ్వరమే తెలంగాణకు జీవ ధార. మళ్ళీ కేసీఆర్ వస్తాడు కాళేశ్వరం నీరు అందిస్తారు. మోదీ, చంద్రబాబు డైరెక్షన్ లో కేసీఆర్‌ను బద్నాం చేయాలని కుట్ర చేస్తున్నారు. కాళేశ్వరం నివేదిక పేరుతో కాంగ్రెస్ మోసపూరిత ప్రచారం చేస్తోంది. కాళేశ్వరం నీళ్ల కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు పోరాటానికి సిద్ధమౌతున్నారు. బనకచర్ల కోసమే కాళేశ్వరాన్ని పండబెడుతున్నారు. కాళేశ్వరం కుట్రలపై శాసనసభలో ప్రభుత్వాన్ని నిల దీస్తాం అని జగదీష్ రెడ్డి తేల్చిచెప్పారు. అరెస్టులు ఉండొచ్చని చిల్లర ప్రచారం చేస్తున్నారు.. ఈ బెదిరింపులకు భయపడేది లేదు. స్థానిక ఎన్నికల్లో లబ్ది కోసమే కాంగ్రెస్ చిల్లర ప్రయత్నం చేస్తోంది. డైవర్షన్ పాలిటిక్స్‌తో మిగతా2లో..

# బిసి రిజర్వేషన్లపై మీకెందుకు కక్ష



ఇచ్చాం. రాహుల్ గాంధీ, సిద్ధరామయ్య కామారెడ్డిలో హామీ ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఏ ఒక్క ముఖ్యమంత్రి చేయని సాహసం మేము చేశాం. కేబినెట్ మంత్రులు నాకు అండగా నిలిచి 300 మంది సీఎంలు చేయలేని పనిని చేసే అవకాశం నాకు కల్పించారు. దేశానికే ఆదర్శంగా నిలబడటానికి తెలంగాణ సీఎంగా నాకు అవకాశం వచ్చింది. రాహుల్ గాంధీ సందేశాన్ని అందిపుచ్చుకుని.. జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. మోడీ సర్కార్ బిల్లులకు ఆమోదం తెలిపే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ, భాజపా నేతలు బీసీ రిజర్వేషన్ బిల్లులను అడ్డుకొని బలహీనవర్గాలకు అన్యాయం చేస్తున్నారని రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు ఇస్తామంటే గుజరాత్ వారికి కడుపుమంట ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. గల్లీలో ఉండలేక దిల్లీలోనే తేల్చుకుందామని 'చలో దిల్లీ' చేపట్టామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలాగైనా సాధిస్తామన్నారు. దిల్లీలో ధర్నాకు వంద మంది ఎంపీలు, ఇండియా కూటమి పార్టీలు మద్దతు ఇచ్చాయన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం 4 కోట్ల మంది ముక్త కంఠంతో విజ్ఞప్తి చేశారు. జంతర్ మంతర్ వేదికగా మోదీ, ఎన్డీయేకు సవాల్ విసురుతున్నా. మా డిమాండ్‌ను ఆమోదిస్తారా? మిమ్మల్ని గద్దె దించాలా? మా ఆలోచనలు, బిల్లులను తుంగలో తొక్కే అధికారం మీకు ఎవరిచ్చారు? మోదీ మన బద్ధశత్రువు.. బలహీనవర్గాలకు న్యాయం చేసే ఆలోచన ఆయనకు లేదు. ఆయన మోచేతి నీళ్లు తాగే కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రామచంద్రరావుకు ఏమైంది? తెలంగాణలో వీారు బలహీనవర్గాలను ఓట్లు అడగలేదా? ప్రజలతో మీా అవసరం తీరిపోయిందా? పేరు బంధం తెగిన తెరాస పేగు బంధం కూడా తెలంగాణతో తెగిందా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈసందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై మరోసారి విరుచుపడ్డారు సీఎం రేవంత్ రెడ్డి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పిస్తే.. ఆ రెండు పార్టీలు మోకాలడ్డేస్తున్నాయని ఫైర్ అయ్యారు. బలహీన వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీలో మేం బిల్లులు ఆమోదిస్తే.. మా బిల్లును తుంగలో తొక్కే హక్కు మీకు ఎవరిచ్చారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీ పేరుతో కాంగ్రెస్ డ్రామాలేస్తుందని డ్రామారావు అంటుండు. కానీ డ్రామాలు ఆడేదే కల్వకుంట్ల ఫ్యామిలీ అని తెలంగాణ రాష్ట్రమంతా తెలుసని రేవంత్ కౌంటర్ ఇచ్చారు. డ్రామా మీ కుటుంబంలో ఉంటే.. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే చిత్తశుద్ధి మాకుందన్నారు. మీా ఇంట్లనే పరిస్థితి సక్కగ లేదు. ఒకరు బీసీలకు మద్దతు అంటారు.. ఇంకొకాయన అసలు మాట్లాడరు.. మరొకరు మధ్యరకం అంటారు.. అటు- ఇటు- గానీ వాళ్లు నా గురించి మాట్లాతారా అని ఫైర్ అయ్యారు. వంద మీటర్ల గోతి తొవ్వి పాతిపెట్టినా మీకు బుద్ధి రాలేదని బీఆర్ఎస్‌ను కడిగిపారేశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లులకు అసెంబ్లీలో మద్దతు తెలిపిన బీఆర్ఎస్.. ఆ బిల్లులకు కేంద్రం ఆమోదం తెలపాలని ఢిల్లీలో కాంగ్రెస్ చేపట్టిన మహాధర్నాకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. బీసీల ఓట్లు- మీకు అవసరం లేదా.. బలహీనవర్గాల పట్ల ఇదేనా మీ చిత్తశుద్ధి అని నిలదీశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదించాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు నిలదీయట్లేదని ప్రశ్నించారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే ఆ చట్టాన్ని తొలగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చిందని.. ఆ ఆర్డినెన్స్‌ను కూడా కేంద్ర ప్రభుత్వం తొక్కిపెట్టిందన్నారు. ఈ ధర్నాలు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యలే తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రిజర్వేషన్ పోరాటానికి మా మద్దతు

తక్షణమే సవరించాలని డిమాండ్ చేశారు కనిమొళి. తరతరాలుగా వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. తమిళినాడులో 69 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నా యని చెప్పారు. పెరియార్ కాలం నుంచి రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ ఉందన్నారు. దేశంలో పోరాటం చేసి రిజర్వేషన్లు పెంచుకున్న ఏ-కై-క రాష్ట్రం తమిళనాడు అని తెలిపారు. పార్లమెంటు-లో కూడా ఈ అంశంపై తెలంగాణ ఎంపీలు చేసే పోరాటానికి డీఎంకే మద్దతు ఉంటుందన్నారు. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను కేంద్రం ఆమోదించాలనే డిమాండ్ తో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆగస్టు 6న జంతర్‌మంతర్ దగ్గర మహా ధర్నా నిర్వహిస్తోంది. ఇప్పటికే డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తో పాటు-మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీలోని బీసీ నేతలు, బీసీ సంఘాల నాయకులంతా హాజరయ్యారు.

## మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే : జగదీశ్‌రెడ్డి

విషప్రచారం చేసి మరోసారి ప్రజల్ని మోసం చేయాలని కాంగ్రెస్ చూస్తుంది. బీసీ రిజర్వేషన్ పేరుతో కాంగ్రెస్ మోసం చేస్తుంది. కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో ఓట్లు వేయించుకుని జంతరమంతర్ వద్ద ధర్నా పేరుతో కాంగ్రెస్ పార్టీ వేషాలు వేస్తుంది. అన్ని రంగాల్లో కాంగ్రెస్ విఫలమై కప్పిపుచ్చుకునేందుకు నాటకాలు ఆడుతుందని ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు.

## సంక్షేమ పథకాలపై సుప్రీంకోర్టు కీలకతీర్పు

ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై విచారించిన సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. ఎన్నో రాష్ట్రాల్లో నాయకుల పేర్లతో పథకాలు ప్రవేశపెట్టారని.. దీనిపై ఎలాంటి న్యాయపరమైన నిషేధాజ్ఞలు లేవని ధర్మాసనం ఎదుట తమిళనాడు ప్రభుత్వం తెలిపింది. పిల్ దాఖలు చేసిన పిటిషనర్‌పై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఈ విషయంలో పిటిషనర్‌కు ఆందోళన ఉంటే.. అన్ని పార్టీలకు చెందిన రాజకీయ నేతలతో ఉన్న పథకాలను ఎందుకు సవాల్ చేయలేదని ప్రశ్నించింది. పలు పథకాలకు ప్రధాని, రాష్ట్రపతి, ప్రధాన న్యాయమూర్తుల ఫొటోలు ఉపయోగించుకోవచ్చని సుప్రీం గతంలో అనుమతి ఇచ్చిందని.. దేశవ్యాప్తంగా ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారని.. రాజకీయ పోరాటాల కోసం కోర్టులను వేదికలు చేసుకోవద్దంటూ హెచ్చరిస్తూ పిటిషనర్‌కు రూ. 10లక్షల జరిమానా విధించింది.

## బిసి బిల్లును వెంటనే ఆమోదించాలి

కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. బిల్లు ఆమోదం కోసం నినాదాలు చేస్తూ.. జంతర్ మంతర్ వద్ద బైఠాయించారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కులగణన చేయగలరా.. అని ప్రశ్నించిన ప్రతిపక్షాలకు కులగణన చేసి చూపెట్టారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఆదేశాలతో సైంటిఫిక్‌గా సర్వే చేసినట్లు- చెప్పుకొచ్చారు. బిల్లు అమలు అయితే.. 42 శాతం విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ఆమోదం తెలుపాల్సిందే అని డిమాండ్ చేశారు. ఈ బిల్లుతో ఓబీసీల కల నెరవేరాలని ఆకాంక్షిస్తున్నట్లు- భట్టి చెప్పారు. బీసీ రిజర్వేషన్ల కల్పనలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని భట్టి మండిపడ్డారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు జరగకుండా.. బీజేపీ నాయకులు అడ్డుకుంటు-న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ముస్లింల పేరుతో బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోందని భట్టి విమర్శించారు.

## కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి ఊరట

గ్రౌండ్స్‌లో హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబుసోరెన్ అంత్యక్రి యలకు హాజరయ్యేందుకు రాహుల్ మంగళవారంనాడు రాష్ట్రానికి వచ్చారు. రాహుల్ గాంధీ 2018లో జరిగిన ఒక ర్యాలీలో అమిత్‌షా పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారంటూ ప్రతాప్ కుమార్ అనే వ్యక్తి పరువునష్టం కేసు వేశారు. జూన్ 26న ప్రత్యేక కోర్టు ముందు రాహుల్ హాజరు కావాల్సి ఉండగా ఆయన తరఫు న్యాయవాది తన క్లయింట్ ఆరోజు హాజరుకాలేరని, ఆగస్టు 6వ తేదీని హాజరయ్యేందుకు వీలు కల్పించాలని కోర్టును కోరారు.

# అనుమతులను నిర్దేశిత గడువులోగా మంజూరు చేయాలి

## - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 06,(విజన్ ఆంధ్ర): జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మండలి సమావేశం. జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ టి.జి. ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుండి మంజూరు చేయవలసిన అనుమతులను నిబంధనల మేరకు నిర్దేశిత గడువులోగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశానికి హాజరై ఆమె మాట్లాడారు. పరిశ్రమల స్థాపనకు 23 దరఖాస్తులు రాగా వాటిలో వివిధ శాఖల నుండి అనుమతి పొందిన 16 మంజూరు కు డిఐపిసి కమిటీ లో ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎం భరత్ రెడ్డి,నర్సింగ్ రావు,జి.మేఘ గాంధీ ఆర్.టి.ఓ.సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన బార్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం

కటింగ్ షాపులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు- తెలిపారు. స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభిస్తున్నామని.. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని కేబినెట్ మంత్రులను సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. అయితే ఆగస్ట్ 15వ తేదీ.. స్వాతంత్ర దినోత్సవమని.. ఆ రోజు చాలా కార్యక్రమాలు ఉంటాయని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు మంత్రులు విన్నవించారు. కానీ టైమ్ అడ్జెట్ చేసుకుని ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరుకావాలని వారికి సీఎం సూచించారు. ఇక ఈ కేబినెట్ సమావేశంలో కొత్త బార్ పాలసీను ఆమోదించారు. అయితే కల్లు గీత కార్మికుల కోసం కేటాయించిన షాపుల్లో బినామీలు వస్తే సహించనని హెచ్చరించారు. ఆర్టీసీ బస్సుల్లో స్త్రీలకు ఉచిత ప్రయాణం ప్రారంభానికి ముందే.. ఆటో డ్రైవర్లను పిలిపించి వారితో మాట్లాడాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ సమావేశంలో సూచించారు. ఈ సూచనపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఆటో డ్రైవర్లను వెంటనే పిలిపించి వారితో సమావేశం ఏర్పాటు- చేయాలని అధికారులకు సీఎం ఆదేశించారు. వారితో మాట్లాడి తగిన సహాయం చేయాలని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా సూచించారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ దెబ్బకు సింగపూర్ వాళ్లు ఎట్టి పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్‌కు రానని చెప్పారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో వారు.. అక్కడికి వెళ్లి సింగపూర్ మంత్రులను బెదిరించారని చెప్పారు. కేసులు పెడతామని బెదిరించి వాళ్లను భయపెట్టే పరిస్థితి జరిగిందని తెలిపారు. అలాగే సీడ్ క్యాపిటల్‌లో తాము భాగస్వామ్యం కాబోమని వారు స్పష్టం చేశారని పేర్కొన్నారు. పార్టనర్ షిప్ సమ్మిట్‌కు వాళ్లని రమ్మని ఆహ్వానించామని తెలిపారు. స్నేహ సంబంధాలు కొనసాగించాలని వారిని సూచించినట్లు- పేర్కొన్నారు. అందుకు వాళ్లు



సైతం ఒప్పుకున్నారని చెప్పారు.. సింగపూర్ పర్యటనలో భాగంగా మొత్తం 41 సమావేశాల్లో పాల్గొన్నానన్నారు. బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ప్రమోషన్‌లో భాగంగా ఏపీకి పెట్టు-బడులు ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు జులై 26 నుంచి 31వ తేదీ వరకు సింగపూర్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా పలు దిగ్గజ సంస్థల ప్రతినిధులు, కంపెనీ సీఈఓలు, పారిశ్రామికవేత్తలతో ఆయన వరుసగా భేటీ-లు నిర్వహించారు. ఆ క్రమంలో పెట్టు-బడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, వనరులు, ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, పారిశ్రామిక పాలసీ, భూమి లభ్యత తదితర అంశాలను వారికి సీఎం చంద్రబాబు సోదాహరణగా వివరించారు. ఇక ఈ ఏడాది నవంబర్‌లో విశాఖపట్నం వేదికగా పెట్టు-బడుల సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు సింగపూర్‌లోని పారిశ్రామికవేత్తలను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. అలాగే ఈ పర్యటనలో భాగంగా రౌండ్ టేబుల్ సమావేశాలు సైతం నిర్వహించారు. అదే విధంగా ఆ దేశంలోని వివిధ మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ సంస్థలను సీఎం చంద్రబాబు సందర్శించిన విషయం విదితమే. ఈ సింగపూర్ పర్యటనలో సీఎం చంద్రబాబు వెంట.. మంత్రులు నారా లోకేష్, టీ-జీ భరత్, పి నారాయణతోపాటు- పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు. ఈ పర్యటనను ముగించుకుని జులై 30వ తేదీన చంద్రబాబు, మంత్రులు లోకేష్, టీ-జీ భరత్‌లు అమరావతికి తిరిగి వచ్చిన విషయం తెలిసిందే. జగన్ ప్రభుత్వ నిర్వాకంతో సింగపూర్ ప్రభుత్వం భయపడిందని సీఎం చంద్రబాబు అన్నారు. సడలిన నమ్మకాన్ని పునరుద్ధరించేందుకు చాలా కష్టపడాల్సి వచ్చిందని చెప్పారు. మంత్రివర్గ సమావేశం ముగిసిన అనంతరం రాజకీయాంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. పెట్టుబడుల సదస్సుకు వచ్చేందుకు సింగపూర్ ప్రభుత్వం తేలిగ్గా అంగీకరించలేదన్నారు. వైకాపా హయాంలో సింగపూర్ వెళ్లి మరీ అక్కడి మంత్రులను బెదిరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు ఏడాదిగా సబ్జెక్టు నేర్చుకుంటూ మెరుగ్గా పనిచేశారు. ఇక హనీమూన్ కాలం వదిలి పాలనలో దూకుడు పెంచాలి. తప్పుడు వార్తల ప్రచారం, వైకాపా కుట్రలు, అతి తెలివైన నేరగాళ్ల పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలి. మహిళలపై అసభ్య వ్యాఖ్యలను గట్టిగా తిప్పికొట్టాలి. అంతర్జాతీయ సంబంధాలకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు- చేస్తాం. సింగపూర్ విధానాల స్టడీకి మంత్రులు దశలవారీగా అక్కడికి వెళ్లాలి. ప్రభుత్వం పట్ల ప్రజల్లో పూర్తి సానుకూలత ఉంది. మంత్రుల పనితీరుతో అది మరింత పెరగాలి. ఎమ్మెల్యేలతో మాట్లాడా.. పొరపాట్లు-సరిదిద్దుకుంటామని చెప్పారు. జనసేన, భాజపా నేతలు కూడా లోపాలను సరిదిద్దుకోవాలి. మంత్రులు తమ శాఖలపై ప్రాజెక్టు రిపోర్టులు తయారు చేసుకోవాలి. వచ్చే క్యాబినెట్ భేటీలో ప్రతి మంత్రితో వారి శాఖపై మాట్లాడిస్తా అని చంద్రబాబు చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు టికెట్ నమూనాను ఈ సందర్భంగా మంత్రులకు సీఎం చూపించారు.

# ఆశా వర్కర్ల పెండింగ్ వేతనం వెంటనే విడుదల చేయాలి..

## - ఆశా వర్కర్ల మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేవతి కళ్యాణి డిమాండ్.

## మల్లాపూర్ అంబేద్కర్ భవన్‌లో ఆశా వర్కర్ల నిరసన



కాప్రా/ఆగష్టు 06(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : ఆశా వర్కర్లు పెండింగ్ లో ఉన్న వేతనం వెంటనే విడుదల చేయాలని మేడ్చల్ జిల్లా ఆశా వర్కర్ల యూనియన్ ప్రధాన కార్యదర్శి రేవతి కళ్యాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మల్లాపూర్ లోని అంబేద్కర్ భవన్ లో వేతనం వెంటనే విడుదల చేయాలని ఆశ వర్కర్లు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రేవతి కళ్యాణి మాట్లాడుతూ.. వేతనాలు సమయానికి రాకుండా పెండింగ్ లో ఉంచడం వల్లన తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ప్రభుత్వ పథకాలను ఇంటింటికి తీసుకెళుతున్న మహిళలు, ప్రసూతి సేవలతో పాటు ఆరోగ్య కార్యకలాపాల్లో కీలకంగా పనిచేస్తున్నా, తమ కష్టానికి కనీస వేతనం 18వేలు ఇవ్వకపోగా, ఇచ్చే ఆరకోర వేతనాలు కూడా సమయానికి ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. కరోనా సమయంలోనూ, డెంగ్యూ, మలేరియా సీజన్‌లోనూ మేమే ముందుండి పనిచేశాం. అయినా కూడా మాకు కనీస వేతనం ఇవ్వకుండా ప్రభుత్వం గడిపేస్తోంది. మాకు పని ఉంది, పేరు ఉంది... కానీ వేతనం లేదన్నారు. ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పలువురు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆచార్య జయశంకర్ చేసిన కృషి మార్వాలేనిది: దొమ్మాటి కిరణ్ కుమార్ రావు






కాప్రా /ఆగష్టు 06(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : మల్కాజ్ గిరి నీయోజక వర్గం అల్వాల్ లో ఆచార్య కొత్త పల్లి జయశంకర్ సార్ 91వ. జయంతిని పురస్కరించుకుని, ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించిన మాజీ జె.ఎ.సి. ( జాయింట్ ఆక్షన్ కమిటీ) కన్వీనర్,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మీడియా కన్వీనర్ టమాట కిరణ్ కుమార్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొమ్మటి కిరణ్ కుమార్ మాట్లాడుతూ 'తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆచార్య జయశంకర్ చేసిన త్యాగాలు, ఆలోచనలు ఎప్పటికీ ఆదర్శప్రాయమైనవే. వారి కలల తెలంగాణను సమగ్ర అభివృద్ధితో తీర్చిదిద్దడమే మనందరి కర్తవ్యంగా భావించాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి, కోఆర్డినేటర్ దాసారం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద పిల్లలను గుర్తించి ఆధార్ నమోదుకై కృషి చేద్దాం

## - సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 06,(విజన్ ఆంధ్ర): జాతీయ న్యాయ సేవల అథారిటీ,తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ, హైదరాబాద్ జులై 1న జారీ చేసిన ఆదేశాల ప్రకారం నారాయపేట జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు ఆదేశం షారం లీగల్ సర్వీసెస్ సంస్థ వింధ్య నాయక్ అధ్యక్షతన జులై 7న జిల్లా సాథి కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. గురువారం కోర్ట్ ఆవరణలో ఏర్పాటు చేసిన మీటింగ్ లో జిల్లా సాథి కమిటీ మెంబెర్స్ తో న్యాయమూర్తి మాట్లాడుతూ నారాయపేట జిల్లాలో ఉన్న నిరుపేద పిల్లలను గుర్తించి వారికి మద్దతు ఇవ్వడం ద్వారా ఆధార్ నమోదు,న్యాయ సహాయం,సంక్షేమ పథకాలకు అనుసంధానం చేయడం ద్వారా ఏ బిడ్డకూ చట్టపరమైన గుర్తింపు లేదా హక్కులు,అర్హత లేకుండా ఉండకుండా చూసుకోవడం లక్ష్యంగా "సర్వే ఫర్ ఆధార్ అండ్ యాక్సెస్ టు ట్రాకింగ్ అండ్ హొలిస్టిక్ ఇంక్లూజన్" అనే ప్రచారాన్ని జిల్లా సాథి కమిటీ మెంబెర్స్ కి సీనియర్ సివిల్,లీగల్ సర్వీసెస్ సంస్థ వింధ్య నాయక్ జడ్జి తెలియజేయడం జరిగింది. దానిలో భాగంగా కమిటీ ఉన్న మెంబెర్స్ కి వారి పని పాత్ర/ఫ్రేమ్ వర్క్,అనాథ పిల్లల జనన నమోదులను సేకరించడానికి జిల్లా సాథి యూనిట్ తగిన ప్రభుత్వ సంస్థలు/అధికారులు/మునిసిపల్ కార్పొరేషన్/పంచాయత్ రాజ్ సంస్థలు/ఆసుపత్రులు/పాఠశాల/విద్యాసంస్థలు/అనాథ శరణాలయాలు/శిశు సంరక్షణ సంస్థలు మొదలైన వాటికి అభ్యర్థన చేసి నిరుపేద పిల్లలను గుర్తించి ఆధార్ నమోదుకై కృషి చేద్దాం అన్నారు. జిల్లా సాథి యూనిట్ ప్రచారం సకాలంలో అమలు చేయబడేలా,తదనుగుణంగా నివేదించబడేలా చూసుకోవాలి ఆదేసింసారు. తదుపరి నారాయణపేట జిల్లా సాథి యూనిట్,ప్రచారాన్ని విస్తృతం చేయడానికి తగిన పద్ధతులను ఉపయోగించడం ద్వారా ప్రింట్/ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో సాథి ప్రచారాన్ని చేపట్టాలి. ప్రచార ప్రచారం కోసం జిల్లా సాథి యూనిట్,జిల్లా/తాలూకా జాగృతి యూనిట్‌తో సహకరించలి అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ సంస్థ వింధ్య నాయక్,జిల్లా బాలల సంరక్షణ నుంచి తిరుపతయ్య, ఆధార్ మౌలిక సదుపాయాలు,నమోదు అమరేంద్ర కృష్ణజిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజు,జిల్లా వైద్య మరియు ఆరోగ్య సంస్థ నుంచి శైలజ,జిల్లా మహిళ శిశు అభివృద్ధి అధికారి నుంచి జయ,అనాథాశ్రమాలు లేదా పిల్లల సంరక్షణ సంస్థల ప్రతినిధులు శివలీల,శ్వేతా, సీనియర్ అడ్వొకేట్ రఘువీర్,నారాయణ, పారాలీగల్ వాలంటీర్లు జ్యోతి,ఇందిరమ్మ,కృష్ణవేణి పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి




నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 06,(విజన్ ఆంధ్ర): స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో 15 ఆగస్టు స్వాతంత్ర దినోత్సవ వేడుకలపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ పరడే గ్రౌండ్ లో జరిగే ఉత్సవాలకు వచ్చే ముఖ్య అతిథి స్పీచ్ ను సీపీఓ ఆధ్వర్యంలో చూడాలన్నారు. ఎనిమిదో తేదీ వరకు అందరు అధికారులు సిపిఓ ను స్పీచ్ నోట్స్ ఇవ్వాలన్నారు. తాసిల్దార్ స్టేజి చూసుకోవాలని హార్టికల్చర్ వారు డెకరేషన్ ఏర్పాట్లు పోలీస్ శాఖ గార్డ్ అఫ్ హానర్,కల్పించాలన్నారు. డీఈవో సాంస్కృతిక కార్యక్రమాలు చూడాలని పిల్లలు ఎక్కువగా వచ్చేలా చేయాలన్నారు. ప్రతి శాఖ అవార్డ్స్ కొరకు రెండు లేదా మూడు పేర్లు పంపాలన్నారు. డీఎస్ఓ డిఎం సివిల్ సప్లై వారు స్నాక్స్ టి ఇతర వసతులు కల్పించాలని ట్రాన్స్కో వారు విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూసుకోవాలన్నారు. జనరేటర్ నుస్టాండ్ బై ఏర్పాటు చేయాలని ఫిషరీస్ అనిమల్ హస్బెండరీ కొన్ని శాఖల వారికి స్టాల్స్ ఏర్పాటు చేయాలనీ తెలిపారు కొన్ని శాఖల స్టాల్స్ ఏర్పాటు చేయాలని,మెడికల్ డిపార్ట్మెంట్ వారు క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపాలిటీ వారు వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేయాలన్నారు ప్రతి శాఖ స్టాఫ్ అందరూ హాజరుకావాలని కలెక్టర్ కార్యాలయం పరేడ్గ్రౌండ్లో జరిగే కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ,వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్.శ్రీను ఆర్ డి ఓ రామచంద్ర సిపిఓ శైలేష్ సంబంధిత అధికారులు మున్సిపల్ కమీషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ట్రంప్ విపరీత ధోరణలకు సవాల్ విసరాలి !

ట్రంప్ విపరీత ధోరణి ప్రపంచానికి పెను సవాల్ కానుంది. ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు చూస్తుంటే అమెరికాకు గులాంగిరీ చేయాలన్న ధోరణి కనిపిస్తోంది. వివిధ దేశాలపై అక్కసు వెళ్లగక్కడం, విపరీతంగా సుంకాలు విధించడం, మేం చెప్పినట్లుగానే నడచుకోవాలనడం, ఫలానాదేశంతో వాణిజ్యం చేయవద్దు, అమెరికా వచ్చే విద్యార్థులపై ఆంక్షలు పెట్టడం వంటివన్నీ పిచ్చోడి చేతిలో రాయిలా ఉన్నాయి. ఇంత దారుణంగా గతంలో ఏ రాజ్యాధినేతా వ్యవహరించలేదు. ఎవరు ఎవరితో వ్యాపార్యం చేయాలో నిర్ణయించ డానికి ట్రంప్ ఎవరు. మార్కెట్లో సరుకులు ఎక్కడ కొనాలన్నది ట్రంప్ ఆదేశిస్తే ఎలా? ఏ దేశమైనా తాను ఉత్పత్తి చేసే సరుకులను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తుంది. తనకు అవసరమైన వస్తువులను అనువైన ధరలకు ఇచ్చే దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. వ్యాపారా, వాణిజ్య పరంగా ఆయా దేశాలకు ఉన్న స్వేచ్ఛ ఇది. ఎక్కడి నుంచి ఎంతకు కొనాలో, సుంకాలు ఎంతెంత ఉండాలో ఏ దేశమూ ఏకపక్షంగా నిర్ణయించజాలదు. అమెరికా ఆధిపత్య ధోరణి ఈ ప్రాథమిక నియమానికి భిన్నంగా ఉంది. ఇతర దేశాలతో పోలిస్తే రష్యా అత్యంత చౌకగా ముడి చమురు, సహజ వాయువును సరఫరా చేస్తోంది. భారత్, చైనా తమ అవసరాలకు రష్యా నుంచి కొనుగోలు చేస్తున్నాయి. అమెరికా అనుంగు ఆయిల్ కంపెనీలకు ఇది నష్టదాయకంగా పరిణమించి ఉండవచ్చు. దీంతో, రష్యాతో ఎలాంటి వాణిజ్య లావాదేవీలు జరిపినా ఊరుకునేది లేదని నెలరోజుల క్రితం అమెరికా హూంకరించింది. అమెరికా బెదిరింపులకు అనుకూలంగా తలూపితే మన వ్యవసాయ, పాడి పరిశ్రమ రంగాలకు తీవ్రమైన నష్టం జరుగుతుంది. పెట్రో ధరలు పెచ్చు పెరిగి, నిత్యావసరాలపైనా ఆ భారం పడుతుంది. ఇప్పటికే నిరుద్యోగం, అల్పాదాయాలు, అధిక ధరలతో సతమతమవుతున్న దేశ ప్రజానీకానికి ఇది మరింత దుర్భర స్థితిని కలిగిస్తుంది. కాబట్టి మోడీ ప్రభుత్వం దేశ సార్వభౌమత్వాన్ని నిలబెట్టేలా అమెరికాకు గట్టి సమాధానం చెప్పాలి. దేశ ప్రగతికి, ప్రజలకు నష్టం కలిగించే వాణిజ్య ఒప్పందాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించకూడదు. నష్టదాయక ఒప్పందాలకు లొంగకుండా గొంతెత్తాలి! అమెరికాను బ్యాన్ చేసే దాకా పోరాడాలి. ఇదే సందర్భంలో నాటో కూటమి సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే కూడా తీవ్రమైన పరిభాషతో మన దేశాన్ని హెచ్చరించాడు. రష్యాతో వాణిజ్య వ్యాపారాలను వెంటనే నిలిపేయాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందని బెదిరింపులకు తెగించాడు. ఒక సర్వ సత్తాక స్వతంత్ర దేశాన్ని ఇలా బెదిరించటానికి అతడికున్న హక్కు ఏమిటి. ఇలాంటి పెడ ధోరణులను సహించడం సరికాదు. ఆదిలోనే తుంచేయాలి. అంతేనా అంటే మనతో శత్రుత్వం పెంచుకున్న పాక్‌ను చేరదీయడం, దానికి ఆయుధ సంపత్తిని, ఆయిల్‌ను పంపడం, ఆర్థిక సాయం చేయడం పాముకు పాలు పోసి పెంచడం తప్ప మరోటి కాదు. అమెరికాలో ట్విన్ టవ్స్ కూల్చివేతను ట్రంప్ మరచినట్టు ఉన్నాడు. పాక్‌ను పెంచి పోషిస్తున్న ట్రంప్‌కు గుణపాటం తప్పదు. ఒకపక్క మోడీ తానే ట్రంప్‌కు ప్రియమైన మిత్రుడైనట్టు పోజులిస్తుంటే– అమెరికా నుంచి ఈ తరహా పరోక్ష, ప్రత్యక్ష అదిలిం పులూ, ఒత్తిళ్లలో అర్థమేమిటన్నది విశ్వేషించాలి. ఇలాంటి ధోరణులపై భారత్ తక్షణం స్పందించాలి. ఆధిపత్య ధోరణికి అహంకారమూ, అరాచకమూ తోడైతే ఎలా ఉంటుందో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీరుతెన్నులను పరికిస్తే అర్థమవుతుంది. ట్రంప్‌ను మోసిన ఎలాన్ మస్క్‌నే మోసం చేసిన ఘనుడు ట్రంప్. ఎన్నికల ముందు మస్క్‌తో దోస్తానా కట్టి డబ్బులు ఖర్చు పెట్టించి ఇప్పుడు మస్క్‌కే మస్కా కొట్టాడంటే ట్రంప్ ఎంతటి ద్రోహియో అర్థం చేసుకోవాలి. తాను అనుకుంటున్నట్టుగా ప్రపంచాన్ని నడిపించాలని అనుకుంటున్నాడు. అందుకే సుంకాలతో బెదరిస్తూ.. కర్రపెత్తనం చెలాయించాలని చూస్తున్నట్లుగా ఉంది. దీనికి ప్రపంచ దేశాలు ఏకమై ఎదురుదాడికి దిగాలి. నిజానికి భారత్ గట్టిగా పిలుపునిస్తే ఎక్కడో పడిపోతాడు. రెండోసారి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచీ పేట్రేగుతున్న తీరును మొగ్గలోనే తుంచేయాలి. అధిక సుంకాలు విధిస్తానని గత ఏప్రిల్‌లోనే ఇండియా, చైనా, బ్రెజిల్, మెక్సికో, కెనడా సహా 30 దేశాలను బెదిరించిన ట్రంప్ చైనా తదితర దేశాల నుంచి ఎదురు సుంకాలు గొంతెత్తటంతో– అమలుకు 90 రోజులు గడువంటూ మిన్నకున్నాడు. ఒకపక్క ఇండియా – అమెరికా మధ్య చర్చలు జరుగుతుండగానే– మన ఎగుమతులపై 25 శాతం సుంకాలను విధించటం, ఇది ఆగస్టు 1 నుంచే అమల్లోకి వస్తుందంటూ ఏకపక్షంగా ప్రకటించటం అమెరికా ఆధిపత్య ధోరణికి, ట్రంప్ అహంకార వైఖరికి నిదర్శనంగా చూడాలి. ఏదోవిధంగా మనదేశంపై తీవ్ర ఒత్తిడి తెచ్చి, తమ వాణిజ్య ప్రయోజనాలను సాధించాలన్నది అమెరికా వ్యూహంగా ఉన్నట్లుగా ఉంది. అయితే ట్రంప్ పెడధోరణిని అక్కడి ప్రజలే సహించడం లేదు. దీనికి భారత్ నుంచి సరైన, దీటైన సమాధానం ఇవ్వటం చాలా అవసరం. అవసరమైతే అన్నదేశాలను కూడగట్టాలి. ట్రంప్ తెంపరితనాన్ని ఎండగట్టాలి. అమెరికా ఫస్ట్ అన్న నినాదం తలకెత్తుకున్న ట్రంప్... ముంచుకొస్తున్న ఆర్థికమాంద్యం నుంచి తప్పించుకోవటానికి అధిక సుంకాలు విధించటం, యుద్ధ భయాలను పెంచటం ఓ గొప్ప పరిష్కారంగా ఎంచుకొని ఆ దిశగా పావులు కదుపుతున్నాడు. ఇది సహించాల్సిన అవసరం లేదు. విస్తారమైన వ్యాపార అవకాశాలు ఉండడంతో మనదేశంలోకి తమ వ్యవసాయ, డైరీ ఉత్పత్తులతో ముంచెత్తాలని అమెరికా తీవ్ర ఒత్తిడి తెస్తోంది. మోడీ ప్రభుత్వం ఆ ఒత్తిళ్లకు తలొగ్గి, ఇప్పటికే లక్షల కోట్ల విలువైన ఆయుధాల కొను గోలుకు, చమురు దిగుమతికి అంగీకరించింది. మరింత వాణిజ్య చొరబాటుకు ట్రంప్ పరివారం మంత్రాంగం నడుపుతోంది. వ్యవసాయ, పాల ఉత్పత్తులు, ఔషధ రంగాల్లోకి తన కార్పొరేట్ తాబేదార్లను దించాలని ప్రయత్నిస్తోంది. ఈ పన్నాగంతోనే తీవ్ర ఒత్తిళ్లకు, పెత్తందారీ పోకడలకు దిగుతోందని అర్థం చేసుకోవచ్చు. వీటికి తలొగ్గకుండా మేకిన్ ఇండియా అంటున్న మోడీ గట్టిగా స్వదేశీ నినాదంతో ముందుకు సాగాలి. నిలబడి కొట్లాడాలి. మనదేశంలో మన వస్తువులే వాడితే ప్రపంచ దేశాల పెత్తనం ఉండదు. ట్రంప్ తలనొప్పి ఉండదు. భారత టెక్కీలు అమెరికా వీడితే మన పవర్ ఏమిటో తెలుస్తుంది.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## మలేరియా అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్ నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 06(విజన్ ఆంధ్ర): మహబూబాబాద్ జిల్లాలో మలేరియా అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్ నాయక్ జిల్లా వైద్యాధికారి డా.రవి రాథోడ్ తో కలిసి బుధవారం సీజనల్ వ్యాధుల నివారణపై జిల్లా ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు మరియు మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ పై ప్రిపేర్నెస్ సమావేశం నిర్వహించారు. జిల్లాలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లోని, టి హబ్ దయాగ్నస్టిక్ సెంటర్, బ్లడ్ బ్యాంక్,ఆకస్మికంగా పర్యటించి, సీజనల్ వ్యాధుల నివారణ చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్ నాయక్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ మరియు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్స్ సూపరిడెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, ఆర్ ఎం ఓ డాక్టర్ హర్షవర్ధన్, డాక్టర్ జగదీశ్వర్ సంబంధిత వైద్యాధికారులతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రుని, మలేరియా ల్యాబ్‌లు, బ్లడ్ బ్యాంక్ స్టోరేజ్ ని, సిబ్బంది పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్( ఫైలేరియా) ప్రోగ్రాం పై ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, బయ్యారం, గంధంపల్లి, కొత్తగూడ, ముల్కనూర్, కోమట్ల గూడెం, గంగారం సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతాల్లో ఫైలేరియా వ్యాధుల ప్రబలితాన్ని అరికట్టేందుకు చేపట్టిన ముందస్తు చర్యలపై సమీక్షించి, సిబ్బంది సమయానికి హాజరై ప్రజలకు సేవలు అందిస్తున్న తీరును, రోగ నిర్ధారణకు ఉపయోగిస్తున్న టెస్టింగ్ కిట్లు, ఔషధాల లభ్యతను, రిజిస్టర్ల నిర్వహణను, పోర్టల్ ఎంట్రీ చేసే విధానాన్ని తాను స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో వచ్చే రోగాల నివారణకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యశాఖ చేపడుతున్న చర్యలకు పూర్తిగా సహకరించాలని అన్నారు. పల్లెవాసులలో ఆరోగ్య అవగాహన పెంచేందుకు ఆరోగ్య శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని పేర్కొన్నారు. అదేవిధంగా మాస్ అడ్మినిస్ట్రేషన్ ( ఫైలేరియా)జిల్లాలోని ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈనెల ఈ నెల 10 నుండి 25 వరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్స్ సూపరిడెంట్ శ్రీనివాసరావు, ఆర్ఎంఓ డాక్టర్ హర్షవర్ధన్, డాక్టర్ జగదీశ్వర్, డిప్యూటీ డిఎమ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డబ్లుహెచ్ ఓ కన్సల్టెంట్ సైదులు, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి.రాజు, పురుషోత్తం, సబ్ యూనిట్ ఆఫీసర్, రామకృష్ణ, ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సంఘాల ఉత్పత్తుల స్టాల్స్ సందర్శించిన

## జిల్లా ఇంచార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 06(విజన్ ఆంధ్ర): జిల్లా ఇంచార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో జిల్లా కేంద్రంలోని బుధవారం తొర్రూరు బస్టాండ్ నందు ఏర్పాటుచేసిన ఆకాంక్ష హాట్ స్టాల్స్ సందర్శించారు. ఆకాంక్షిత గంగారం మండలం లో భాగంగా ఈనెల 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు తొర్రూర్ బస్టాండ్ నందు వోకల్ ఫర్ లోకల్ ఆకాంక్ష హాట్ లో 20కి పైగా ప్రామాణిక సాంప్రదాయ ఉత్పత్తుల ప్రదర్శన మరియు అమ్మకం 12 స్టాల్స్ ద్వారా ప్రదర్శించారు. ప్రదర్శనలో మహబూబాబాద్ జిల్లాలో మహిళా స్వయం సహాయక బృందాలు, ఆదివాసి కళాకారులు, గ్రామీణ పారిశ్రామికులు తయారుచేసిన ఉత్పత్తులు ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ అక్కడ మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను కొని, మహిళా సంఘాల కృషిని ప్రశంసించి వారి ఉత్పత్తులను రుచి చూశారు. ఇందులో ప్రధానంగా అడవిలో లభ్యమయ్యే ఇప్పపువ్వు ద్వారా లడ్డు తయారీ, మిల్లెట్ బిస్కెట్లు గిరిజన తేనె, చేతితో తయారయ్యే జ్యూట్ బ్యాగులు గిరిజన ఉత్పత్తులు మరియు మరెన్నో ప్రత్యేక ఉత్పత్తులును ప్రదర్శనలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మీర్జా మునవర్ బేగ్, మహబూబాబాద్ తహసిల్దార్ రాజేశ్వర్, అస్పిరేషనల్ బ్లాక్ అధికారి శ్రీనాథ్ హల్కే, ఎంపీడీవో





రఘుపతి రెడ్డి, మెప్మా పిడి విజయ మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనకై జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు

- తొలి,మలి దశ ఉద్యమ కెరటం ఆచార్య ప్రొ. కొత్తపల్లి జయశంకర్.
- ఇంచార్జ్ అడ్మిన్ మల్లారెడ్డి (ఏసీపీ)



గోదావరిఖని ఆగస్టు–06(విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను యావత్ ప్రపంచానికి చాటి చెప్పి తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ అని ఇంచార్జ్ అడ్మిన్ మల్లారెడ్డి ఏసీపీ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బుధవారం రామగుండము పోలీసు కమీషనరేట్ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం అధికారులు, పోలీస్ సిబ్బంది ప్రొ.జయశంకర్ సార్ చిత్రపటం వద్ద పూలను వుంచి తమ నివాళులను అర్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ అడ్మిన్ మల్లారెడ్డి ఏసీపీ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు 1969 తెలంగాణ ఉద్యమం, ఇడ్లీ సాంబార్ గో బ్యాక్, నాన్ ముల్కీ ఉద్యమం, మలిదశ తెలంగాణా ఉద్యమంలో పాల్గొని దేశ వ్యాప్తంగా వేదికల ద్వారా తన ప్రసంగాలతో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి తెలియజేశారు అని తెలిపారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజలకు పోలీస్ శాఖ ద్వారా మరింత మెరుగైన సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్ , ఇన్స్పెక్టర్ లు చంద్ర శేఖర్ గౌడ్, భీమేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, దామోదర్, మల్లేషం,వామన్ మూర్తి సూపరింటెండెంట్ లు ఇంద్ర సేనా రెడ్డి, సందీప్, సంధ్య, సీసీ హరీష్ సిపిఓ సిబ్బంది , వింగ్స్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వరద నీటి కాల్వ నిర్మాణ పనులను పరిశీలించిన

## పిఎసి చైర్మెన్ ఆరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి. ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర) : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని డోయన్స్ కాలనీలో ముంపు సమస్య పరిష్కారాని కై నూతనంగా చేపట్టబోయే వరద నీటి కాల్వ నిర్మాణం పనులకై GHMC ఇంజనీరింగ్ విభాగం అధికారుల GV తో కలిసి పరిశీలించిన PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ . ఈ సందర్భంగా మాట్లాడుతూ డో యన్స్ కాలనీ యొక్క ఔట్ లెట్ సమస్యకు శాశ్వత పరిష్కారం త్వరలోనే చూపుతామని, ఔట్ లెట్ సరిగ్గా లేకపోవడం వలన వర్షకాలం లో చెరువు నిండి లోతట్టు కాలనీలు ముంపుకు గురి అయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని , దీనికి శాశ్వత పరిష్కారంగా ఔట్ లెట్ సమస్యను త్వరితగతిన పరిష్కరించి, వరద నీటి కాల్వ నిర్మాణం పనులు త్వరలోనే చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడలని, వరద నీటి కాల్వ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తయ్యేల చూడలని, నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, వరద నీటి కాల్వ నిర్మాణం పనుల వలన ప్రజలకు సాంత్వన చేకూరునని, కాలనీ వాసులకు పెద్ద ఉపశమనం లభించునని డోయన్స్ కాలనీ లో అన్ని రకాల మౌళిక వసతులు కల్పిస్తామని, రోడ్లు, డ్రైనేజి వంటి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో GHMC అధికారులు EE శిరీష ,DE ఆనంద్, నాయకులు మారబోయిన రాజు యాదవ్ , ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,డోయన్స్ కాలనీ వాసులు లింగారెడ్డి, నర్సింహ రెడ్డి, ప్రకాష్, రామకృష్ణ, అనంత రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అభయ ఆంజనేయ స్వామి దేవాలయంకు

## స్లాబ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన





శేరిలింగంపల్లి,ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర): కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ బి బ్లాక్ కాలనీలో గల శ్రీ దక్షిణా ముఖ అభయాంజనేయ స్వామి దేవాలయంకు నూతనంగా చేపట్టబోయే స్లాబ్ నిర్మాణము పనులకు భూమి పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ దక్షిణా ముఖ అభయాంజనేయ స్వామి దేవాలయం కు నూతనంగా చేపట్టబోయే స్లాబ్ నిర్మాణము పనులకు భూమి పూజ చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, దేవాలయంలో భక్తులకు అన్ని వసతులు ఏర్పాటు చేయడం అభినందనియం అని, స్లాబ్ నిర్మాణము పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులో కి తీసుకురావాలని ,నాణ్యత ప్రమాణాల తో చేపట్టాలని ఆలయ కమిటీ సభ్యులకు తెలిచేశారు. ఆలయ అభివృద్ధి లో నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు ,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు పరచాలి

- జంతర్ మంతర్ ఢిల్లీలో ధర్నా
- ఆర్టిఏ మెంబర్ ఎర్రవల్లి జాఫర్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్ట 06 ( విజన్ ఆంధ్ర ) : 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలుపరిచే విధంగా చట్టం చేయాలని ఆర్టిఏ మెంబర్ ఎర్రవల్లి జాఫర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ఆమోదించారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు చట్టం చేయాలని జంతర్ మంతర్ ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా నిర్వహిస్తున్నారు. దేశంలోనే బీసీ లందరికీ 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే అన్ని రకాలుగా లబ్ధించే కోరుతుందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించేటట్లు ఎలాంటి చర్యలు తీసుకున్నదో కేంద్రం కూడా అలాగే వ్యవహరించాలని ఆయన సూచించారు. 42 శాతం రిజర్వేషన్లతో బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా రాజకీయంగా ఉపాధి అవకాశాలలో లబ్ధిక్ చేకూరనున్నదని ఆయన అన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం వలన వారి ఆర్థిక అభివృద్ధికి చేయూతనిచ్చినట్లు అవుతుందని ఆయన తెలిపారు.

# తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



విజన్ ఆంధ్ర రాజన్న సిరిసిల్ల(ఆర్ సి), ఆగస్టు –06: జీవితమంతా తెలంగాణ ఉద్యమానికి, స్వరాష్ట్ర ఏర్పాటు కు అంకితం చేసిన గొప్ప విద్యా వేత్త ఆచార్య జయ శంకర్ అని , వారి సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ గారి జయంతి పురస్కరించకుని వారి చిత్ర పటానికి కలెక్టర్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ నే తన ఆశ, శ్వాసగా జీవించి ఉద్యమానికి దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పోరాడి మలి దశ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధనకు ఆచార్య జయశంకర్ మార్గదర్శనం గా నిలిచారన్నారు. ఆచార్య జయశంకర్ మన మధ్య లేనప్పటికీ.. మన అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వెల్లడించారు. ఆచార్యుని ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డి.పి.ఆర్.ఓ., వి.శ్రీధర్, జిల్లా యువజన స్పోర్ట్స్ అధికారి రాందాస్, ఎడి మైనింగ్ క్రాంతి కుమార్ కలెక్టరేట్ పర్యవేక్షకులు రాంచందర్, సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# బాలలకు పౌష్టికరమైన ఆహారం అందించాలి

## తుల రవి, జిల్లా సంక్షేమ అధికారి




ములుగు ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): జిల్లా సంక్షేమ అధికారి జిల్లా తుల రవి మాట్లాడుతూ బాల సదనంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి రక్షణ ఆదరణ కావలసిన బాలలు ఆశ్రయం పొందుతున్నారనీ వారికి ప్రభుత్వం నుండి అందాల్సినటువంటి అన్ని సౌకర్యాలు అందించాలని అధికారులకు సూచించారు. బాలల యొక్క నెలవారి పరిశీలన పత్రాలను సూచి తప్పకుండా పరిశీలించి తయారు చేయాలన్నారు. బాలసదనంలో ఆశ్రయం పొందుతున్న బాలికలతో సౌకర్యాలు, భోజన వసతులు గురించి అడిగి తెలుసుకు న్నారు, బాలికలు పరిశుభ్రంగా ఉండాలని, మంచి వృత్తి అని అభ్యసించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ములుగు ఐసిడిఎస్ సిడిపిఓ శిరీష, సూపర్వైజర్ కావ్య & డి. సి. పి. ఓ. జె. ఓంకార్, ఐటి కోఆర్డినేటర్ మహేష్, సూపరిండెంట్ శ్యామల, చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ సంధ్య మరియు హోం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక వృద్ధి రేటును ప్రకటించిన టైటాన్ ఇంటెక్ లిమిటెడ్

హైదరాబాద్, ఆగస్ట్ 06 (విజన్ ఆంధ్ర) : సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో ప్రపంచ అగ్రగామి ఐన హైదరాబాద్‌కు చెందిన టైటాన్ ఇంటెక్ లిమిటెడ్ గత నెల 31 జరిగిన బోర్డు సమావేశ ఆర్థిక వృద్ధి రేటు ఫలితాలను బుధవారం ప్రకటించింది. టైటాన్ ఇంటెక్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జమీర్ అహమ్మద్ కొట్టాల మాట్లాడుతూ 26 ఆర్థిక సం. మొదటి త్రైమాసికంలో టైటాన్ ఇంటెక్ 42.6 శాతం పిఎటి వృద్ధిని నమోదు చేసిందని తెలిపారు. రూ.4.5 కోట్ల పరిశోధన, అభివృద్ధి మూల ధనీకరణను ప్రకటించినట్లు తెలిపారు. కంపెనీ నికర అమ్మకాలు రూ.4.97 కోట్లుగా నమోదయ్యాయని, ఇది ఆర్థిక సం. 26 ఆర్థిక సం. మొదటి త్రైమాసికంలో రూ.4.82 కోట్లుగా ఉందని తెలిపారు.

# కరెంట్ కష్టాలు రైతుల గోస

## బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామం




బోనకల్ ఆగస్టు 06(విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రిక): గ్రామంలో ఉధృతంగా వరి నాట్లు జరుగుతున్నాయి. మరోవైపు వరిమాగానులు దమ్ము చేస్తున్నారు బోరు బావులు కింద వరి సాగు చేస్తున్న రైతులు విద్యుత్ అధికారుల పని పట్ల తీవ్ర మైన అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ రైతు మంద సైదులు మాట్లాడుతూ సమయాన కూలంగా నీటి సరఫరాల చేసుకునేందుకు విద్యుత్ లేకపోవడం రైతుల్ని తీవ్ర నిరాశలో ముంచింది తమ సమస్యపై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా వస్తాం చూస్తాం చేస్తాం అంటున్నారు తప్ప ఆచరణలో పని జరగటం లేదని రైతులు వాపోతున్నారు. రైతుల నుండి విద్యుత్ అధికారులకు ఫోన్ చేస్తే స్పందన కరువైందని రైతులు తెలియజేస్తున్నారు వ్యవసాయ సీజన్ ప్రారంభం నుండి తమలైనను మరమ్మత్తులు చేసి ఆటంకాలు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని తాము విజ్ఞప్తి చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. విద్యుత్ లైన్లు మరమ్మత్తు ట్రాన్స్ఫారం వద్ద మరమత్తు ఉన్నప్పటికీ రిపేర్లు చేయటానికి కావలసిన టెక్నికల్ సిబ్బంది అందుబాటులో లేదని అధికారులు చెప్తున్నారని అన్నారు. పంటల సకాలంలో నీళ్లు అందించకపోవడం వల్ల వరిమాగాన్లు ఎండిపోతున్నాయని అన్నారు. ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని వెంటనే రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. షేక్ కరిముల్లా,మరిదు పెద్ద సైదులు, మంద వెంకటేశ్వర్లు,మంద సైదమ్మ, సత్యనారాయణ రెడ్డి తదితరులు ఆందోళన వ్యక్తం చేశారు.

# వైభవంగా ఇంజనీర్ సాయిబాబా పదవీ విరమణ వేడుక



హైదరాబాద్ ఆగష్టు 2025 ( ఆకెళ్ళ విశ్వనాథ్ ) : నిత్య కృషీవలుడు, మచ్చలేని మానవతావాది, చీఫ్ ఇంజనీర్ / ఒపి/ మెట్రో జోన్/ టిజిఎస్పీ డీసీఎల్, కె. సాయి బాబా రిటైర్మెంట్ పదవీ విరమణ వేడుక కార్యక్రమాన్ని ఖైరతాబాద్ లోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఆడిటోరియంలో సహ ఉద్యోగులు వైభవంగా నిర్వహించారు. ఉన్నతమైన ఆశయాలతో చేపట్టిన ప్రతి పదవికి పేరు తెస్తూ అందరిని కలుపుకుని ముందుకెళ్లే మనసున్న మనిషి, నిరాడంబరుడు, ఎంత ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం, సేవాగుణం కలిగిఉన్న చీఫ్ ఇంజనీర్ సాయిబాబా పదవీ విరమణ కార్యక్రమానికి ఇంజనీర్లు, సహ ఉద్యోగులు, శ్రేయోభిలాషులు, బంధువులు మిత్రులు కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై సాయిబాబా దంపతులను ఘనంగా సత్కరించారు. కె. సాయిబాబా తో తమకున్న అనుభవాన్ని, అనుబంధాన్ని అందరితో పంచుకున్నారు.

# కొండపాక మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర): సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల కొండపాక మండలకేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్ మరియు లీవ్ లెటర్లు, ఓ పి రిజిస్టర్, ఫార్మసీ రిజిస్టర్ వెరిఫై చేశారు. నోటి మాటతో సెలవు మంజూరు చేయవద్దని డాక్టర్ శ్రీధర్ ను కోరారు. తప్పనిసరిగా లెటర్ పెట్టాలని డాక్టర్ శ్రీధర్ ను ఆదేశించారు. మండలంలో ఆయుష్ డిపార్ట్మెంట్ చేస్తున్న ఆక్టివిటీస్ గురించి ఆరా తీసి యోగా వల్ల బెనిఫిట్స్ తెలుపుతూ ఎక్కువ మంది పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయుష్ డాక్టర్ రజినీ తెలిపారు. ల్యాబ్ లో రోజు వారిగా ఎన్ని పరీక్షలు, నిర్వహిస్తారని లేబర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న సుధారాణిఅడిగితెలుసుకున్నారు. ఎక్కువ ఏలాంటివి వస్తాయని విషయాలు ఆరా తీసి సీజనల్ వ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహించడానికి అన్నిపరికరాలుఉంచుకోవాలని తెలిపారు. మెడిసిన్ అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలి. లోపల ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని అటెండర్ కు తెలిపారు. పిహెచ్సి బయట గ్రామపంచాయతీ వర్కర్స్ తో శుభ్రం చేసుకోవాలని డాక్టర్ ను ఆదేశించారు.

# తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్... - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, ఆగస్టు-06( విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

బుధవారం కలెక్టర్, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా ఉన్నతాధికారులు స్మరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని స్టేట్ ఫంక్షన్ లాగా నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆయన చిత్రపట్టానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పని చేశారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని, స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందించారని , ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



సొన్ ఆగస్ట్ 6(విజన్ ఆంధ్ర) : జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం తెలంగాణ సైద్ధాంతిక కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 90వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. అధికారులతో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ జయంతి వేడుకలలో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆజన్మాంతం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పరితపించిన గొప్ప వ్యక్తి జయ శంకర్ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో భాగంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని ఉద్యోగులు, మేధావులు, కళాకారులకు, తెలంగాణ ప్రజానీకానికి తెలియజెప్పినా వారన్నారు. స్వరాష్ట్ర ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించారని ఆనాటి కాలంలో తెలంగాణలోని సబ్బండ వర్గాలను ఏకం చేసి తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ముందుండి నడిపించారని సూచించారు. దురదృష్టవశాత్తు స్వరాష్ట్ర సాధనను ఆయన చూడలేకపోయారని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ కలలుగన్న తెలంగాణ రాష్ట్రాన్ని అధికారులు సమిష్టి కృషితో అభివృద్ధి చేసినప్పుడు ఆయనకి ఘనమైన నివాళి అర్పించిన వారమవుతామని అన్నారు. తెలంగాణ జాతి హితం కోసం ఎన్నో రచనలు చేశారని గుర్తు చేశారు. ఇలాంటి మేధావుల జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని నేటి తరం వారికి ప్రొఫెసర్ జయశంకర్ గొప్పతనాన్ని తెలియజేలాలని ఆచార్య జయశంకర్ ఆలోచనలు మనందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ మాట్లాడుతూ, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఎంతగానో కృషిచేశారని అన్నారు. ఆచార్య జయశంకర్ తెలంగాణ సిద్ధాంత కర్తగా, ఉద్యమకారునిగా, రచయితగా, ఎన్నో ఉన్నత చదువులు చదివిన మేధావిగా సుపరిచితులు అని చెప్పారు. అందరూ స్వరాష్ట్రంలో ప్రొ. జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా సిపిఓ జీవరత్నం, బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, ఏవో సూర్యారావు, డీఐఈవో పరుశురాం, మెప్మా పిడి సుభాష్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేస్టేషన్ల పరిధిలో బ్యాటరీ స్వాపింగ్ కేంద్రాలు

- చేతులు కలిపిన భారతీయ రైల్వేలు, ఇండోఫాస్ట్ ఎనర్జీ
- హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్ లలో కేంద్రాలు
- 25 రైల్వే స్టేషన్లలో 80 స్వాపింగ్ స్టేషన్ల ఏర్పాటు



హైదరాబాద్, ఆగస్ట్ 06 (విజన్ ఆంధ్ర) : దేశంలో ప్రముఖ బ్యాటరీ స్వాపింగ్ ప్రొవైడర్ అయిన ఇండోఫాస్ట్ ఎనర్జీతో భారతీయ రైల్వేశాఖ చేతులు కలిపింది. ఇంధన దిగ్గజం అయిన ఇండియన్ ఆయిల్, సుస్థిర మొబిలిటీ సంస్థ అయిన సన్ మొబిలిటీ లతో 50-50 జాయింట్ వెంచర్ ఏర్పాటు చేసి, హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్లలోని కీలక రైల్వేస్టేషన్ల వద్ద అత్యాధునిక బ్యాటరీ స్వాపింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ భాగస్వామ్యం కింద ఇప్పటికే 25 రైల్వేస్టేషన్ల పరిధిలో మొత్తం 80 స్వాపింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. వీటిలో 56 స్వాపింగ్ స్టేషన్లు సికింద్రాబాద్ డివిజన్‌లోను, మరో 24 హైదరాబాద్ డివిజన్‌లోను ఉన్నాయి. రాబోయే మూడు నెలల్లో ఇంకో 40 స్వాపింగ్ స్టేషన్లనూ ఏర్పాటు చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛ ఇంధన మిషన్‌కు తోడ్పాటు అందించి, విద్యుత్ వాహనాల వాడకాన్ని మరింత ప్రోత్సహించేందుకు ఈ చొరవ ఎంతగానో ఉపయోగ పడనుంది. ఈ సందర్భంగా ఇండోఫాస్ట్ ఎనర్జీ సీఈఓ అనంత్ బద్జాత్య మాట్లాడుతూ భారతీయ రైల్వేశాఖతో భాగస్వామ్యం పొందడం గర్వకారణం అన్నారు. రాబోయే మూడేళ్లలో 40 నగరాల్లో 10వేల స్వాపింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్నది ఇండోఫాస్ట్ ఎనర్జీ లక్ష్యం అన్నారు. తద్వారా మెరుపువేగంతో 10 లక్షల మంది ఈవీ వాడకం దారులు తమ బ్యాటరీలను మార్చుకుని చక్కగా వెళ్లిపోవచ్చున్నారు. దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్(డీఆర్ఎం) ఆర్.గోపాలకృష్ణన్ మాట్లాడుతూ దక్షిణ మధ్యరైల్వేతో తొలిసారిగా ఇండోఫాస్ట్ ఎనర్జీతో కుదిరిన ఈ భాగస్వామ్యం స్వచ్ఛమైన, సమర్థమైన రవాణా వ్యవస్థను అందించడంలో గొప్ప ముందడుగని అన్నారు.

# డాక్టర్. షేక్ సిరాజుద్దీన్ కు అఖండ భారత కళా రత్న సమ్మాన్ అవార్డు ప్రధానం



హైదరాబాద్ ఆగష్టు 2025 ( ఆకెళ్ళ విశ్వనాథ్) : ప్రఖ్యాత కళా సంస్థ "సంస్కృతి కళా నికేతన్" డైరెక్టర్ ఒడిస్సి నాట్య గురువు డాక్టర్ సుదీప్త పాండా నేతృత్వంలో నిర్వహించిన సీజన్ - 10, క్లాసికల్ అండ్ ఫోక్ ఇంటర్నేషనల్ ఫెస్టివల్ - 2025 కార్యక్రమం ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో రవీంద్రభారతి ఆడిటోరియంలో సోమవారంనాడు నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంస్కృతి కళా నికేతన్ తరఫున పద్మజ్యోతి అవార్డ్స్ - 2025 అఖండ భారత కళా రత్న సమ్మాన్ అవార్డులను ప్రముఖులకు, నాట్య గురువులకు, కళాకారులకు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ సంఘ సేవకుడు, ఔత్సాహిక కళాకారులను తీర్చిదిద్దుతూ వారికి తన వేదిక ద్వారా మంచి అవకాశాలు కల్పిస్తూ గొప్ప కళాకారులుగా తీర్చిదిద్దుతున్న కొరియోగ్రాఫర్, సిరాజ్ డాన్స్ అండ్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు, డాక్టర్. షేక్ సిరాజుద్దీన్, తనవంతు బాధ్యతగా కళామతల్లికి చేస్తున్న సేవలను గుర్తించి ఆయనకు అఖండ భారత కళా రత్న సమ్మాన్ అవార్డులను ప్రధానం చేసి సముచితరీతిలో గౌరవించి సత్కరించారు. ఈ సంధర్భంగా కళాకారులు నేత్రపర్వంగా, కన్నుల పండుగగా చేసిన సాంస్కృతిక నృత్యాంశాలు ప్రేక్షకులను అలరించాయి.

# పౌష్టికాహారం అందిస్తూ... పాఠాలు బోధించాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**రూ. 20 కోట్లతో 170 అంగన్వాడీ కేంద్రాలు నిర్మిస్తాం.**
**ఆరు నెలల్లో అందుబాటులోకి తీసుకువస్తాం..**
**తంగళ్ళపల్లి మండలం చీర్లవంచలో నూతనంగా ఏర్పాటుచేసిన 2 అంగన్వాడి భవనాలను కేకే మహేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన కలెక్టర్**



విజన్ ఆంధ్ర రాజన్న సిరిసిల్ల (ఆర్ సి), ఆగస్టు - 06: అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, ప్రీ ప్రైమరీ పాఠాలు బోధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. తంగళ్ళపల్లి మండలం చీర్లవంచలో నూతనంగా నిర్మించిన రెండు అంగన్వాడీ కేంద్రాల భవనాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కే కే మహేందర్ రెడ్డి తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. జిల్లాలో మొత్తం 585 అంగన్వాడీ కేంద్రాలు ప్రైవేట్ భవనాల్లో కొనసాగుతున్నాయని వివరించారు. డీఎంఎఫ్టీ నిధులు రూ. 20 కోట్లతో జిల్లాలోని ఆయా మండలాల్లో మొత్తం 170 అంగన్వాడీ కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గం పరిధిలో మొత్తం 49 నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. అన్ని భవనాలు రానున్న ఆరు నెలల్లో అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ వెల్లడించారు. ఇందులో భాగంగా తంగళ్ళపల్లి మండలం చీర్లవంచలో నూతనంగా నిర్మించిన రెండు అంగన్వాడీ కేంద్రాల భవనాలను ప్రారంభించామని వివరించారు. ప్రీ ప్రైమరీ విద్య బలోపేతానికి అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. నూతన భవనాలు నిర్మించి, మౌలిక వసతులు కల్పిస్తుందని పేర్కొన్నారు. పిల్లలు ఆడుతూ.. పాడుతూ విద్యను అభ్యసించే అవకాశం వస్తుందని వివరించారు. పక్కా భవనాలతో అంగన్వాడీ కేంద్రాల్లో అన్ని ఇబ్బందులు తొలగిపోతున్నాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, స్థానిక నాయకులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల హృదయాల్లో జయశంకర్ సార్.ఎల్.బి.నగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.



ఎల్బీనగర్ (విజన్ఆంధ్ర ) ఆగస్ట్ 06 : ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బుధవారంఎల్.బి.నగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎల్.బి.నగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల గుండెల్లో ఆయన ఎప్పుడూ నిలిచే ఉంటారన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం,ఉద్యమ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్నే అర్పించిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హస్తినపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షుడు అందోజు సత్యంచారి,శ్రీనివాస చారి,సల్వాచారి,ప్రతిక్ తదితరులు పాల్గొన్నారు..


# జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధికారులతో-ఊరు సమీక్ష సమావేశం



చిత్తూరు, ఆగస్టు 06 ( విజన్ ఆంధ్ర ) : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జడ్పీ ఎన్టీఆర్ సమావేశ మందిరంలో జిల్లాలోని 15 ఆర్థిక సంఘం ద్వారా నిధులను పనులు ఎలా చేపడుతున్నారు, వివిధ మండలాలలో పనులు ఎలా జరుగుతున్నాయో, ఎస్సీ పిఆర్, ఆర్డబ్ల్యూఎస్, ఇంజనీర్లతో, ఎంపీడీవోలతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో, ఎస్ ఈ ఆర్డబ్ల్యూఎస్, ఎస్ ఈ పి ఆర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కొండాపూర్ డివిజన్ బీజేవైం అధ్యక్షులుగా గుమ్మడి సాయి సుకుమార్ పటేల్ కి నియామకపత్రం

**అందజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్**




శేరిలింగంపల్లి.ఆగస్టు 6( విజన్ ఆంధ్ర) : ఈరోజు మసీద్ బండ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బీజేవైం అధ్యక్షులుగా సాయి కుమార్ పటేల్ గారికి నియామకపత్రం అందజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ మరియు బీజేవైఎం సిద్ధాంతాలు, ఆదర్శాలకు , నీతీ, నిజయితీ, నిబద్ధత, క్రమశిక్షణ చిత్తశుద్ధితో, వ్యవరిసస్తూ డివిజన్ లోని నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేస్తూ, డివిజన్ లోని ప్రజలు , యువత ఎదురుకుంటున్న సమస్యలపై పోరాటం చేస్తూ ,పరిష్కరించేదిశగా కృషిచేయాలని దిశానిర్దేశం చేశారు, ఈ కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ అధ్యక్షులు అరవింద్, హాఫీజ్ పేట్ డివిజన్ అధ్యక్షులు జితేందర్,ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి,మాదాపూర్ బీజేవైం అధ్యక్షులు రాము యాదవ్ పాల్గొన్నారు.

# తెలంగాణ దార్శనికుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్



ఖమ్మం ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర):తెలంగాణ తొలి,మలిదశ ఉద్యమాల్లో తనదైన పాత్ర పోషించి, చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన తెలంగాణ దార్శనికుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ దీపదారిగా నిలిచారని ఎస్.ఆర్.బి.జి.ఎన్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా అన్నారు.బుధవారంనాడు పొలిటికల్ సైన్స్ - చరిత్ర విభాగాల ఆధ్వర్యంలో జయశంకర్ 91వ జయంతి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం విద్యార్థులకు సందేశాన్ని అందించారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.బానోత్ రెడ్డి,ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డా.సునంద, పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి డా.బి.ధనమూర్తి, అధ్యాపకులు డా.వై.రవివర్ధన్,పి. నరసింహా రావు, అప్పారావు,బకష్, చరిత్ర అధ్యాపకులు అజిత్, నాగలక్ష్మి, కె.శ్రీనివాస్,వీరన్న,డా.లక్ష్మణరావు,ఎం.పిచ్చయ్య, పూర్ణచందర్ పాల్గొన్నారు

# తల్లిపాలు బిడ్డకు అమృతం



కాప్రా/ఆగష్టు 06(విజన్ ఆంధ్ర ప్రతినిధి) మీర్ పెట్ హౌసింగ్ బోర్డు డివిజన్ పరిధిలోని న్యూ- నర్సింహా నగర్ లోని అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్స వాలా కార్యక్రమాన్ని బుధ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమని వివరించారు. తల్లిపాలు పిల్లలకు అమృతంతో సమానమని తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ముర్రు పాలతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల బ్రెస్ట్ క్యాన్సర్ వంటి రోగాలు దరిచేరవని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్ వాడి టీచర్లు సుజాత, అనురాధ, శ్రీలత, బాలింతలు, గర్భిణీలు, తదితరులు పాల్గొన్నారు,

# ఢిల్లీ ధర్నా - బీసీల కోసం కాదు, రాజకీయ హంగామా కోసం



శేరిలింగంపల్లి,ఆగస్టు 6 : ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రత్యేకంగా ఒక Writ of Mandamus వేసి, సుప్రీంకోర్టు ద్వారా బిల్లులపై త్వరిత నిర్ణయం తీసుకునే మార్గం ఉంది. లీగల్‌గానే వెళ్లి సమస్య పరిష్కరించుకునే మార్గం ఉన్నప్పటికీ ఎందుకు ఈ రాజకీయ డ్రామాలు? ఎందుకు ఈ హంగామా? ఇది బీసీల హక్కుల కోసం పోరాటం కాదు, పార్టీ అగ్రనాయకత్వం దృష్టిలో పడే పబ్లిసిటీ స్టంట్ మాత్రమే" అని తెలంగాణ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు ప్రశ్నించారు. "సుప్రీంకోర్టు తమిళనాడు తీర్పు నేపథ్యంలో, రాష్ట్రపతి ఆర్టికల్ 143(1) కింద సుప్రీంకోర్టుకు పంపి 14 కీలక ప్రశ్నలకు సమాధానం కోరారు. అయినప్పటికీ, సుప్రీంకోర్టును ఆశ్రయించి న్యాయం పొందడానికి వీలుంది. కాగా, ఇందుకు భిన్నంగా జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయ నాటకం తప్ప వేరే ఏమీకాదు" అని వకుళాభరణం విమర్శించారు.

బుసాని కమిషన్ – జస్టిస్ రెడ్డి కమిటీకి వేరే రీతీ, వేరే నీతి!

"స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేయడానికి బుసాని డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఆధారమే సరిపోతే, ఆ నివేదికను స్వీకరించడానికి సీఎం, మంత్రులు సమయం కేటాయించలేదు. చివరికి బుసాని కమిషన్ తన నివేదికను ఎటువంటి ప్రచారం లేకుండా చీఫ్ సెక్రటరీకి సమర్పించాల్సి వచ్చింది. కానీ అదే సమయంలో జస్టిస్ సుధర్శన్ రెడ్డి వర్కింగ్ గ్రూప్ నివేదిక స్వీకరించడానికి సీఎం, డిప్యూటీ సీఎం, కొందరు మంత్రులు ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీకి వెళ్లారు. ఈ వ్యత్యాసం ఎందుకు బుసాని కమిషన్, జస్టిస్ రెడ్డి కమిటీకి ప్రభుత్వం చూపిన ఈ తేడా రేవంత్ ప్రభుత్వ బీసీల పట్ల ఉన్న ప్రతికూల వైఖరికి నిదర్శనం" అని ఆయన మండిపడ్డారు.

కాళేశ్వరం కమిషన్‌కి 16 నెలలు – బీసీల భవిష్యత్తుకు మాత్రం 'తూతూ మంత్రం' ఎందుకు?

"కాళేశ్వరం ప్రాజెక్టుపై 'సమగ్ర అధ్యయనం' చేశామని 16 నెలలు పట్టిందని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం, కోట్లాది బీసీల భవిష్యత్తును నిర్ణయించే అధ్యయనాన్ని మాత్రం కొన్ని రోజుల్లోనే ముగించింది. అంతేకాదు, ఈ ప్రక్రియలో నియమించిన కమిషన్‌లకు సమగ్ర పరిశీలన చేయడానికి అవసరమైన సమయమూ ఇవ్వలేదు. ఉదాహరణకు, బుసాని వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలోని డెడికేటెడ్ కమిషన్‌కు కేవలం ఒక నెలలో నివేదిక ఇవ్వాలని గడువు పెట్టారు. ఆయన నియామకానికి సంబంధించి జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు GO No.49లో ఇదే స్పష్టంగా ఉంది. నిజంగా నీ బుసాని కమిషన్ నివేదికలు సమగ్ర అధ్యయనం లేకుండానే సమర్పించారా ఆ నివేదికల జాడ ఎక్కడ పబ్లిక్ డొమైన్‌లో ఎందుకు ఉంచలేదు? కాళేశ్వరం రిపోర్టు మాత్రం ప్రభుత్వానికి అవసరమైన భాగం సంక్షిప్తంగా వెంటనే విడుదల చేశారు. కానీ బీసీల జీవితాలపై కీలక నివేదికలు అవి బయట పెట్టడం ఎందుకు లేదు మొత్తం సర్వే SEEEPC నివేదిక కులాల వారీగా ఎక్కడ? జస్టిస్ సుధర్షన్ రెడ్డి కమిటీ నివేదిక ఎక్కడ? ఈ కమిషన్‌లకు ఉన్న చట్టబద్ధతేమిటి ఇవన్నీ చూస్తే బీసీ రిజర్వేషన్ల పేరుతో వాస్తవ చర్య కంటే ప్రస్తుత రాజకీయ హంగామా, మోసపూరిత ప్రదర్శనలు ఎక్కువ చేస్తున్నట్టు తెలిపోతోంది. కోట్లాది ఆశలు, కోట్లాది ప్రాణాలకు సంబంధించిన ఈ కీలక అంశంలో ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం క్షమించరానిది. ఒకవైపు బీసీల రిజర్వేషన్ల అంశాన్ని రాజకీయ మైకింగ్ షోలా మార్చి పబ్లిసిటీ కోసం వాడుకుంటూనే, వాస్తవ పరిష్కారం కోసం ఏ ఒక్క చట్టబద్ధ చర్య కూడా తీసుకోకపోవడం ప్రభుత్వ అసలు రంగును బయటపెడుతోంది," అని ఆయన మండిపడ్డారు.

తమిళనాడు తీర్పు – రాష్ట్రపతి, గవర్నర్‌ల అధికారానికి గట్టి గీతలు

"ఇటీవల సుప్రీంకోర్టు తమిళనాడు కేసులో గవర్నర్‌లకు పాకెట్ వెటో హక్కు లేదని, నిరవధికంగా బిల్లులను నిలిపివేయరాదని స్పష్టం చేసింది. కాగా, ఈ తీర్పు వెలుగులో రాష్ట్రపతి రిఫరెన్స్ కూడా న్యాయపర పరిమితుల్లోనే ఉండాలని స్పష్టమైన చర్చ జరగాలి," అని డా. వకుళాభరణం అన్నారు.

ప్రజల హక్కులకు చట్టపరమైన మార్గమే నిజమైన దారి

"బీసీ రిజర్వేషన్లు మైకింగ్ షోలు, పబ్లిక్ రిలేషన్స్ వ్యాయామాలతో సాధ్యం కాదు. కాగా, ప్రభుత్వం నిజాయితీగా ముందుకు రావాలంటే అన్ని నివేదికలను ప్రజల ముందుంచాలి, చట్టబద్ధమైన కమిషన్‌ను నియమించి దాని సిఫారసులపై వెంటనే చర్యలు చేపట్టాలి. హక్కులు నినాదాలతో రావు, కోర్టుల ద్వారానే వస్తాయి" అని ఆయన స్పష్టం చేశారు.

AICC షోకేస్ – వాస్తవం వర్సెస్ ప్రచారం

"ఢిల్లీ ధర్నా AICC దృష్టిలో పడటానికి చేసిన పబ్లిక్ రిలేషన్స్ వ్యాయామం మాత్రమే. నిజమైన పోరాటం సుప్రీంకోర్టులో జరగాలి, రేవంత్ ఢిల్లీ ప్రెజెంటేషన్‌లు లేదా స్టేజ్ చేసిన ధర్నాలు కాదు," అని డా. వకుళాభరణం ఎద్దేవా చేశారు. "బీసీ రిజర్వేషన్ల అసలు పోరాటం కోర్టుల ద్వారానే సాధ్యం రాజకీయ నాటకాలతో కాదు" అని ఆయన తేల్చి చెప్పారు. ఈ ప్రెస్‌మీట్‌లో రాష్ట్ర బీసీ ఐక్య వేదిక అధ్యక్షుడు కాటం నర్సింహ యాదవ్, జాతీయ బీసీ అధ్యయన వేదిక కన్వీనర్ ఎం. మారుతీ ప్రసాద్, రాష్ట్ర బీసీ నాయకులు అంబటి సుధాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన డీసీసీ అధ్యక్షులు



నిర్మల్ ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): తెలంగాణ సాధనే ఊపిరిగా జీవించిన మహోన్నత వ్యక్తి ఆచార్య జయశంకర్ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు గారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఆయన జయంతి కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు గారు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాలులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. తొలి దశ ఉద్యమం ప్రారంభం నాటి నుండి మలిదశ ఉద్యమం వరకు తెలంగాణకు జరుగుతున్న అన్యాయన్ని ఎత్తిచూపుతూ ఉద్యమాన్ని సజీవంగా నిలిపిన మహనీయుడని కొనియాడారు. జయశంకర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.

## గాయపడ్డ విద్యార్థికి బిజెపి నాయకుల పరామర్శ...



విజన్ ఆంధ్ర ఎల్లారెడ్డిపేట ఆగస్టు 6 : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గాయపడ్డ స్కూల్ విద్యార్థిని బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డ బోయిన గోపి పరామర్శించారు. మంగళవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఆటో ప్రమాదంలో బొప్పాపూర్ గ్రామానికి చెందిన హర్షద్ రిజ్వాన్ కాలు విరిగి అశ్విని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఇక్కడ తనతోపాటు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి మండల అధ్యక్షులు రేపాక రామచంద్ర రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జి పొన్నాల తిరుపతిరెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ చందుపట్ల లక్ష్మారెడ్డి మండల ప్రధాన కార్యదర్శులు దాసరి గణేష్ నంది నరేష్ తదితరులు ఉన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ కీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య పాల్గొని నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం అహర్నిశలు పాటుపడిన గొప్పవ్యక్తి జయశంకర్ అని కొనియాడారు. స్వరాష్ట్ర ఏర్పాటే ఏకైక లక్ష్యంగా తెలంగాణ భావజాల వ్యాప్తికి నిరంతరం కృషి చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఏవో భాను ప్రకాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనకు కృషి

### జయంతి వేడుకలో కలెక్టర్



నిజామాబాద్, ఆగస్టు 06 :( విజన్ ఆంధ్ర) తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనకు కృషి చేద్దామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, అదే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతిని పురస్కరించుకుని నిజామాబాద్ నగరంలోని కంఠేశ్వర్ చౌరస్తా వద్ద గల ఆచార్య జయశంకర్ విగ్రహానికి కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ సహాయ అధికారి నర్సయ్య, వివిధ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆచార్య జయశంకర్ జయంతిని అధికారికంగా నిర్వహించడం జరుగుతోందన్నారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ సాధన కోసం ఆచార్య జయశంకర్ చేసిన కృషిని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు సుదాం లక్ష్మి, బుస్స ఆంజనేయులు, బుస్సాపూర్ శంకర్, బీ.సీ విద్యార్థి సంఘం నాయకుడు శ్రీనివాస్, ఎం.రాజేశ్వర్, హన్మాండ్లు, చారి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్వాప్నికుడు ఆచార్య ప్రొ.జయశంకర్ సార్

### - ఆర్జీ-1 జి.ఎం డి.లలిత్ కుమార్



గోదావరిఖని ఆగస్ట్–06(విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర స్వాప్నికుడుగా, ఉద్యమ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అర్పించిన మహానుభావుడు ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని ఆర్జీ–1 జి.ఎం డి.లలిత్ కుమార్ అన్నారు. తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను బుధవారం ఆర్జీ–1 సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆర్జీ–1 జి.ఎం డి.లలిత్ కుమార్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారు అని 1969 తెలంగాణ ఉద్యమంలోనూ, అంతకు ముందు నాన్ ముల్కీ ఉద్యమంలో పాల్గొన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలని తరుచుగా చెప్పే జయశంకర్ 2011 జూన్ 21న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ముందే మరణించారు. వివిధ దశలలో కొనసాగిన తెలంగాణ ఉద్యమములో మొదటి నుండి తెలంగాణ సాదనలో అహర్నిశలు కృషి ఆచార్య జయశంకర్ గారు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని జిఎం తెలిపారు. ఈ కార్యక్రమములో ఎస్ఓటు జిఎం ఆంజనేయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సి.ఎం.ఓ.ఐ ప్రతినిధి క్రాంతి కుమార్, ఎఐటియుసి జిఎం ఆఫీస్ ఇంచార్జ్ రాజు, సీనియర్ పిఒ హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

## తొలి దశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి..

### మలిదశ తెలంగాణ ఉద్యమానికి దిక్సూచి బంగారు తెలంగాణ స్ఫూర్తి ప్రదాత ఆచార్య

నిర్మల్ ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): ప్రత్యేక తెలంగాణ సిద్ధాంత కర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాతయైన ప్రొఫెసర్, ఆచార్యకొత్తపల్లి జయశంకర్ సార్ గారి జయంతి వేడుకలు నిర్మల్ పట్టణంలోని జయశంకర్ సార్ సర్కిల్ వద్ద ఘనంగానిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లో బిజెపి సీనియర్ నాయకులు రావుల రాంనాథ్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమానికి పితామహుడిగా ఉన్నారని వారు లేకుంటే తెలంగాణ ఉద్యమమే ఉండేది కాదని అన్నారు. అంతేకాకుండా తెలంగాణ వెనుకబాటుతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పడమే కాకుండా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఎందుకు కావాలో అనే విషయాన్ని కూడా వారు తెలియజేయడం జరిగింది. తెలంగాణ మొదటి పోరాటంలో కూడా తాను ముందుండి నడిపించడమే కాకుండా మరీదశలో కూడా తన యొక్క స్ఫూర్తిని పునికి పుచ్చుకొని అన్ని రాజకీయ నాయకులు ఉద్యోగ సంఘాల వారు ప్రజలు నిరుద్యోగులు, ఉద్యమంలో పాల్గొని తెలంగాణ సాధనలో వారి కృషి ఎంతో ఉందని అన్నారు. అంతేకాకుండా తెలంగాణ వచ్చిన తర్వాత తాను వచ్చిన తెలంగాణను చూడలేకపోయారని తెలంగాణ అభివృద్ధిలో వారి స్ఫూర్తి ఉండి ఉంటే ఎంతో బాగుండేది అని కూడా అన్నారు. కొన్ని పార్టీలు తెలంగాణ ఉద్యమంలో వారిని భుజాలపై మోయడమే కాకుండా వారిని ఎంతో గొప్పగా చెప్పారు కానీ తెలంగాణ వచ్చిన తర్వాత వారి యొక్క స్మృతులను మర్చిపోయి మేమే గొప్పలము అని చెప్పుకునే వారు కూడా ఉన్నారని అలాంటి వారిని జయశంకర్ ఆశయాలకు దూరంగా ఉంచాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మె రాజు బీజేపీ టౌన్ అధ్యక్షులు సుంకరి సాయి బీజేపీ జనరల్ సెక్రటరీ గిల్లీ విజయ్ శ్రావణ్. ఉపాధ్యక్షులు ముప్పిడి రాకేష్ మంచిర్యాల అజయ్ కార్యదర్శి గుండోజు గవాస్కర్ శ్రీరామోజు నరేష్ అల్లం భాస్కర్ ప్రజోత్ రావు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

### పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ ఆగస్టు 06(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి):జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం తెలంగాణ సైద్ధాంతిక కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 90వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. మొదటగా అధికారులతో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ జయంతి వేడుకలలో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆజన్మాంతం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పరితపించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో భాగంగా, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని ఉద్యోగులు, మేధావులు, కళాకారులకు, తెలంగాణ ప్రజానీకానికి తెలియజెప్పి, స్వరాష్ట్ర ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించారని అన్నారు. ఆనాటి కాలంలో తెలంగాణలోని సబ్బండ వర్గాలను ఏకం చేసి తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ముందుండి నడిపించారని అన్నారు. దురదృష్టవశాత్తు స్వరాష్ట్ర సాధనను ఆయన చూడలేకపోయారని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ కలలుగన్న తెలంగాణ రాష్ట్రాన్ని అధికారులు సమిష్టి కృషితో అభివృద్ధి చేసినప్పుడు ఆయనకి ఘనమైన నివాళి అర్పించిన వారమవుతామని అన్నారు. తెలంగాణ జాతి హితం కోసం ఎన్నో రచనలు చేశారని గుర్తు చేశారు. ఇలాంటి మేధావుల జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు. నేటి తరం వారికి ప్రొఫెసర్ జయశంకర్ గొప్పతనాన్ని తెలియజేలాలని తెలిపారు. ఆచార్య జయశంకర్ ఆలోచనలు మనందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు.జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ మాట్లాడుతూ, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఎంతగానో కృషిచేశారని అన్నారు. ఆచార్య జయశంకర్ తెలంగాణ సిద్ధాంత కర్తగా, ఉద్యమకారునిగా, రచయితగా, ఎన్నో ఉన్నత చదువులు చదివిన మేధావిగా సుపరిచితులు అని చెప్పారు. అందరూ స్వరాష్ట్రంలో ప్రో. జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, సిపిఓ జీవరత్నం, బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, ఏవో సూర్యారావు, డీఐఈవో పరుశురాం, మెప్మా పిడి సుభాష్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ గారి జయంతి వేడుకలు నిర్వహించిన జిల్లా పోలీసు అధికారులు



నిర్మల్ ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో పురస్కరించుకుని ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం మరియు డి. పి. ఓ సిబ్బంది జయశంకర్ గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ "ప్రొఫెసర్ జయశంకర్ గారు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం జీవితాంతం పోరాడారు. తెలంగాణ స్వతంత్ర రాష్ట్రంగా ఏర్పడటంలో ఆయన ఉన్నతమైన దార్శనికతను చూపారు. పోలీస్ విభాగం లోనూ ఆయన ఆశయాలను ప్రతిబింబించే విధంగా సేవలు అందించాల్సిన బాధ్యత మనమందరిపై ఉంది," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు రామ్ నిరంజన్ రావు (అడ్మిన్), రామ క్రిష్ణ, రమేష్, శేఖర్,ఏవో యూనస్ అలీ,డి.పి.ఓ.సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి కాలువ ద్వారా నీటిని విడుదల చేయాలని వినతి..

### – చీఫ్ ఇంజనీర్ ను కలిసి విన్నవించిన డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు..



నిర్మల్ ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): శ్రీరామ్ సాగర్ జలాశయం నుండి సరస్వతి కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేయాలని కోరుతూ హైదరాబాద్ లో చీఫ్ ఇంజనీయర్ (ఈఎన్సీ జనరల్) అంజద్ హుస్సేన్ ను నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు గారు బుధవారం వినతి పత్రం అందజేశారు. నిర్మల్ నియోజకవర్గంలోని నిర్మల్ రూరల్, సోన్, లక్ష్మణచందా, మామడ మండలాలకు వరప్రదాయని అయిన సరస్వతి కాలువ ద్వారా ఖరీఫ్ సీజన్ లో నీటిని విడుదల చేసినట్లయితే రైతులు పంటలు సాగు చేసుకుంటారని పేర్కొన్నారు. నీటిని విడుదలతో చెరువులు నిండి సాగుకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. స్పందించిన చీఫ్ ఇంజనీర్ గురువారం నుండి వారబందీ ద్వారా ప్రతిరోజు 800 క్యూసెక్కుల నీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు. రైతుల పక్షాన అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ రైతన్నలు సాగు నీటిని సద్వినియోగం చేసుకొని వ్యవసాయ అధికారులు సూచించిన పంటలు సాగు చేయాలని కోర్నా.

## హైస్కూల్లో పండ్ల మొక్కలను నాటిన లైన్స్ క్లబ్




సత్తుపల్లి ఆర్ సి, ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర): తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా లూర్దు మాత హై స్కూల్ మామిడి , జామ, పూల,మొక్కలు నాటేయటం జరిగింది. తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా లూర్దు మాత హై స్కూల్ మరియు హాస్టల్, నారాయణపురం ఆవరణ నందు మామిడి, జామ, పలు రకాల పూల,మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు,డిస్ట్రిక్ట్ క్యాబినెట్ కోఆర్డినేటర్ కర్నాటి లక్ష్మారెడ్డి, జెడ్ సి బెల్లంకొండ ఆంజ నేయులు, మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్కూలు హాస్టల్ ఆవరణలో పలు రకాల పళ్ళ మొక్కలు పూల మొక్కలు నాటడం జరిగింది పిల్లలందరినీ తలా ఒక మొక్కను జాగ్రత్తగా చూసుకొని పెంచాలని తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో డిసి దగ్గుల రాజశేఖర్ రెడ్డి, మాజీ సెక్రటరీ కటికి వెంకటేశ్వరరావు, మాజీట్రెజరర్ శీలం వెంకటరెడ్డి, స్కూల్ హెచ్ఎం, మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యా యులు, విద్యార్థిని ,విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మెదక్‌లో రైతు మహాధర్నాకు పిలుపు

### రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

### – మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



అందోల్ /సంగారెడ్డి ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ సర్కార్ రైతులకు చేస్తున్న మోసాలపై అసంపూర్తి రుణమాఫీ, కోతల రైతు భరోసాలతోపాటు బోనస్ ఎగవేత, కరెంట్ కోతలు, యూరియా కొరత తదితర అంశాలపై రైతుల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీ సేందుకు గురువారం మెదక్ కలెక్టరేట్ ధర్నా చౌక్ వేదిక గా మహాధర్నాకు జంగ్‌సైరన్‌కు బీఆర్ఎస్ మోగించు నున్నది. అందుకు మెదక్ జిల్లా రైతులకు,పార్టీ శ్రేణులకు, అందోల్ నియోజకవర్గం రైతులకు,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు,సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,సునీత లక్ష్మ రెడ్డి హాజరు కానున్నారు.ప్రతి మండలం నుండి పెద్దఎత్తున రైతులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువనాయకులు పాల్గొనాలని తెలిపారు.

# 20వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

- 30 ఇండ్లు మంజూరు, 20 ప్రొసీడింగ్ ఆర్డర్లు, 10 ప్లింత్ బీముల నిర్మాణం, 5 మంది బేస్మిట్ నిర్మాణం పూర్తి, ఇద్దరు ముగ్గు వేసుకున్నారు, ముగ్గురు ముగ్గు వేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారు
- శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారం
- పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి ప్రత్యేక చొరవ
- వార్డు ఇంచార్జ్, చైర్మన్ మాజీ కౌన్సిలర్ జైదుపల్లి మురళి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 05 ( విజన్ ఆంధ్ర ) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేస్తామని 20వ వార్డు చైర్మన్, మాజీ కౌన్సిలర్ జైదుపల్లి మురళి అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలతో సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలో గల రాజీవ్ గృహకల్ప, అనంతగిరిపల్లి కాలనీలకు చెందిన 20వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. మంగళవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల 20వ వార్డుకు చెందిన రాజీవ్ గృహకల్ప, అనంతగిరిపల్లి గ్రామంలో 30 ఇండ్లు మంజూరు అయ్యాయని అన్నారు. ఇందిర ఇండ్ల కమిటీ సభ్యులు పసుపుల ప్రవీణ్ సతీష్ చారి ఏలియా కవిత భర్త నరసింహులు భాగ్యశ్రీ భర్త గణేష్ రెడ్డి. 2024 సంవత్సరానికి సంబంధించి 30 ఇండ్లు మంజూరు అయ్యాయని ఆయన అన్నారు. 2025 సంవత్సరానికి సంబంధించి ఇంకా 30 ఇండ్లు మంజూరు కానున్నాయని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ముఖ్య ఉద్దేశం బడుగు బలహీన వర్గాలకు ఖాళీ స్థలము ఉంటే ఇల్లు కట్టించి ఇచ్చే బాధ్యత నాది అని జైదుపల్లి మురళి అన్నారు. ఖాళీ స్థలము లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పించేందుకు కృషి చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతగిరిపల్లి గ్రామంలో పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు ఇప్పించే పూర్తి బాధ్యత నేనే తీసుకుంటానని జైదుపల్లి మురళి అన్నారు. పడమటి నర్సమ్మ ఎం శ్వేత భర్త ఆనంద్ లబ్ధిదారులు ముగ్గు వేసుకొని పునాది పనులు కొనసాగిస్తున్నారని ఆయన చెప్పారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టే లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు సబ్సిడీ రూపంలో వస్తుందని తెలిపారు.

బేస్మిట్ పై ప్లింత్ బీములు నిర్మాణం పూర్తి అయిన తర్వాత ఒక లక్ష లెంటల్ లెవెల్ గోడలు నిర్మాణం పూర్తయిన తర్వాత ఒక లక్ష స్లాబ్ నిర్మాణం పూర్తయిన తర్వాత రెండు లక్షలు ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మిగిలిన ఒక లక్ష రూపాయలతో పాటు మొత్తం ఐదు లక్షల రూపాయలు లబ్ధిదారుని బ్యాంకు అకౌంట్ లో జమ అవుతాయని ఆయన వివరించారు. ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గానికి ఐదు లక్షల రూపాయలతో పాటు అదనంగా మరొక లక్ష రూపాయలు వస్తాయని ఆయన వెల్లడించారు. ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గానికి సంబంధించిన కులం సర్టిఫికెట్ సంబంధిత అధికారులకు అందజేయవలసి ఉందని ఆయన తెలిపారు. వార్డుకు సంబంధించిన నాయకులు భీమ్ రెడ్డి సుబ్రహ్మణ్యం కేశవులు నర్సింలు తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ ఎలక్షన్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయాలి

**- మానుకోట బిజెపి పట్టణ కమిటీ**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 06(విజన్ ఆంధ్ర): మానుకోట పట్టణ కమిటీ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం హనుమతుని గడ్డ లో ఇంటింటికి మహా సంపర్కభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఏమేమి కార్యక్రమాలు చేస్తుందో ప్రజలకు వివరించి రాబోయే మున్సిపల్ ఎలక్షన్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయాలని అధిక స్థానాలు గెలవాలని కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వెన్నమల్ల అజయ్ కుమార్, మాజీ పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి ధరావత్ రవికుమార్, మరో పట్టణ ప్రధాన కార్యదర్శి నరేష్ నాయక్, పట్టణ ఉపాధ్యక్షులు రవి యాదవ్, పట్టణ కార్యదర్శి శ్యామ్, పట్టణ కార్యదర్శి రిషి, సీనియర్ నాయకురాలు రాధా పటేల్, గాడి పెల్లి శ్యామ్, హతి రామ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక పార్కులకు ఆర్థిక సహాయం అందించండి

**కేంద్ర మంత్రి జితేంద్ర మాంజిని కలిసి విజ్ఞప్తి చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**



ఖమ్మం బ్యూరో, ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర ): తెలంగాణ రాష్ట్రం లో (మైక్రో, చిన్న మరియు మధ్యతరః పరిశ్రమల)రంగ అభివృద్ధిలో మరో అడుగు ముందుకు వేస్తోంది, రాష్ట్రంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు రెండు కొత్త MSME పార్కులను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందనీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కేంద్ర MSME మంత్రి జితన్ రామ్ మాంజీ కి వివరించారు. బుధవారం ఉదయం ఢిల్లీలో కేంద్ర మంత్రిని డిప్యూటీ సీఎం తో పాటు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ మల్లు రవి,కలిసి విజ్ఞప్తి చేసి లేఖను అందించారు. MSME రంగం సమగ్ర ఆర్థిక ప్రగతికి కీలక క్షేత్రంగా మారుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున, ఖమ్మం జిల్లా మధిర మండలంలోని యెండపల్లి, ఎర్రుపాలెం మండలంలోని రె మిడిచర్ల గ్రామాల్లో MSME పార్కులను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించాం, వరుసగా 85 ఎకరాలు మరియు 60 ఎకరాల్లో ఈ పార్కులు అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు డిప్యూటీ సీఎం కేంద్ర మంత్రికివివరించారు. జాతీయ రహదారి 65 (హైదరాబాద్-విజయవాడ కారిడార్)కు సమీపంలో ఉండటంతో, వీటి భౌగోలిక స్థానం వ్యూహాత్మకంగా ఉంది. సమీప పట్టణాలు, రైల్వే నెట్వర్క్లు, పోర్టులతో అనుసంధానం ఉందనీ తెలిపారు. ఈ పార్కుల అభివృద్ధి ద్వారా ఆ ప్రాంత యువతకు, ముఖ్యంగా ఎస్సీ వర్గాలకు చెందిన యువతకు పారిశ్రామిక అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. ఈ పార్కులు వివిధ తయారీ రంగాలకు అనుకూలంగా అభివృద్ధి చేయబడి, కనీసం 5,000 ప్రత్యక్ష మరియు 15,000 పరోక్ష ఉపాధి అవకాశాలు కల్పించగలవనే అంచనాలతో ఏర్పాటు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం కేంద్ర మంత్రికి వివరించారు.పథకం కింద ఈ పార్కుల అభివృద్ధికి ఆర్థిక సహాయానికి ప్రాజెక్ట్ ప్రతిపాదనలు పంపించేందుకు ముందస్తు అనుమతి ఇవ్వాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం లేఖల కోరింది. తెలంగాణలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక పార్క్- రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదన పథకం కింద కేంద్ర నుంచి ఆర్థిక సహాయం ఆశిస్తున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కేంద్ర మంత్రికి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం MSME రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రతిష్టాత్మక ప్రణాళికను రూపొందించింది. రాష్ట్రంలోని ప్రతి ఒక్క అసెంబ్లీ నియోజకవర్గంలో (మొత్తం119)చిన్నస్థాయి ఫ్లాటెడ్ ఫ్యాక్టరీలతో కూడిన పార్క్ను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుందనీ, ఈ పార్కులు, చిన్న స్థాయి పారిశ్రామిక సంస్థలు తమ వ్యాపారాలను ప్రారంభించి, నడిపించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ అనుకూలమైన పారిశ్రామిక వాతావరణాన్ని అందించనున్నాయి అని కేంద్రమంత్రికి తెలిపారు. ఈ పార్కుల్లో హాస్టళ్లు, కిచెన టాయిలెట్లు, టెస్టింగ్ సెంటర్లు, ఇతర సాధారణ వసతులు ఉంటాయి. వ్యాపార అభివృద్ధి, ఉత్పత్తి ఆవిష్కరణ, మార్కెట్ వ్యూహం వంటి సేవలు అందుబాటులో ఉంటాయి. మహిళా ప్రాధాన్యత గల సంస్థలకు ప్రోత్సాహంగా స్త్రీనిధి పథకం ద్వారా రుణాల మద్దతు కూడా ఇవ్వనున్నామని కేంద్రమంత్రికి వివరించారు. దీని ద్వారా మహిళల ఆధ్వర్యంలోని సంస్థలు బలోపేతం కావడంతోపాటు, జీవనోపాధి అవకాశాలు విస్తరించనున్నాయి. ప్రస్తుతం పథకం కింద తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే 25 ప్రాజెక్టులను కేంద్ర MSME మంత్రిత్వశాఖ సహకారంతో అమలు చేస్తోంది. వీటిలో ఇండస్ట్రియల్ పార్కులు, ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సులు, కామన్ ఫెసిలిటీ సెంటర్లు ఉన్నాయి. ఇవి రాష్ట్రంలో వ్యవస్థను బలంగా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.ఈ క్రమంలో, తెలంగాణ రాష్ట్రం కేంద్ర MSME మంత్రిత్వ శాఖ మద్దతుతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రత్యేకంగా MSME పార్కులను నెలకొల్పడానికి సంబంధిత పథకాల ద్వారా ఆర్థిక సహాయం కోరుతోంది. ఈ ప్రయోజనాత్మక కార్యక్రమాల ద్వారా భారత దేశం లక్ష్యంగా పెట్టుకున్న 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా తెలంగాణ రాష్ట్రం కీలక భాగస్వామిగా నిలుస్తుందనే నమ్మకాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కేంద్ర మంత్రి ఎదుట వ్యక్తం చేశారు.

## తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ గారి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అభిమానులు పూలమాల సమర్పించి నివాళులర్పించారు



నల్గొండ జిల్లా ప్రజాప్రతినిధి ఆగస్ట్ 6(విజన్ ఆంధ్ర):ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సిద్ధి కొరకు తొలి మలిదశ ఉద్యమాలలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించి తెలంగాణ సిద్ధాంతకర్తగా ఉద్యమంలో కేసీఆర్ కు వెన్నుదన్నుగా నిలిచి తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు విశేష కృషి చేసిన మహనీయుడని అన్నారు.బుధవారం మళ్ళీ తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ కబంధహస్తాల్లో నలిగిపోతున్నదని ఏ ఆశయాలతో తెలంగాణ రాష్ట్రం సాధించామొ ఆ ఆశయాలకు తూట్లు పొడుస్తున్నదని కాబట్టి మహనీయులు ఏ రాష్ట్ర సాధన కొరకు.. తమ ప్రాణాలను ఫణంగా పెట్టి స్వరాష్ట్ర సిద్ది కొరకు పోరాడాలో నేడు మళ్లీ వాటి రక్షణ కొరకు కూడా పోరాడవలసిన పరిస్థితి ఉన్నదని., నేడు ప్రొఫెసర్ జయశంకర్ గారి ఆశయాలను, ముందుకు తీసుకపోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో.. జేఏసీ అధ్యక్షులు జి వెంకటేశ్వర్లు, నల్లగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, చీర పంకజ్ యాదవ్, నల్గొండ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ఎస్కే కరీం పాషా,మాజీ కౌన్సిలర్లు, మారగోని గణేష్, రావుల శ్రీనివాసరెడ్డి కొండూరి సత్యనారాయణ, సీనియర్ నాయకులు...కంచనపల్లి రవీందర్రావు, సింగం రామ్మోహన్ లొడంగి గోవర్ధన్, కనగల్ మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని యాదయ్య, కందుల లక్ష్మయ్య,బడుపుల శంకర్ , వనపర్తి నాగేశ్వరరావు, విద్యార్థి నాయకుడు బొమ్మరబోయి నాగార్జున, దండంపల్లి సత్తన్న, సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి,కంకణాల వెంకటరెడ్డి, కోట్ల జయపాల్ రెడ్డి,గణేష్, ఖతర్నాక్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ ఆశయాలను కొనసాగించాలి

**కరీంనగర్ జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, అడిషనల్ కలెక్టర్**



ఉమ్మడి కరీంనగర్ బ్యూరో ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర): తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్, అడిషనల్ కలెక్టర్ పేర్కొన్నారు. కరీంనగర్ నగరంలోని మదీనా కాంప్లెక్స్ లో గల ఆచార్య కొత్తపల్లి జయశంకర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఆచార్య జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు లక్ష్మీ కిరణ్ (రెవిన్యూ), అశ్విని తానాజీ వాకాడే (స్థానిక సంస్థలు), నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్ఓ వెంకటేశ్వర్లు, డీఇఓ చైతన్య జైనీ ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## మానుకోటలో ఘనంగా ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 06(విజన్ ఆంధ్ర):మహబూబాబాద్ పట్టణంలోని ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా వారికి బుధవారం ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక బస్టాండ్ కూడలిలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా వారికి కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ టి. రాజేశ్వరరావు హాజరై పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ఎన్ వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి తన భావజాల వ్యాప్తి ద్వారా రాష్ట్రంలోని అనేక ప్రాంతాలను సందర్శించి సభలు, సమావేశాలు నిర్వహించి తెలంగాణ యువకులలో తన భావజాల వ్యాప్తి ద్వారా స్వరాష్ట్ర ఆకాంక్షను పెంచటంలో ఎనలేని కృషి చేశారని, జయశంకర్ స్వరాష్ట్ర సాధనే శ్వాసగా జీవించి, ఎన్నో పుస్తకాలు రచించి, చివరికి స్వరాష్ట్రం నెరవేరే క్రమం కనుచూపు మేరలో ఉండగా తన జీవితాన్ని ముగించారని అన్నారు, వారి ఆశయ సాధనకు ప్రతి తెలంగాణ పౌరుడు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ డోలి సత్యనారాయణ మాట్లాడుతూ... ప్రొఫెసర్ జయశంకర్ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలతో పాటు మహబూబాబాద్ ప్రాంతాన్ని కూడా అనేకసార్లు సందర్శించిన క్రమంలో మాలాంటి తెలంగాణ ఉద్యమకారులకు వారితో సాన్నిహిత్యం ఉన్నదని , వారు చాలా నిడారంబర జీవితాన్ని అలవర్చుకొని తెలంగాణ రాష్ట్రం సిద్ధించే వరకు విశ్రమించని గొప్ప మేధావి అని అన్నారు... ఇంకనూ ఈ కార్యక్రమంలో సలహాదారులు ఎన్ వెంకట్ రెడ్డి, అధ్యక్షులు డాక్టర్ డోలి సత్యనారాయణ, మైస నాగయ్య, ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య ,కోశాధికారి విష్ణువర్ధన్ ,ముఖ్య సలహాదారులు మైస శ్రీనివాసులు, పెద్ద వెంకన్న, గోనే శ్యామ్ రావు, కోట సుధాకర్, బి శ్రీనివాస్ రెడ్డి, నరసింహారావు, మధుసూదన్ రెడ్డి ,మద్దెర్ల రాజన్న, డోలి జగదీష్, జి వెంకటేశ్వర్లు, బూర్ల ప్రభాకర్, రామకృష్ణారావు, తోలెం వెంకటేశ్వర్లు, నేతుల వెంకన్న, శ్రీహరి, దామోదర్, దేవేందర్ రెడ్డి, విద్యాసాగర్, రఫిక్, సంద వెంకన్న, బి. శ్రీనివాస్, మోహన్, పగడయ్య, రమేష్, సాగర్ మరియు టిపిటి ఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్, స్టేట్ కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్, రామ లింగారెడ్డి, అంజన్న, చీకటి ఉపేందర్, మంగీలాల్, జయరాజ్, బద్రు, ఎస్ విద్యాసాగర్, సదయ్య కూడా పాల్గొని నివాళులర్పించారు.

## వృత్తి విద్యా కళాశాల భవన మరమ్మతులకు నిధులు మంజూరు

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి జిల్లా ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) పట్టణంలోని వృత్తి విద్యా కళాశాఖ భవన మరమ్మతులకు రూ. 20 లక్షలు మంజూరు చేయడం జరిగింది. ఇందులో కలెక్టరేట్ నుండి రూ. 10 లక్షలు మరో పది లక్షలు ఇంటర్మీడియట్ బోర్డు నుండి మంజూరు అయ్యాయి. మరమ్మతు పనులు దగ్గరుండి పకడ్బందీగా చేయించుకోవాలని, విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ పట్టణంలోని వృత్తి విద్యా కళాశాలను సందర్శించారు. తరగతి గదులు పరిసరాలు పరిశీలించిన కలెక్టర్ కళాశాలకు అవసరమైన మరమ్మతులు దగ్గరుండి చేయించుకోవాలని ప్రిన్సిపాల్ ను సూచించారు. మరుగుదొడ్లు నిర్మించుకోవడం తో పాటు పరిసరాలకు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థుల నమోదును అడిగి తెలుసున్నారు. మొదటి సంవత్సరం 544 విద్యార్థులు ఉండగా ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 350 మంది చదువుకుంటున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ వినోద్ కుమార్ రెడ్డి, లెక్చరర్లు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## మాకు న్యాయమైన పరిహారం ఇవ్వండి పనులు ప్రారంభించుకోండి

**అంత వరకు సర్వేలు, పనులు చేయొద్దని అధికారులను వెనక్కి పంపిన భూనిర్వాసితులు.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 06,(విజన్ ఆంధ్ర): దామరగిద్ద మండలం మల్ రెడ్డి పల్లి గ్రామ శివారులో నారాయణపేట కోడంగల్ ఎత్తిపోతల పథకం భాగంగా బుధవారం అధికారులు సర్వేకు దిగగా భూ నిర్వాసితులకు న్యాయం చేసేదాకా సర్వే చేయొద్దని అడ్డుకోవడం జరిగింది. దీంతో రెవెన్యూ,పోలీస్ అధికారులు వెనుదిరిగారు . మధ్యాహ్నం రెండున్నర గంటలకు దామరగిద్ద మండల కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నాం అని ఆర్డిఓ రామచంద్రనాయక్,డి.ఎస్.పి లింగయ్య తెలిపారు. భూనిర్వస్థల సంఘం గౌరవ అధ్యక్షులు జి వెంకట్రామిరెడ్డి సలహాదారులు గోపాల్ పాల్గొని మాట్లాడారు. భూ నిర్వాసితులకు న్యాయం చేసే వరకు పనులు ప్రారంభించవద్దని అధికారులకు తెలియజేశారు . మార్కెట్ ధరకనుగుణంగా భూనిర్వశితులకు ఎకరముకు 50 లక్షలు రూపాయలు చొప్పున పరిహారము ఇవ్వాలని కోరారు. అధికారులు సర్వే దిగుతున్నారు అని రైతులకు భూనిర్వస్తులకు తెలియగానే మల్ రెడ్డి పల్లి,కానుకుర్తి గడిమున్కన్ పల్లి భూ నిర్వాసితులు పెద్ద ఎత్తున మల్రెడ్డిపల్లి చెరువు దగ్గరికి చేరుకున్నారు మాకు న్యాయం చేసే వరకు సర్వే చేసేది లేదని రైతులు అడ్డంగా కూర్చున్నారు.రైతుసంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్,సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రాం, కానుకుర్తి భీంరెడ్డి తాడితరులతో పాటు 150 భూనిర్వసితులు ఉన్నారు.

## పాఠశాలల్లో నైపుణ్యాభివృద్ధి పై దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**





నిర్మల్ ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందేలా బోధన కొనసాగించాలన్నారు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.బుధవారం నిర్మల్ గ్రామీణ మండలంలోని రత్నాపూర్ కాండ్లి గ్రామ ప్రభుత్వ జడ్పీ హై స్కూల్ను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతులను పరిశీలించి, విద్యార్థుల హాజరుతోపాటు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల సరఫరాపై ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, వారికి పాఠాలు చదివించడంతో పాటు లెక్కలు చేయించారు. పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి బోర్డు పరీక్షల్లో ఉత్తమ ఫలితాల కోసం ఇప్పటినుంచే పకడ్బందీగా సన్నద్ధమవాలని సూచించారు. విద్యార్థులు రూపొందించిన భారతదేశ భౌగోళిక పటాన్ని పరిశీలించి మెచ్చుకున్న కలెక్టర్, ప్రతి పాఠశాలలో ఇలాంటి పటాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు.నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని ప్రతిరోజూ అందించాలన్నారు. వంటకు కట్టెల పొయ్యి బదులుగా ఎల్పీజీ వాడాలని సూచించారు. వంటగది, డైనింగ్ హాల్, నిల్వ గదులు పరిశుభ్రంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆరవ తరగతి విద్యార్థిని అక్షయ కలెక్టర్ ఫోటో ఆధారంగా గీసిన బొమ్మను అందించగా, కలెక్టర్ విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి నీరు పోసిన కలెక్టర్, వాటి సంరక్షణలో విద్యార్థుల భాగస్వామ్యం కీలకమన్నారు. కిచెన్ గార్డెన్లో విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి కూరగాయల విత్తనాలను నాటారు. అక్కడ పండే కూరగాయలను మధ్యాహ్న భోజనంలో వినియోగించాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు, తహసిల్దార్ సంతోష్, ఎంపీడీవో గజానన్, ఎంఈఓ వెంకటేశ్వర్లు, అధికారులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ తల్లికి బోనాలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 06(విజన్ ఆంధ్ర): మహబూబాబాద్ పట్టణంలోనే స్థానిక హనుమంతు నగర్ కాలనీలో బోనాల పండగ అంగరంగ వైభవంగా జరిగింది. శ్రావణమాసం బుధవారం బుధవారం కావడంతో బోనాల పండుగకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని బ్యాండ్ మేళాలతో ముత్యాలమ్మ తల్లికి చాలా ఇష్టమైన చీరే సారె, చిన్నపిల్లలుతో కల్లు కావడి వచ్చి, వెండి కళ్ళను తీసుకోవచ్చు ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. పిల్లా పాపా, పాడి పశువులు చల్లగా చూడాలన తల్లిని భక్తులు వేడుకున్నారు.

# గ్రామ కార్యదర్శులు సస్పెన్షన్ పై విజన్ ఆంధ్ర ప్రత్యేక కథనం

## సర్పంచులు లేక గ్రామాల్లో పెరిగిన నిర్లక్ష్యం?
## ఫేక్ అటెండెన్స్ పై నిర్మల్లో ఉక్కుపాదం.....
## ఐదుగురు కార్యదర్శుల సస్పెన్షన్, 83 మందికి షోకాజ్ నోటీసులు

నిర్మల్, ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): నిర్మల్ జిల్లాలో 18 మండలాలలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు చేసిన ఫేక్ అటెండెన్స్ అక్రమాలపై పంచాయతీ రాజ్ శాఖ తీవ్ర చర్యలు చేపట్టింది. ఈ వ్యవహారంలో ఐదుగురు కార్యదర్శులను నస్పెండ్ చేయగా, 83 మందికి షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. అంతేకాకుండా, ఈ అక్రమాలను పర్యవేక్షించడంలో విఫలమైనందుకు ఎనిమిది మంది మండల పరిషత్ అధికారులకు (ఎంపీటీసిలకు మెమోలు ఇచ్చారు. ఈ చర్యలు తెలంగాణలో ప్రభుత్వ పాలనలో జవాబుదారీతనం, పారదర్శకతను పెంచేందుకు ప్రభుత్వం ఎంత విబద్ధతతో ఉందో స్పష్టం చేస్తున్నాయి. ఇంత జరుగుతున్న జిల్లా అధికారులు కూడా నిర్లక్ష్యంగా ఉన్నారని పలువురు అధికారులపై ప్రజలు మండిపడుతున్నారు. తనిఖీల పేరుతో జిల్లాలో పర్యటిస్తున్న జిల్లా పంచాయతీ అదికారుల నిర్లక్ష్యమే కారణమని పలువురు అంటున్నారు. ఇంత నిర్లక్ష్యం జరుగుతున్న ఎందుకు చర్యలు చేపట్ట లేకపోయారో వివారణ ఇవ్వాల్సింది కూడా (డిపిఓ) జిల్లా పంచాయతీ అధికారి పై ఉంటుందని పలువురు ప్రశ్నస్తున్నారు.

డీఎస్ఆర్ యాప్, ఫేసియల్ రెజ్మొషన్ అడిట్తో వెలుగులోకి అక్రమాలు

తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ ప్రవేశపెట్టిన డైలీ సాలిటేషన్ రిపోర్ట్ (డి. ఎస్ ఆర్ )యాప్ ద్వారా ప్రతిరోజూ ఉదయం 7 గంటలకు జియో-ట్యాగ్ చేయబడిన ఫోటోలతో కార్యదర్శులు తమ హాజరు నమోదు చేయాలి. ఈ యాప్ ద్వారా గ్రామాల్లో పారిశుధ్య పనుల పర్యవేక్షణ, సిబ్బంది హాజరును సారదర్శకంగా నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. కానీ, కొందరు కార్యదర్శులు ఈ నిబంధనలను ఉల్లంఘించి, నకిలీ ఫోటోలను అప్లోడ్ చేశారు. ఫేసియల్ రికగ్నిషన్ అడిట్ ద్వారా ఈ అక్రమాలు బయటవడ్డాయి .ఆడిట్లో, కార్యదర్శులు తమ ఫోటోలకు బదులుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డాక్టర్ బీఆర్ అంబేర్కర్ ఫోటోలు, ఖాళీ కుర్చీలు, షర్ట్ లేస్ సెల్ఫీ వంటివి అప్లోడ్ చేసినట్లు తేలింది. ఇది వారి నిర్లక్ష్యాని బాధ్యతారాహిత్యాన్ని స్పష్టం చేస్తోంది. పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ సృజన ఆదేశాల మేరకు, నిర్మల్ జిల్లా కలెక్టర్ ఈ చర్యలు తీసుకున్నారు. ఈ అక్రమాలకు పాల్పడిన వారిపై భారతీయ న్యాయ సంహిత కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా, మోసం, సైబర్ నేరాలకు సంబంధించిన చట్టాల కింద కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు. సర్పంచుల పదవీకాలం ముగియడంతో గ్రామాలకు ప్రత్యేక అధికారులుగా వ్యవహరిస్తున్న కార్యదర్శులో అలాంటి చర్యలకు పాల్పడటం గ్రామస్తులలో అవేదనను కలిగించింది. అభివృద్ధి పనులు మందగించాయని వాపోతున్న గ్రామస్తులు, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

సస్పెండైన కార్యదర్శుల వివరాలు.

నిర్మల్ జిల్లాలోని అయ్యా మండలాలలో సస్పెండ్ అయిన ఐదుగురు పంచాయతీ కార్యదర్శులు వివిధ మండలాలకు చెందినవారు- లక్ష్మణ చందా మండలం- 1, సోన్ మండలం- 2, కడెం మండలం - 1 నిర్మల్ మండలం - 1. ఈ చర్యలు భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలను నిరోధించగలవని అధికారులు బావిస్తున్నారు. అయితే, సర్పంచులు లేని గ్రామాల్లో పర్యవేక్షణ లోపాన్ని ఇది స్పష్టంగా చూపుతోంది. గ్రామాల్లో పాలనను మెరుగుపరచడానికి ప్రభుత్వం మరిన్ని పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఈ ఘటన నిరూపిస్తోంది.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



మహబూబ్ నగర్ (విజన్ ఆంధ్ర) : తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య ప్రొఫెసర్ కొత్త పల్లి జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం లో ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించుకుంటూ, తెలంగాణ భావజాల వ్యాప్తికి జయశంకర్ తన జీవితాన్ని ధారపోశారని ఆయన సేవలను కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర సాధనకు జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో కలెక్టరేట్ కార్యాల యంలో ఆయన చిత్ర పటానికి వివిధ శాఖల అధికారులు,ఉద్యోగులు పూల.మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వెటర్నరీ అధికారి డా.మధు సూదన్ గౌడ్,డి.పి.అర్. ఓ శ్రీనివాస్,జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి అధికారిణి ఇందిర, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఇస్రా నాయక్,కలెక్టరేట్ ఏ. ఓ.సువర్ణ రాజ్,టి.ఎన్.జి. ఓ అధ్యక్షులు రాజీవ్ రెడ్డి తదితరులు ఉన్నారు

## గోపాల్పేట, ఎదుల తహసీల్దార్ కార్యాలయాల్లో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



వనపర్తి జిల్లా ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): భూ భారతి దరఖాస్తుల పరిష్కారం, రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. కీమ్య నాయక్ ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ గోపాల్పేట, ఎదుల మండలాల తహసీల్దార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూభారతి ఫైళ్లను, రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. తిరస్కరించిన దరఖాస్తులను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. రికార్డు రూమ్ను సందర్శించిన అదనపు కలెక్టర్ రికార్డుల నిర్వహణ, భద్రపరచడం సక్రమంగా నిర్వహించాలని తహసీల్దార్కి సూచించారు. ముందు గోపాల్పేట పర్యటన అనంతరం ఎదుల తహసీల్దార్ కార్యాలయానికి తనిఖీ చేశారు. సిబ్బందితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న భూభారతి దరఖాస్తులను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. గోపాల్ పేట తహశీల్దార్ పాండు నాయక్, ఎదుల తహసీల్దార్ మల్లికార్జున్, డి.టి తిలక్ తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించిన కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): నిర్మల్ గ్రామీణ మండలంలోని రత్నాపూర్ కాండ్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటి నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. దశలవారీగా పనులు పూర్తయిన వెంటనే ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందన్నారు. ఇంటి నిర్మాణాన్ని వేగంగా, నాణ్యంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇండ్ల వివరాలను కలెక్టర్ సమీక్షించారు. ఇసుక సహా ఇతర నిర్మాణ ముడి సరుకుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంతోష్, ఎంపీడీవో గజానన్, ఏఈ, అధికారులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నాలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ



నిజామాబాద్ ఆగస్టు 04:( విజన్ ఆంధ్ర ): దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో రాష్ట్ర ప్రభుత్వ కళాధారులు షబ్బీర్ అలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ,రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం ,కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేసి అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ కు పంపించి,బిజెపి మోసాన్ని దేశానికి తెలియజేసేందుకు బిసి రిజర్వేషన్ను అమలు చేసేందుకు ఏర్పాటు చేసిన ధర్నాలో పాల్గొని ప్రసంగించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఈ బీసీ రిజర్వేషన్ అనేది మతాలకు అనుగుణంగా కాకుండా మైనార్టీలో వెనుకబడిన వారికి మాత్రమే వర్తింప చేసే విధంగా ఉందని, తెలిపారు అదేవిధంగా బీసీ రిజర్వేషన్ కు పోరాడుతున్న నాయకులకు ప్రత్యేకంగా రాహుల్ గాంధీ గారికి మల్లికార్జున కార్గే కి రేవంత్ రెడ్డి మహేష్ కుమార్ గౌడ్ గారికి ధన్యవాదాలు తెలిపారు

## పాడి పశువులతో పేద కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తంగళ్ళపల్లి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహించిన పశువుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



విజన్ఆంధ్ర రాజన్న సిరిసిల్ల (ఆర్ సి),ఆగస్టు-06: బుధవారం రోజున తంగళ్ళపల్లి మండలంలో పంపిణీ చేస్తున్న పాడిపశువులను వినియోగించుకొని పేద కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.బుధవారం తంగళ్ళపల్లి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహించిన పశువుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ , కేకే మహేందర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ప్రస్తుతం పంపిణీ చేసే పశువులకు డెలీవరి తర్వాత 12 నుంచి 15 లీటర్ల పాలు అందిస్తాయని, ఎస్సీ లబ్ధిదారులకు నేడు 2 పశువులను సబ్సిడీపై అందిస్తున్నామని, వీటిని వినియోగించుకుంటూ ఆర్థికంగా ప్రజలు ఎదగాలని, 2 పశువులను క్రమం పద్ధతిలో 10 పశువుల స్థాయికి పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు.పశువులకు సంబంధించి డైట్ చార్ట్ తెలుగు లో తయారు చేసి లబ్ధిదారులకు అందించాలని కలెక్టర్ జిల్లా వెటర్నరీ అధికారిని ఆదేశించారు. నేడు 14 మంది లబ్ధిదారులకు ఇక్కరికి 2 చొప్పున 28 పశువులు పంపిణీ చేస్తున్నామని భవిష్యత్తులో ప్రతి మండల స్థాయిలో



ఎటువంటి కార్యక్రమంలో నిర్వహిస్తామని తెలిపారు. హర్యానా నుంచి వచ్చిన ప్రజలు స్థానికంగా అలవాటు పడడానికి వారం రోజులు మేం పడుతుందని అన్నారు.సబ్సిడీతో పంపిణీ చేసిన భక్తులను బయట అమ్మడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. ప్రతి పశువుకు భీమ సౌకర్యం కూడా కల్పించామని అన్నారు. పశువుల ద్వారా ప్రతిరోజు 2000 రూపాయల ఆదాయం లభిస్తుందని అన్నారు. హర్యానా పశువులను తీసుకుని రావడంతో కృషి చేసిన వెటర్నరీ అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు.కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, వర్షా కాలంలో పచ్చి గడ్డి బాగా దొరుకుతుందని , వీటిని వినియోగించుకుని పశువులకు మంచి ఆహారం అందించాలని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరు చేసిన పేద కుటుంబాలకు పశువులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేదలకు స్కీం పేరుతో స్కాం లకు పాల్పడ్డారని తెలిపారు ప్రభుత్వ పథకం ద్వారా అందించే బర్రెలకు ఆరోగ్యపరంగా, బీమా, వైద్య సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వ డైరీలకు లబ్ధిదారులు పాలు పోయాలని ఆయన సూచించారు సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి మాట్లాడుతూ, పేద కుటుంబాలు ఆర్థికంగా వృద్ధి చెందాలని లక్ష్యంతో పశువులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. పశువులను జాగ్రత్తగా చూసుకోవాలని,లేగ దూడలకు పాలు కొంత వదిలి మిగిలినవి పిండుకోవాలని ,లేగ దూడల పోషక లోపాలు రాకుండా చూసుకుంటే మంచి జరుగుతుందని అన్నారు. పశువులకు అందించే గడ్డి ఆహారంలో ఎటువంటి కెమికల్ వాడవద్దని, సిరిసిల్లలో పాలు అమ్ముకోవాడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, లబ్ధిదారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో తగినంత ఎరువు నిల్వలు ఉన్నాయి

- కృత్రిమ కొరతలు సృష్టిస్తే కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): వనపర్తి జిల్లాలో ఖరీఫ్ పంటకు అవసరమైన ఎరువు నిల్వలు ఉన్నాయనీ ఎవరైనా ఉద్దేశ్యపూర్వకంగా కృత్రిమ కొరతలు సృష్టిస్తే బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. బుధవారం వనపర్తి మున్సిపాలిటీలోని కిసాన్ మిత్ర ఫర్టిలైజర్ షాపును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల బయట రాసిపెట్టిన ఎరువు నిలువలను, షాపు, గోదాములో ఉన్న నిలువలను పరిశీలించారు. యూరియా నిలువలు, డి. ఎ.పి నిలువలు ఆన్లైన్ లో నిక్షిప్తం ఉన్న నిల్వలతో సరిపోల్చి చూసారు. ప్రతి ఎరువుల దుకాణం షాపు ముందు ఎరువుల నిల్వ, ధరల సూచిక బోర్డు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు గౌడ్ ను సూచించారు. జిల్లాలో రైతులకు సరిపడా యూరియా, ఇతర ఎరువులు ఉన్నాయని, ఎవరైనా డీలర్లు కృత్రిమ కొరతలు సృష్టిస్తే చర్యలు ఉంటాయని చెప్పారు. మండల వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేయాలని, ధరలను పర్యవేక్షించాలని కలెక్టర్ వ్యవసాయధికారికి సూచించారు. అన్ని ఎరువుల దుకాణాల బయట నిలువ, ధరల సూచిక బోర్డు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిఎపి, యూరియా, జిప్సం, ఫాస్పరస్ వంటి ఎరువుల వివరాలు సూచిక బోర్డుపై ఉండాలని చెప్పారు.

## తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



ఖమ్మం, ఆగస్టు -6 ( విజన్ ఆంధ్ర ): తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బుధవారం ఆచార్య కొత్తపల్లి జయ శంకర్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ జీవిత చరిత్రకు సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా అధికారులు స్మరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూలి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని రాష్ట్ర పండుగ లాగా నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, తెలంగాణ ఉద్యమానికి మార్గ దర్శకంగా, వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని, స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, వారి ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఓ ఏ. శ్రీనివాస్, జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, జిల్లా ఉపాధికల్పన అధికారిణి ఎన్. మాధవి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. కె. శ్రీనివాసరావు, సబ్ ట్రెజరీ అధికారి వేలాద్రి, వివిధ కార్యాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజన కార్మికులకు 10000వేల వేతనాలు ఇవ్వాలి.....




నిర్మల్ ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): ఈరోజు నిర్మల్ జిల్లాలోని rdo చౌరస్తా వద్ద రాస్తా రోకో చేపట్టడం జరిగింది ఏఐటీయూసీజిల్లా అధ్యక్షులు భూక్యా రమేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు రేపు జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర పిలుపులో భాగంగా నిరసన ధర్నా రాస్తారోకో చేపట్టడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో మధ్యాహ్న భోజన కార్మికులకు నెలసరి వేతనం 10000 ఇస్తామన్న మాట నిలబెట్టుకోవాలని పెండింగ్ కోడిగుడ్ల బిల్లులు పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని డీఈఓ నిర్లక్ష్య ధోరణి వల్లే కార్మికుల అకౌంట్లో డబ్బులు జమ కాకపోవడం సిగ్గుగా భావిస్తున్నాము వెంటనే పెండింగ్ బిల్లులు పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పాఠశాలలో ఉపాధ్యాయులు రెండు కూరలు వండాలని కోడిగుడ్లు మూడుసార్లు పెట్టాలని రకరకాలుగా భయభ్రాంతులకు గురి చేస్తూ ఉపాధ్యాయులు లక్షల్లో వేతనాలు ఉన్న ఫ్రీ భోజనానికి అలవాటు పడి కార్మికుల మీద ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారు వండుతున్న భోజనం తింటూ వారి మీదనే కక్ష కడుతున్నారు ఇది చాలా దారుణం కలెక్టర్ గారు స్పందించి సమస్యను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వమే కోడిగుడ్లు సిలిండర్లు ప్రభుత్వమే సరుపర చేయాలనే పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని సమన పనికి సమన వేతనం 18000 ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సీనియర్ నాయకులు ఒడ్డి మొనవా వడ్డె లక్ష్మి ఫర్జానా ఉమా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిసిలకు రిజర్వేషన్ లు ఇవ్వాల్సిందే : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్(విజన్ ఆంధ్ర) : బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పునరుద్ఘాటించారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి సారధ్యంలో చేపట్టిన పోరు బాట మహాధర్నాలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా నాయకుడు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేసిన సందర్భంగా బడుగు బలహీన వర్గాల ప్రజల స్థితిగతులను స్వయంగా ఆయన గమనించారని, వారికి విద్య , ఉద్యోగ, ఉపాధి అవకాశాలే కాకుండా చట్టసభల్లో సైతం రిజర్వేషన్లు అవసరమని ఆయన భావించారని అందుకే కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మెనిఫెస్టో లో బిసిలకు రిజర్వేషన్లు అమలు చేస్తామని హామి ఇచ్చామని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ బిసిలకు రిజర్వేషన్ అమలు చేసి వారికి రాజ్యాధికారం ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కుల గణన చేయించి, నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి, వారితో చర్చించి, అసెంబ్లీ లో బిసి రిజర్వేషన్ బిల్లు పెట్టి, బిసిలకు రిజర్వేషన్ ఆవశ్యకత పైన చర్చించి , అన్ని పార్టీలు ఏకగ్రీవంగా బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదించి, కేంద్రానికి పంపించామని , కేంద్రంలో ఉన్న బిజేపి ప్రభుత్వం బిసిల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని, వారికి విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించాలన్నా, వారు చట్ట సభల్లో ప్రాతినిధ్యం వహించాలన్నా రిజర్వేషన్లు అవసరమని ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు , మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు , ఎంపిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఆర్టీఏ

జగిత్యాల, ఆగస్టు6 : తమ విధులను సక్రమంగా నిర్వర్తించటానికి కొందరు అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు పక్కా వల పన్ని ఓ అధికారిని పట్టుకున్నారు. మరికొద్ది రోజుల్లో పదవీ విరమణ చేయబోతున్న ఓ జిల్లా అధికారి లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. జగిత్యాల జిల్లాలో జరిగిన ఘటన వివరాలు.. జిల్లా రవాణాశాఖాధికారి భద్రునాయక్ ఈనెల 31న రిటైర్మెంట్ కాబోతున్నారు. అయితే పట్టుకున్న జేసీబీని విడిచిపెట్టేందుకు శశిధర్ అనే వ్యక్తి అధికారిని ఆశ్రయించాడు. ఇద్దరి మధ్య చివరకు రూ. 22 వేలు లంచంగా తీసుకునేందుకు డీటీవో అంగీకారం చేసుకున్నాడు. బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా బుధవారం జగిత్యాల రవాణాశాఖ కార్యాలయంలో లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడులు చేశారు.

## ఘనంగా పెద్ది జన్మదిన వేడుకలు

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 ( విజన్ ఆంధ్ర ): తెలంగాణ ఉద్యమ నాయకులు, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం రోజున బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ది ని శాలువాతో సత్కరించారు. బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రేటర్ వరంగల్ బీఆర్ఎస్ 47 వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు , నాయకులు పేరుకారి శ్రీధర్ రావు జన్మదిన వేడుకను సైతం నిర్వహించారు.

## పాలస్తీనపై ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధోన్మదాని వ్యతిరేకించండి



ఖమ్మం,ఆగస్టు 06 (విజన్ ఆంధ్రా)పాలస్తీనపై అమెరికా అండతో ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధోన్మదాని నరమేధని ప్రజాస్వామ్యవాదులందరు వ్యతిరేకించాలని,ఆగస్టు 7న ఖమ్మంలో జరిగే పాలస్తీనా సంఘీభావ భారీ ర్యాలీలో ప్రజలందరు పాల్గొనలని జమాత్ ఏ ఇస్లామి హింద్ మరియు జమాత్ ఏ ఉలేమా హింద్ నాయకులు పిలుపునిచ్చారు.వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి అమెరికా అండతో ఇజ్రాయెల్ పాలస్తీనాపై యుదోన్మదాని నరమేధని కొనసాగిస్తుందని, యుద్ధంలో ఇప్పటికే సుమారు 60 వేలమంది చనిపోయారని ఆయన అన్నారు.చివరికి యుద్ధ నీతిని మర్చిపోయి పాఠశాలలపై, హాస్పిటల్ లపై బాబులు వేస్తున్నారని,చిన్నపిల్లలు సుమారు 20 వేలమంది చనిపోయారనీ వారుఆవేదన వ్యక్తం చేశారు.చిన్నారులు ఆకలితో అలమటిస్తున్నారని,త్రాగడానికి నీళ్ళు లేక చనిపోతున్నారని పాలస్తీనా అందరి హృదయాలను కదిలించే హృదయ విదారకరంగా మారిందని అన్నారు.పాలస్తీనపై అమెరికా అండతో ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధోన్మదాని నరమేధని ప్రజాస్వామ్యవాదులందరు వ్యతిరేకించాలని,ఆగస్టు 7న ఖమ్మంలో జరిగే పాలస్తీనా సంఘీభావ భారీ ర్యాలీలో ప్రజలందరు పాల్గొనలనీ పిలుపునిచ్చారు. ర్యాలీ పోస్టర్ ను రిలీజ్ చేసరు. ఇందులో జమాత్ ఏ ఇస్లామి హింద్ నాయకులు మొహమ్మద్ ఇలియాస్ ఇలియాస్, జైనుల్ పాషా, అబ్దుల్ సమీ జమాత్ ఉలేమా హింద్ నాయకులు మౌలానా సయీద్ అహ్మద్ కాశ్మీ, హఫీజ్ ఉస్మాన్, హఫీజ్ ఫజల్ పాల్గొనారు

## అయ్యప్ప స్వామి ఆలయానికి కానుకగా వెండి చెంబులి

### బహుకరించిన డాక్టర్ అశ్విని నవదీప్



మహబూబ్ నగర్ (విజన్ ఆంధ్ర) మహబూబ్ నగర్ లోని అయ్యప్ప స్వామి (అయ్యప్ప కొండ) ఆలయంలో అభిషేకం నిమిత్తం డాక్టర్ అశ్విని నవదీప్ లివెండి చెంబులి ను కానుకగా అందజేశారు. మహబూబ్ నగర్ కు చెందిన పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్ తనయుడు జూనియర్ డాక్టర్ల సంఘం రాష్ట్ర నేత డాక్టర్ అశ్విని నవదీప్ తన స్వ%శీ%త ఖర్చుతో 148 గ్రాముల ( పద్దెనిమిది వేల రూపాయల విలువ చేసే ) వెండి చెంబును బుధవారం ఆలయ అర్చకులు అన్వేష్ గురు స్వామికి అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అన్వేష్ గురుస్వామి వెండి చెంబు తో అయ్యప్ప స్వామికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం డాక్టర్ అశ్విని నవదీప్ , చంద్రశేఖర్ లను ఆలయ అర్చకులు ఆశీర్వదించగా ఆలయ కమిటీ ప్రతినిధులు ముత్యం గురుస్వామి తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

## ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీ లక్ష్యాన్ని సాధిస్తారా..?

### ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి



ఖమ్మం బ్యూరో. ఆగస్టు 6 విజన్ ఆంధ్ర) దేశీయంగా ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులను 300 బిలియన్ల డాలర్ల ( రూ.25 లక్షల కోట్ల) గరిష్టానికి చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి..? అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం లోక్ సభలో ప్రశ్నించారు. సవాళ్లను అధిగమించేందుకు.. ఎలాంటి ప్రణాళికను అనుసరిస్తున్నారని అడిగారు. దీనికి కేంద్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ( ఐటీ ), ఎలక్ట్రానిక్స్ శాఖల సహాయ మంత్రి జితిన్ ప్రసాద లిఖితపూర్వక సమాధానమిచ్చారు.2014-15లో ఎలక్ట్రానిక్ గూడ్స్ ఉత్పత్తులు రూ.1.9 లక్షల కోట్లు గా ఉన్నాయని, 2024-25 నాటికి రూ.11.3 లక్షల కోట్లకు చేరాయని, ఆరు రెట్లు పెరిగినట్లు కేంద్ర సహాయ మంత్రి తెలిపారు. 2014-15 నుంచి 2024-25 దాకా రూ. 3.3 లక్షల కోట్లకు ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల ఎగుమతి చేరిందని, 8 రెట్లకు పెరిగినట్లు పేర్కొన్నారు. గతంలో దేశంలో రెండు మొబైళ్ల తయారీ పరిశ్రమలు ఉండగా.. ఈ ఏడాదికి 300 యూనిట్లకు చేరాయని, సగటున మొబైల్ ఫోన్ల ఉత్పత్తి రూ.5.5 లక్షల కోట్లకు చేరిందని వివరించారు.మొబైల్ ఫోన్ల ఎగుమతి రూ. 2 లక్షల కోట్లకు చేరిందని.. ఇది 127 రెట్టింపును అందుకుందని తెలిపారు. దేశీయంగా తయారీని పెంచడానికి.. వ్యూహాత్మక కార్యక్రమాలు చేపడుతున్నట్లు కేంద్ర సహాయ మంత్రి తెలిపారు. ఐటీ హార్డ్ వేర్ కోసం ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలు, ఎలక్ట్రానిక్ భాగాలు, సెమీ కండక్టర్ల తయారీని ప్రోత్సహించే పథకం, మేక్ ఇన్ ఇండియాకు ప్రాధాన్యత, ప్రాథమిక కస్టమ్ సుంకం పై మినహాయింపు ఇస్తున్నట్లు తెలిపారు. వంద శాతం ఎఫ్ డీఐ ని అనుమతించి.. దేశంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకు వెళుతున్నట్లు కేంద్ర సహాయ మంత్రి వివరించారు.

# కిట్స్ వరంగల్ లో కొత్తగా చేరిన బి. టెక్ మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం "స్టూడెంట్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్-2025 (యస్ ఓ పీ)" విజయవంతం

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర)పరిశ్రమకు సిద్ధంగా ఉన్న ఇంజనీర్‌గా, మంచి వ్యక్తిగా మరియు మీ జీవితంలో మరింత క్రమశిక్షణను చేర్చుకోవడానికి మీ దృష్టిని కేంద్రీకరించండి అని ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు.కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, వరంగల్ (కిట్స్‌డబ్ల్యు) ఆధ్వర్యం లో 2025-26 విద్యాసంవత్సరానికి కొత్తగా చేరిన బి. టెక్ మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం "స్టూడెంట్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ (యస్ ఓ పి)"ను కిట్స్ వరంగల్ క్యాంపస్‌లోని ఆడిటోరియం, సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్, న్యూ సెమినార్ హాల్, సివిల్ సెమినార్ హాల్ మరియు మెకానికల్ సెమినార్ హాల్ వంటి ఐదు వేదికలపై (2025 ఆగస్టు 6) విజయవంతంగా నిర్వహించారు అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారుఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి మాట్లాడుతూ కొత్తగా చేరిన విద్యార్థులు అవుట్‌కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ ( సి బి ఈ ) ద్వారా ప్రస్తుత 21వ శతాబ్దపు విద్యలో సామర్థ్యాలు మరియు నైపుణ్యాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని నొక్కి చెప్పారు. మా సంస్థ 2024 ( యు ఆర్ ఆర్ 24) నియమాలు మరియు నిబంధనల ప్రకారం సామర్థ్యంపై దృష్టి సారించిన పాఠ్యాంశాలను ప్రవేశపెట్టింది. ఇందులో సాంకేతిక మరియు సాధారణ సామర్థ్యాలు ఉన్నాయి. ఇంజనీరింగ్ జ్ఞానం, నైపుణ్యాలు, విలువలు మరియు వైఖరిని అందించడం ప్రధాన లక్ష్యం. విద్యార్థి సమాజంలో ఆవిష్కరణ, ఇంక్యుబేట్ పరిశోధన మరియు వ్యవస్థాపకత ( ఐ 2 ఆర్ ఇ ) సంస్కృతిని పెంపొందించడం ద్వారా దీనిని సాధించవచ్చు. మీకు తెలిసిన దానికి జ్ఞానాన్ని వర్తింపజేయడం నైపుణ్యం. మీ నైపుణ్య సమితిని బలోపేతం చేయడానికి మీరు సంపాదించిన జ్ఞానాన్ని ఆచరణలో పెట్టండి. ముగింపు అంతం



కాదు, ప్రయత్నం ఎప్పటికీ చావదు, సానుకూలంగా ఉందాంమీరు ఆసక్తిగా ఉండాలని, చురుగ్గా ఉండాలని మరియు ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేము మిమ్మల్ని ప్రోత్సహిస్తున్నాము". మరోసారి స్వాగతం, మరియు మీ రాబోయే విద్యా ప్రయాణం విజయవంతం కావాలని శుభాకాంక్షలు! స్వీయ ప్రేరణ, పట్టుదల..... విజయానికి కీలకం అని ప్రిన్సిపాల్ సగర్వంగా తెలిపారుడీన్ అకడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ కె. వేణుమాధవ్ తెలిపిన వివరాల ప్రకారం, బి. టెక్ మొదటి సంవత్సరం విద్యార్థుల ప్రయోజనం కోసం అన్ని విభాగాల అధ్యాపకులు, అధిక సౌకర్యాలు కలిగిన ప్రయోగశాలలు మరియు తరగతి గదులను పరిచయం చేయడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం. మా సంస్థ గత 8 సంవత్సరాలుగా వరుసగా ఏఐ సిటి ఈ –సి II గోల్డ్ కేటగిరీ సంస్థగా ఉంది. ఏ ఐ సి టి ఈ న్యూఢిల్లీ ప్రకారం, మేము 2025 ఆగస్టు 7 నుండి 14 వరకు సర్వతోముఖాభివృద్ధికి జీవిత నైపుణ్యాలపై మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇండక్షన్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము. మేము ప్రాథమిక డిగ్రీతో పాటు అదనపు అభ్యాస ఆనర్స్ / మైనర్‌గా డ్యూయల్ డిగ్రీ ఎంపికలను కూడా ప్రవేశపెట్టాము అని తెలిపారు.ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎం.పి., కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు , కోశాధికారి పి.నారాయణరెడ్డి హుస్నాబాద్ నియోజకవర్గ ఫార్మర్ ఎమ్మెల్యే కిట్స్ వరంగల్ అడిషనల్ సెక్రెటరీ, వి. సతీష్ కుమార్ , ఇతర మేనేజ్‌మెంట్ సభ్యులు, బి. టెక్ మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి, డీన్ అకడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ కె. వేణుమాధవ్, విభాగాదీపతులు,ప్రొఫెసర్ శ్రీకాంత్ పబ్బా( ఎం ఈ డి ), ప్రొఫెసర్ కె శివాని– ఈసీఐ , ప్రొఫెసర్ పి. నిరంజన్– సి ఎస్ ఈ , ప్రొఫెసర్ ఎస్. నర్సింహా రెడ్డి– ఈ ఎస్ ఈ ( ఏఐ %ఢ% ఎం.ఎల్ ), ప్రొఫెసర్ వి. శంకర్– సి ఎస్ ఈ (నెట్‌వర్క్స్), డాక్టర్ ఎం. నర్సింహారావు–ఈ ఈ ఈ – వంటి విభాగాధిపతులు, వివిధ విభాగాల డీన్స్, ఇఇఇ హెడ్ డా ఎం. విద్యా వ్యవహారాల కోసం, డాక్టర్ పి. ప్రభాకర్ రావు, డాక్టర్ ఆర్. శ్రీకాంత్ డాక్టర్ ఆర్. రమేష్ అసోసియేట్ ప్రొఫెసర్ పిఆర్ఓ, డా. డి.ప్రభాకరా చారి, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు సుమారు 2000 మంది సభ్యులు రెండు వరుస సెషన్లలో కిట్స్‌డబ్ల్యు క్యాంపస్‌లోని ఐదు వేదికల వద్ద టీచింగ్ టీచింగ్ యేతర సిబ్బంది మరియు విద్యార్థి ప్రతినిధులు కిట్స్ వరంగల్ క్యాంపస్ నెట్‌వర్క్ మరియు ఇంటర్నెట్ టీం, పిఎంసి టీం హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కామారెడ్డి బేష్

**- రాష్ట్రంలోనే కామారెడ్డి జిల్లా మొదటి స్థానం**

**- గొట్టుముక్కుల, దోమకొండ, బిక్కనూర్ లో ఇందిరమ్మ ఇళ్లతీ నిర్మానాన్ని పరిశీలించిన రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ సెక్రటరీ ఎండి వీపీ గౌతమ్**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 6 (విజన్ఆంధ్ర)ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిలో రాష్ట్రస్థాయిలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపినందుకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను జిల్లా అధికార యంత్రంగాన్ని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ సెక్రటరీ ఎండి వీపీ గౌతమ్ అభినందించారు. బుధవారం హౌసింగ్ కార్పొరేషన్ ఎండి వీపీ గౌతం బిక్నూర్ మండలం బస్సాపూర్ గ్రామంను హౌసింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తో కలిసి జిల్లాలోని బిక్నూరు మండలకేంద్రంలో ఫిల్టర్ రూఫ్ టెక్నాలజీ ద్వారా నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను పరిశీలించారు.దోమకొండ మండలంలోని గొట్టిముక్కల గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సందర్భంగా ఇసుక సరఫరా, బిల్లుల చెల్లింపు అంశాలపై లబ్ధిదారులతో మాట్లాడారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉచితంగా ఇసుక సరఫరా అయ్యేలా చూడాలని, దశలవారీగా నిర్మాణం జరిగిన కొద్దీ బిల్లులు వెంటనే లబ్ధిదారులకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో ఉన్నదని, ఇందిరమ్మ లబ్ధిదారులచే ఇండ్ల నిర్మాణం ప్రారంభించడం, ఇండ్ల నిర్మాణాలకు ఇసుక, మొరం ఇతర మెటీరియల్, బిల్లుల చెల్లింపులలో ఎక్కడ సమస్య రాకుండా క్లస్టర్ వారిగా అధికారులను నియమించి అధికారులతో సమీక్షిస్తూ, క్షేత్రస్థాయిలలో పర్యటిస్తూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జిల్లాను రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిపినందుకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కు ఇండ్ల నిర్మాణంలో పాలుపంచుకుంటున్న అన్ని స్థాయిల అధికారులకు అభినందనలు తెలిపారు. బిక్నూర్ మండల కేంద్రంలో ఫిల్టర్ రూఫ్ పద్ధతిలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ హౌసును చూడడం జరిగిందని, మామూలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కంటే ఈ పద్ధతిలో నిర్మించుకోవడం వలన నిర్మాణ వ్యయం తగ్గడమే కాకుండా ఇల్లు వేసవి కాలంలో చల్లగా శీతాకాలంలో వెచ్చగా ఉంటుందని లబ్ధిదారులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులను, మేస్త్రి లను తీసుకెళ్లి క్షేత్రస్థాయిలో చూపించాలన్నారు. ఇసుక అనేది ప్రభుత్వ ఆస్తి అని ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరు ఇసుక సరఫరా చేసిన అది చట్ట విరుద్ధం అని అలాంటి వారిపై నిగా పెట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. అదే సమయంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇలాంటి సమస్య ఇసుక రాకుండా హౌసింగ్ అధికారులు తాసిల్దార్, ఎంపీడీవోలతో సమన్వయం చేసుకొని ఉచితంగా ఇసుక టోకెన్లు అందించాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు మాత్రమే ఇసుక రవాణా కొరకు ట్రాక్టర్లకు, లేబర్స్ లబ్ధిదారులు చార్జీలు చెల్లించేలా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. తద్వారా ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఎక్కువ వారం లబ్ధిదారుల పైన పడకుండా ఉంటుందని అన్నారు. అదేవిధంగా ఏర్పాటు చేసిన మండల స్థాయి ధరల నియంత్రణ కమిటీ కంకర, రాడ్లు, సిమెంటు, ఇటుకలు సరఫరా అయ్యేలా చూడాలని, మేస్త్రీలు అధిక మొత్తంలో నిర్మాణ చార్జీలు తీసుకోకుండా చూడాలని అన్నారు. హౌసింగ్ ఇంజనీర్లు ప్రతిరోజు నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ గృహాలను సందర్శించి లబ్ధిదారులకు సూచనలు, సలహాలు ఇస్తూ నాణ్యతగా ఇల్లు నిర్మాణం జరిగేలా చూడాలన్నారు. వారం వారం లబ్ధిదారులకు బిల్లును చెల్లించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మట్టి గట్టిగా ఉంటుందని అన్ని ప్రాంతాలలో నిర్మాణానికి పిల్లర్స్ అవసరం లేవని అన్నారు. ప్లింత్ భీమ్ మాత్రమే వేసుకోవాలి తప్ప కాలమ్స్, పిల్లర్స్ వేసుకోవాలని లబ్ధిదారులపై ఒత్తిడి తీసుకురావద్దని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుగా అనర్హులు ఎంపిక అయితే వారు ఏ స్థాయిలో ఇల్లు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం ఆపివేసి సంబంధిత అధికారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే పెండింగ్లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా అధికార యంత్రాంగం కృషి చేయాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా12090 లక్ష్యంతో 11883 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా వాటిలో 5721 ఇండ్లకు ముగ్గు పోసి ప్రారంభించడం జరిగింది. ఇప్పటివరకు 2182 ఇండ్లు బేస్మెంట్ లెవల్ వరకు, 66 ఇండ్లు రూఫ్ లెవల్ వరకు నిర్మాణం పూర్తికాగా 1 ఇల్లు నిర్మాణం పూర్తయింది. 2111 ఇండ్లకు నిర్మాణ దశను బట్టి బిల్లులు చెల్లించడం జరిగింది. 431 మంది నిరుపేద లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం ప్రారంభించుకునేందుకు ఐకెపి మహిళా సంఘాల ద్వారా లింకేజీ రుణం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రెవెన్యూ విక్టర్, లోకల్ బాడీస్ చందర్ నాయక్, పిడి హౌసింగ్ విజయ్ పాల్ రెడ్డి, కామారెడ్డి ఆర్డీవో వీణ, హౌసింగ్ డిఇ సుభాష్, మాజీ జడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, మండల ప్రత్యేక అధికారి జ్యోతి, మండల పరిషత్ కార్య నిర్వహణ అధికారి ప్రవీణ్ కుమార్, ఏఈలు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కలను నిజం చేసిన ఆచార్యుని సేవలను ఎన్నటికీ మర్చిపోలేము



చేవెళ్ల,ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర):తెలంగాణ కలను నిజం చేసిన ఆచార్యుని సేవలను ఎన్నటికీ మర్చిపోలేమని బిఆర్ఎస్ నాయకులు పెద్దోళ్ల ప్రభాకర్, వంగ శ్రీధర్ రెడ్డి లు అన్నారు.ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకుని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ చేవెళ్ల నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్ రెడ్డి హాజరై చేవెళ్ల పట్టణంలోని శంకర్ పల్లి చౌరస్తాలో ఆయన విగ్రహానికి స్థానిక నాయకులు కార్యకర్తలు, అభిమానులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాష్ట్ర హక్కుల కోసం ఆచార్య జయశంకర్ సార్ తపన, త్యాగం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. వారి ఆశయాల బాటలో పార్టీ ముందుకుపోతుందని స్పష్టంచేశారు. విద్యా రంగంలో ఆయన చేసిన సేవలను తెలిపారు. తెలంగాణకు ప్రత్యేక హక్కులు రావడంలో ఆయన పాత్ర గొప్పదని కొనియాడారు. యువత ఆచార్య జయశంకర్ స్ఫూర్తిని అనుసరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎన్ను జంగారెడ్డి, శేరి శివారెడ్డి, గోనె కరుణాకర్ రెడ్డి, కృష్ణ, అత్తిలి భాస్కర్ రెడ్డి, విశ్వకర్మ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాలి



వరంగల్, హన్మకొండ జిల్లా బ్యూరో చీఫ్ 05 ఆగస్టు (విజన్ ఆంధ్ర)జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్బుధవారం రోజున ముప్పారం పరిధిలోని కేజీబీవీని సందర్శించిన జిల్లా కలెక్టర్విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఉపాధ్యాయులకు సూచించారు. ధర్మసాగర్ మండలం ముప్పారంలోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం ( కేజీబీవీ)ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. కేజీబీవీ లోని తరగతి గదులు, స్టోర్ రూమ్, డార్మెట్రీ, వంటగదిని తనిఖీ చేశారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థినులు, ఉపాధ్యాయులతో కలెక్టర్ మాట్లాడారు. స్టోర్ రూమ్ లోని కూరగాయలు, నిత్యావసర వస్తువులను పరిశీలించారు. పాఠశాల ప్రాంగణం, పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థినుల అభ్యసన సామర్థ్యాలను మరింత మెరుగుపరచాలని అన్నారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, తహసీల్దార్ సదానందం, పాఠశాల ప్రత్యేక అధికారి మాధవి, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

వరంగల్'హన్మకొండ జిల్లా బ్యూరో చీఫ్05 ఆగస్టు (విజన్ ఆంధ్ర)ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను వివిధ శాఖల అధికారులు సమన్వయంతో సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, జిల్లా గ్రామీణ అభివృద్ధి, వైద్య ఆరోగ్య, విద్యుత్తు, అగ్నిమాపక, తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఆయా ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ హనుమకొండలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో ఆగస్టు 15వ తేదీన నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవం రోజున వేదిక, బ్యారికేడింగ్, స్టాల్స్ ఏర్పాటు, విద్యుద్దీపాల అలంకరణ, తాగునీటి సౌకర్యం, గ్యాలరీ, సాంస్కృతిక కార్యక్రమాలు, తదితర ఏర్పాట్లన్నీ 14వ తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు. వివిధ డిపార్ట్మెంట్ల వారిగా ఆయా శాఖలకు సంబంధించిన అంశాలతో రూపొందించిన స్టాల్స్ ను ఆకట్టుకునేలా ఏర్పాటు చేయాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, డిఆర్డిఓ మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసిన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్,

హనుమకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ ఏకశిలా పార్కులోని ఆచార్య జయశంకర్ విగ్రహానికి రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో, ప్రొఫెసర్ గా ఆయన చేసిన సేవలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ తహశీల్దార్ రవీందర్ రెడ్డి, ప్రొఫెసర్ జయశంకర్ కుటుంబ సభ్యులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌళిక వసతులు కల్పన కు ప్రతిపాదనలు పంపాలి

## కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్ ( విజన్ ఆంధ్ర) ప్రభుత్వ జూనియర్ కళాశాల లో తరగతి గదుల్లో ఫ్యాన్ లు, లైట్ లు ఏర్పాటు,బాలురకు టాయిలెట్ నిర్మాణం,రిపేర్ లకు ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు.బుధవారంనవాబ్ పేట మండలంయెన్మన్ గండ్ల గ్రామంలో అంగన్ వాడి కేంద్రాన్ని,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు.తొలుత అంగన్ వాడి కేంద్రం ను తనిఖీ చేశారు.అంగన్ వాడి కేంద్రం లో ఎంత మంది పిల్లలు ఉన్నారు.ఎంత మంది వచ్చారు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.29 మంది పిల్లలకు గాను 19 మంది పిల్లలు హాజరు అయ్యారని సి.డి.పి. ఓ వివరించారు. ఆహారం మెనూ అంగన్వాడీ కేంద్రంలో తనిఖీ చేశారు, కేంద్రంలో ముందుగా పిల్లల వివరాలు అడిగింది ఎంతమంది ఉన్నారు రోజు ఎంతమంది వస్తారు మొత్తం 29 మంది ఉన్నారు కానీ ఈరోజు 19 మంది వచ్చారు అని చెప్పారు, అంగన్వాడి కేంద్రంలో మెనూ ప్రకారం ఎగ్ బిర్యాని ,పప్పు అందించారు,పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తూ, ఆటపాటల ద్వారా పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలను నిర్వహించాలని అంగన్?వాడీ టీచర్ ను ఆదేశించారు. అంగన్ వాడి లో ఫ్యాన్ కు రెగ్యులేటర్,టాయిలెట్



రిపేర్ చేసి రన్నింగ్ వాటర్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. గ్రామం లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు మధ్యాహ్న భోజనం ను పరిశీలించారు.మధ్యాహ్న భోజనం నాణ్యతలో అందించాలని సూచించారు. కదా ఇప్పటినుంచి అలా చేయకండి కర్రీ మంచిగా వేయండి అని చెప్పింది. పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత అలవాట్లు నేర్పించాలని సూచించారు పాఠశాల ప్రాంగణమంతా పరిసరాలను పరిశీలించారు. స్కూల్ ఆవరణలో చెత్త నెలకొనడంతో ఎం.పి.డి. ఓ పంచాయతీ సెక్రెటరీ, ప్రధానోపాధ్యాయుడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు పాఠశాల లో,లైబ్రరీని పరిశీలించారు.లైబ్రరీలో స్విచ్ బోర్డ్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. లైబ్రరీని విద్యార్థులు వినియోగించు కొనేలా చూడాలని ఆదేశించారు.అధికారులు స్టడీ అవర్ లో విద్యార్థులచే చదివించాలని అన్నారు.పాఠశాలలో సెప్టిక్ ట్యాంక్ కు తవ్విన గుంట గమనించి పూడ్చి వేయాలని ఆదేశించారు. మూడవ తరగతి లో ప్రవేశించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల అందరితో ఇంగ్లీష్ అక్షర మాల చదివించి, గుణింతాలు,కూడికలు గురించి విద్యార్థులను ఆరా తీశారు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, వృక్షశాస్త్రం జంతుశాస్త్ర ప్రయోగశాలల ను కలెక్టర్ పరిశీలించారు. ఇంటర్ మీడియట్ రెండవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. ఎలా చదువుకుంటున్నారు ?ఇంటర్ తర్వాత ఏమి చేస్తారు?చదువుతోపాటు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు..జూనియర్ కళాశాలలో టాయిలెట్ లు సరిపడా ఉన్నాయా అని ప్రిన్సిపాల్ ను అడిగారు విద్యార్థినులకు తప్ప విద్యార్థులకు,లెక్చరర్లకు టాయిలెట్ లు లేవని చెప్పడంతో కలెక్టర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు కళాశాలలో కావలసిన సదుపాయాలు, ఫ్యాన్ లు, లైట్%బ%, విద్యుత్,టాయిలెట్ నిర్మాణం కు ,కంప్యూటర్ లకు డెస్క్ టేబుల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట ఎం.పి.డి. ఓ జయరాం నాయక్,ఎం.పి. ఓ నసీర్ అహ్మద్,డి.టి.సువర్ణ,అర్. ఐ.గాయత్రి, ఏ.పి. ఓ జ్యోతి తదితరులు ఉన్నారు

# ముస్లిం రిజర్వేషన్ల కోసమే తప్ప బీసీ ల కోసం కాదు

### మైనార్టీ ఓట్ల కోసమే జంతర్ మంతర్ దీక్ష

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్



నిర్మల్ ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి)దేశ రాజధాని న్యూఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 100 శాతం ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించేందుకే జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తోందే తప్ప బీసీల కోసం కాదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ పై కాంగ్రెస్ మాట తప్పిందని, మైనారిటీ ఓట్ల కోసం ముస్లిం డిక్లరేషన్ ను అమలు చేసి బీసీలను ఘోరంగా మోసం చేస్తోందనీ ఆరోపించారు. నిర్మల్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇది ముస్లింలకు రిజర్వేషన్ల అమలును లక్ష్యంగా పెట్టుకున్న కార్యక్రమమే తప్ప, బీసీలపై చిత్తశుద్ధితో పోరాటం కాదని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు పూర్తిగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందన్నారు. కానీ ఇప్పుడు బీసీ బిల్లు పేరిట అందులో 10 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు కట్టబెట్టాలని చూస్తోంది. అంటే అసలు 42 శాతంలో బీసీలకు అందేది కేవలం 32 శాతం మాత్రమేనని పేర్కొన్నారు. అందుకే ఈ ధర్నాకు బీసీల మద్దతు కనిపించడం లేదన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నడైనా బీసీని ప్రధాని చేశారా?అని ప్రశ్నించారు. కేంద్రంపై నెపం మోపి బీసీ రిజర్వేషన్ల నుండి కాంగ్రెస్ తప్పించుకుంటోందన్నారు.యూపీ, బెంగాల్, బీహార్ తరహాలోనూ తెలంగాణలోనూ కాంగ్రెస్ కు కనుమరుగవడం తథ్యమన్నారు. ఈ సమావేశంలో లో అయ్యన్న గారి భూమయ్య, రావుల రామ్ నాథ్ అంజు కుమార్ రెడ్డి, మిడిసిమ్మే రాజు, సామ రాజేశ్వర్ రెడ్డి, రాచకొండ సాగర్ ఒడిసెల అర్జున్,ఆకుల కార్తీక్ తదితరులున్నారు.

# గంజాయిని స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు



నిజామాబాద్ ఆగస్టు06:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ నగరంలో ప్రోహిబిషన్ , ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు, బుధవారం తెల్లవారుజామున CI స్వప్న, ఏ సి ఎన్ఫోర్స్మెంట్ నిజామాబాద్ ఆధ్వర్యంలో, ఎన్ఎన్ ప్యాలెస్, అర్సపల్లి , నిజామాబాద్ వద్ద నమ్మదగిన సంచారం మేరకు సిబ్బంది తో కలిసి గంజాయి అక్రమ రవాణా పై రూట్ వాచ్ చేపట్టి తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో ఒక మారుతి సుజుకి బలెనో కారులో (TS 33 C 1393) గంజాయి అక్రమ రవాణాను గుర్తించి కేసును నమోదు చేసి నలుగురిని అరెస్ట్ చేయడమైనది.మహమ్మద్ మునావర్,తండ్రి పేరు అయూబ్,నివాసం బహదూర్‌పూర్, హైదరాబాద్, మహమ్మద్ ఇర్ఫాన్,తండ్రి పేరు ఉస్మాన్,నివాసం బాలాపూర్, హైదరాబాద్,అమీర్ పాషా, తండ్రి పేరు జావీదు పాషా, నీవాసం చాంద్రాయణగుట్ట, హైదరాబాద్ మహమ్మద్ అన్వార్,తండ్రి పేరు అబ్దుల్ సత్తార్,నివాసం ముజాయత్ నగర్, నిజామాబాద్ . ఈ రూట్ వాచ్ లో 2 కిలోల100 గ్రాముల ఏండు గంజాయి ,మొబైల్ ఫోన్లు 4అరెస్టు చేసిన నిందితులను సీజ్ చేసిన గంజాయిని కారును, మొబైల్స్ ను తదుపరి విచారణ , ప్రక్రియ కొరకు ఎస్ హెచ్ ఓ నిజామాబాద్ కు అప్పచెప్పడమైనది.ఈ దాడిలో సీఐ స్వప్న, ఎస్ఐ లు రామ్‌కుమార్, చారి మరియు స్టాఫ్ సభ్యులు హమీద్, శివా, రాజన్న, భోమన్న, ఆశన్న, రాంబచన్, సాయిప్రసాద్ పాల్గొన్నారు

# టిపియూఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం



చేవెళ్ల,ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర):తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియూఎస్) ఆధ్వర్యంలో బుధవారం చేవెళ్ల మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కె. హన్మంత్ రావు మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హెల్త్ కార్డులను వెంటనే అమలు చేయాలని, అలాగే ఉద్యోగులపై మోపిన కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేసి, 2003 డీఎస్సీలో ఎంపికైన వారికి కోర్టు సూచనల ప్రకారం ఓపీఎస్‌ను అమలు చేయాలన్నారు. ఉపాధ్యాయ సంఘాల నడుమ ఒకే విధమైన సర్వీస్ రూల్స్‌ను తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, కేజీబీవీ, ఎస్ఎస్ఏ ఉద్యోగులను త్వరితగతిన క్రమబద్ధీకరించాలన్నారు. అదేవిధంగా ఆదర్శ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు 010 పద్ధతిలో జీతాలు చెల్లించాలన్నారు. ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేసి, పీఆర్సీ గడువు ముగిసిన నేపథ్యంలో నూతన పీఆర్సీని తక్షణమే అమలు చేయాలని కూడా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కోట్ల కాశీరావు, గౌరవ అధ్యక్షుడు గణపురం సురధీర్, మండల కోశాధికారి దూత కృష్ణ, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, మోర లక్ష్మణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# కామ్రేడ్ అయోధ్య అకాల మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

### సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు, పార్టీ శ్రేణుల నుండి శ్రద్ధాంజలులు



కుత్బుల్లాపూర్ ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర)బీ సూర్యాపేట జిల్లా సమీపంలో బుధవారం ఉదయం జరిగిన దురదృష్టకర రోడ్డు ప్రమాదంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా వైస్ చైర్మన్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బి. అయోధ్య మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికర విషయం. ఈ వార్త సిపిఐ పార్టీ శ్రేణులు, ప్రజా ఉద్యమకారుల మధ్య తీవ్ర వేదన కలిగించింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ. యూసఫ్ తన సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, "కామ్రేడ్ అయోధ్య అకాల మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు అన్నారు. ప్రజల కోసం నిస్వార్థంగా పోరాడిన ఓ నిబద్ధత గల నాయకుడిని కోల్పోయాం కోల్పోయాం అని అన్నారు. ఆయనకు గాఢమైన శ్రద్ధాంజలి తెలియజేస్తూ, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని తెలిపారు. అలాగే సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ, "ఎలాంటి రాజకీయ కల్మషం లేకుండా, పార్టీ పట్ల అపారమైన ప్రేమతో నిత్యం ప్రజల మధ్య పోరాటాలు సాగించిన నేత అయోధ్య అని గుర్తు చేశారు. కుటుంబాన్ని కంటే సమాజ శ్రేయస్సే ముఖ్యమని భావించిన ఆయన మరణం పార్టీకి, ప్రజలకు, ప్రజా ఉద్యమాలకు తీరని నష్టం కలిగిస్తుందని ఆవేదన తెలిపారు. ఆయనకు మేడ్చల్ జిల్లా సిపిఐ తరపున ఘనంగా జోహార్లు అర్పిస్తున్నాం అన్నారు. వారి కుటుంబానికి పూర్తిస్థాయి సానుభూతి తెలియజేస్తున్నాం" అని పేర్కొన్నారు. సుదీర్ఘకాలంగా సిపిఐ పార్టీ కోసం తన జీవితాన్ని అర్పించిన అయోధ్య తన జీవితం మొత్తాన్ని ప్రజల హక్కుల కోసం అంకితం చేశారన్నారు. వారి మరణం ఉద్యమ క్షేత్రానికి అపార లోటుగా మిగిలి పోయిందన్నారు.

# నులిపురుగుల నిర్మూలన పై జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమం

నిజామాబాద్ ఆగస్టు06:( విజన్ ఆంధ్ర)జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలోజాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం పై జిల్లా స్థాయి సమన్వయ మరియు శిక్షణ కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమం ఆగష్టు11న జిల్లా వ్యాప్తంగా 1–19 సంవత్సరాల పిల్లలందరికీ నులిపురుగుల నిర్మూలన కొరకు అల్బెన్డజోల్ మాత్రలు వేయడం జరుగుతుంది అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ తెలియజేశారు.ఈ కార్యక్రమం అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో,ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు మరియు కళాశాలల్లో,సోషల్ వెల్ఫేర్ , బి.సి వెల్ఫేర్,మైనారిటీ వెల్ఫేర్, కేజీబీవీ,మోడల్ పాఠశాలలు, కళాశాలల్లో,హాస్టల్ లలో,మతపరమైన పాఠశాలలు మరియు కళాశాలల్లో ఈ అల్బెన్డజోల్ మాత్రలు అందించబడుతయాని తెలిపారు.అందులో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరపున ఈరోజు జిల్లాలోని అందరు ప్రోగ్రాం ఆఫీసర్స్ కు, మెడికల్ ఆఫీసర్స్ కు,మండల విద్య శాఖ అధికారులకు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులకు,ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ సభ్యులు మరియు మదర్సా సభ్యులకు నులిపురుగులు నివారణకు చేపట్టవలసిన చర్యలకి సంబందించి జిల్లా స్థాయిలో శిక్షణ కార్యక్రమాన్ని,సమన్వయ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందిఅన్ని ప్రైవేట్ స్కూల్స్, కాలేజీలు,మతపరమైన పాఠశాలలు,కళాశాలల్లో కూడా ఈ అల్బెన్డజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయాలని, ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని



తెలియజేసారు. అల్బెన్డజోల్ మాత్రలు పట్ల ఎలాంటి అపోహలు అవసరం లేదని,ఈ మాత్రలు తీసుకోవడం పిల్లల ఆరోగ్యానికి మంచిదని,ఈ మాత్ర వల్ల నులిపురుగులను నిర్మూలించి పోషకాహార లోపాలని అరికట్టవచ్చని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తెలియజేసారు.ఎవరైనా పిల్లలు అనారోగ్యం కారణంగా కానీ మరి ఏ ఇతర కారణాల వల్ల ఐన అల్బెన్డజోల్ మాత్రలు ఆగష్టు 11 వ తారీఖున నమి చప్పరించి తీసుకోవాలన్నారు వేసుకోనట్టయితే మలి విడుత నాడు అనగా ఆగష్టు 18 వ తారీఖున తప్పనిసరిగా వేసుకోవాలని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అశోక్,విద్యాశాఖ అకాడమిక్ మానిటర్ ఆఫీసర్ శ్రీనివాసరావు,మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి సిడిపిఓ సౌందర్య,ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్వేత,ఆర్.బి.ఎస్.కె మేనేజర్ సచిన్,వివిధ మండలాల మెడికల్ ఆఫీసర్లు,ఎంఈవోలు సిడిపివోలు పాల్గొన్నారు.

# తల్లిపాలు పుట్టిన శిశువుకు శ్రేష్టం

### తల్లిపాలతో రోగ నిరోధక శక్తి పుట్టిన శిశువుకు గంటలోపు ముర్రుపాలు తాగించాలి

### కలెక్టర్ పమేలా సత్పతి



ఉమ్మడి కరీంనగర్ బ్యూరో ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర)తల్లిపాలతో రోగ నిరోధక శక్తి పెరిగి శిశువులు ఆరోగ్యంగా ఉంటారని. పుట్టిన శిశువుకు తప్పనిసరిగా గంటలోపు ముర్రుపాలు తాగించాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే హాజరయ్యారు. చల్మెడ వైద్య కళాశాల విద్యార్థులు తల్లిపాల గొప్పతనం గురించి బాలింతలు, గర్భిణులకు వివరించారు. తల్లిపాల విశిష్టతను వివరిస్తూ వేసిన నాటకం ఆకట్టుకుంది. జిల్లా కలెక్టర్ గర్భిణులు, తల్లులను ఉద్దేశించి మాట్లాడారు....శిశువుకు తప్పనిసరిగా తొలి ఆరు నెలలు తల్లిపాలే తాగించాలన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారం, బాలామృతం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఏ స్కానింగ్ ఎప్పుడు చేస్తారో, ఏ వ్యాక్సిన్ ఎప్పుడు ఇస్తారో అవగాహన కల్పించాలని సూచించారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. శిశువుకు తప్పనిసరిగా ఏడాది పాటు పాలు ఇవ్వాలని తల్లులకు సూచించారు. మూఢనమ్మకాలకు దూరం ఉండి వైద్యుల సూచనలు పాటించాలని పేర్కొన్నారు. అనంతరం పలువురు బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరిండెండెంట్ వీరారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఆర్ఎంవో నవీన, సనా, సిడిపిఓ సబిత తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త

నిజామాబాద్ ఆగస్టు06:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ నగరంలో బుధవారం పోచమ్మ గల్లీ రవితేజ యూత్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మట్టి గణపతి విగ్రహ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ భూమి పూజ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు, పెరుగుతున్న కాలుష్యన్ని దృష్టిలో ఉంచుకొని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్క హిందువు మట్టి గణపతిని పూజించాలని అన్నారు.54 అడుగులతో తెలంగాణలో అతిపెద్ద మట్టి గణపతి నిర్మిస్తు ఆదర్శంగా నిలుస్తున్న రవితేజ యాత్ సొసైటీని అభినదించారు.బ్రిటిష్ పరిపాలనలో భారతీయులలో జాతీయ స్ఫూర్తిని పెంపొందించే ఉద్దేశంతో మొదలైన గణేష్ నవరాత్రులు నేడు హిందువులు జరుపుకునే పండుగలలో అతి పెద్ద పండుగగా చిన్న, పెద్ద అందరూ కలిసి జరుపుకోవడం హిందూ ధర్మానికి నిదర్శనం.గణేష్ నవరాత్రి ఉత్సవాలను హిందువులు ఉత్సాహంగా నియమ,నిష్టలతో జరుపుకోవాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు



జరగకుండా మండపాల కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దాదన్న గారి విట్టల్ రావు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, రవితేజ యూత్ సొసైటీ అధ్యక్షులు నీలగిరి రాజు, కన్వీనర్ కిరణ్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, మాయావర్ సాయిరాం, ఆనంద్, పవన్, పల్నాటి కార్తీక్, బాబీ సింగ్ తదితరులు పాల్గొన్నారు

# తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కారం

తానూర్,ఆగష్టు 06(విజన్ ఆంధ్ర): తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని అంగన్వాడీ సూపర్ వైజర్ అనిత పేర్కొన్నారు, బుధవారం తానూర్ మండలం కోలూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం 2 లో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు,ఆగస్టు ఒకటవ తేదీ నుండి ఏడవ తేదీ వరకు నిర్వహిస్తున్న తల్లి పాల వారోత్సవల్లో భాగంగా బాలింతలకు తల్లి పాల పై అవగాహనాకల్పించారు,అనంతరం ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు తాగించాలని,అప్పుడే బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు,పిల్లలకు ఏ విధంగా, ఎంత కాలం వరకు తల్లి పాలు ఇవ్వడం వల్ల పిల్లలకు కలిగే ప్రయోజనాల గురించి తెలియజేశారు,ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పవార్ శోభా, సులోచనా, ఎఎన్ఎం సురేఖ,ఆశా కార్యకర్తలు,మహిళలు,పాల్గొన్నారు..



# స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో సిద్ధం చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 6( విజన్ ఆంధ్ర ): ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను వివిధ శాఖల అధికారులు సమన్వయంతో సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, జిల్లా గ్రామీణ అభివృద్ధి, వైద్య ఆరోగ్య, విద్యుత్తు, అగ్నిమాపక, తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఆయా ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ హనుమకొండలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో ఆగస్టు 15వ తేదీన నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవం రోజున వేదిక, బ్యారికేడింగ్, స్టాల్స్ ఏర్పాటు, విద్యుద్దీపాల అలంకరణ, తాగునీటి సౌకర్యం, గ్యాలరీ, సాంస్కృతిక కార్యక్రమాలు, తదితర ఏర్పాట్లన్నీ 14వ తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు. వివిధ డిపార్ట్మెంట్ల వారిగా ఆయా శాఖలకు సంబంధించిన అంశాలతో రూపొందించిన స్టాల్స్ ను ఆకట్టుకునేలా ఏర్పాటు చేయాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, డిఆర్డిఓ మేన శ్రీను, సిపివో సత్యనారాయణ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు

చేవెళ్ల,ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర):చేవెళ్ల పట్టణ బీజేపీ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బీజేపీ నాయకులు చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం ను మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అనంత్ రెడ్డి మాట్లాడుతూ... చేవెళ్ల పట్టణ అభివృద్ధికి మున్సిపల్ కమిషనర్ సేవలు ప్రశంసనీయమైనవి ఉన్నాయని అన్నారు. శుభ్రత, మౌలిక సదుపాయాల మెరుగుదలలో తీసుకుంటున్న చర్యలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తున్నాయని తెలిపారు. కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని కమిషనర్ ను కోరారు. అంతేకాక పట్టణ అభివృద్ధికి బీజేపీ పూర్తి సహకారాన్ని అందిస్తుందని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తామని నాయకులు తెలియజేశారు. కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మున్నూరు శ్రీకాంత్, నాయకులు దేవుని శర్వలింగం, గుడిపల్లి మధుసూదన్ రెడ్డి, కృష్ణమోహన్, చీర శ్రీనివాస్ యాదవ్, జయసింహారెడ్డి, జయశంకర్, శివ, అగ్రపల్లి అశోక్, కరికె శ్రీనివాస్, వెంకటేష్ పాగ, పత్తి సత్యనారాయణ తదితరులు ఉన్నారు

# ప్రశ్నించే గొంతులను మావోయిస్టులని, అర్బన్ నక్సలైట్లని, దేశ పౌరులను చంపే హక్కు ఎవరిచ్చారు

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 6 (విజన్ఆంధ్ర)ప్రశ్నించే గొంతుకలను మావోయిస్టులని, అర్బన్ నక్సల్స్ అని పౌరులను చంపే హక్కు ఎవరిచ్చారు అని కొత్తగూడెం ఎమ్మెల్యే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి పూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బుధవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కామారెడ్డి జిల్లా మూడో మహాసభ సందర్భంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి భారీ ర్యాలీగా, పోలీస్ స్టేషన్ రోడ్, సుభాష్ రోడ్ మీదుగా మునురుకాపు సంఘం కు చేరుకుంది. అనంతరం సిపిఐ సీనియర్ నాయకులు వీఎల్ నరసింహ రెడ్డి జెండా ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ మూడవ జిల్లా మహాసభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబశివరావు కొత్తగూడెం ఎమ్మెల్యే సిపిఐ జాతీయ నాయకురాలు పశ్య పద్మ సిపిఐ సీనియర్ నాయకులు వీఎల్ నరసింహ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు . కంజర భూమన్న. ఈ మహా సభకు హాజరయ్యారు అనంతరం సాంబశివరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను పైన నిరంతరం ఉద్యమములు చేయాలని పెరుగుతున్న ధరలను అరికట్టాలని అదేవిధంగా ప్రశ్నించే గొంతులను మావోయిస్టులని, అర్బన్ నక్సలైట్లను దేశ పౌరులను చంపే హక్కు ఎవరిచ్చారని ఆయన అన్నారు. నిరుపేదలకు ఉపయోగపడే చట్టాలు లేక అంబానీ ఆదానిలకు ఉపయోగపడు కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడే విధంగా కేంద్ర ప్రభుత్వము నరేంద్ర మోడీ ప్రభుత్వం నడుస్తుందని హిందుత్వంతో పేరుతో మైనార్టీలను దాడులు జరుగుతున్నాయని దేశంలో 90 శాతం నిరుపేదలు ఉన్న 10 శాతం ధనిక వర్గం కార్పొరేట్ శక్తులకు బిజెపి ప్రభుత్వం పని చేస్తుందని వారన్నారు. మూడు పూటలు తినడానికి ఇబ్బంది ఉన్న నిరుపేద ప్రజల కోసం కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందని కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను 11 సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు అమలు చేయలేదని దేశాన్ని దోచుకుని విదేశాలకు పారిపోయిన వారిని ఇప్పటికీ బిజెపి ప్రభుత్వం పట్టించుకోలేదని మతం పేరుతో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నడుస్తుందని ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన హామీలను ఇందిరమ్మ ఇండ్లు ఇళ్ల స్థలాలు రైతుబంధు పెన్షన్లు రైతు బీమా రేషన్ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని పార్టీలకతీతంగా అందరికీ అందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. పెరిగిన ధరలను కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వము తగ్గించాలని సిఫార్సు ప్రకారం రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని రైతు చట్టాలను అమలు చేయాలని రైతులకు నాణ్యమైన ఎరువులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్ దశరథ్, పి బాలరాజ్, దుబాస్ రాములు, దేవయ్య, ఈశ్వర్, నాగమణి, మల్లేష్, రాజమణి, గంగాధర్, రాజిరెడ్డి, హైదర్, బాలరాజు, శివప్రసాద్, ప్రవీణ్, విమల, ఎల్ సంపత్, నరేష్ వివిధ ప్రజాసంఘాల కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఏ ప్రభుత్వాలైన ప్రజలకు ఉపయోగపడే చట్టాలనే తీసుకరావాలి

**సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళిందర్ ఖాన్**



జన్నారం, ఆగస్టు 06 (విజన్ అంధ్ర) : ఏ ప్రభుత్వాలైన ప్రజలకు ఉపయోగపడే చట్టాలను మాత్రమే తీసుకరావలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళిందర్ ఖాన్ అన్నారు. అటవీశాఖ అధి కారులు జన్నారం మండలం మీదుగా భారీ వాహ నాల రాకపోకలకు విధించిన నిషేధాన్ని ఎత్తివేయా లని మండలకేంద్రంలో సామాజిక కార్యకర్త శ్రీరాము ల భూమాచారి, బిజెపి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బద్రి నాయక్ లు చేస్తున్న రిలే నిరాహార దీక్షకు బు ధవారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ తరుపు న కళిందర్ సంపూర్ణ మద్దతు తెలిపి దీక్షలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రా ష్ట్ర అటవీశాఖ జారి చేసిన చట్టం ప్రకారం జన్నా రం, కడెం, దండేపల్లి మండలాలు అభివృద్ధికి ఆమ డ దూరం చేరాయని భారీ వాహనాల రాకపోకల ను నిలిపివేయడం ములంగా నిత్యావసర వస్తువు ల ధరలు విపరీతంగా పెరగడమే కాకుండా నిర్మాణ రంగాలలో వివిధ వృత్తుల్లో పనిచేస్తున్న కార్మికుల కు కనీస పనులు దొరకక వారి కుటుంబాలు రోడ్డు న పడే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. ముఖ్యంగా ఈ మండలాలు వ్యవసాయ మండలా లు కావడం వల్ల విత్తనాలు, ఎరువులు రేట్లు విపరీ తంగా పెరిగి రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఏ ప్రభుత్వాలైనా ప్రజలకు ఉపయోగ పడే చట్టాలను మాత్రమే తేవాలే కానీ ప్రజావ్యతిరే క చట్టాల ద్వారా ప్రజాల జీవితాలను భగ్నం చే యకూడదని ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టు కొని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను త క్షణమే రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ తరుపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యద ర్శి దాసరి తిరుపతి జిల్లా సమితి సభ్యులు దేవి పోచన్న తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం, ఆగస్టు -06:( విజన్ ఆంధ్ర) యువతకు ఏ.టి.సి. కోర్సులతో ఉపాధి ఉద్యోగాలకు భరోసా లభిస్తుందని, జిల్లాలోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఖమ్మం టేకులపల్లిలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థను అప్ గ్రేడ్ చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏటీసీ నూతన భవనంలో ఏర్పాటు చేస్తున్న అత్యాధికమైన మిషనరీలను పరిశీలించారు. పరికరాల పనితీరును ట్రైనర్స్, అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు, యువతకు కావలసిన సౌకర్యాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ఐటీఐలు ఇప్పుడు కొత్త సాంకేతికత తో అత్యాధునిక వసతులు, ల్యాబ్లు, టాటా టెక్నాలజీస్ సహకారం తో యువతకు నైపుణ్యంతో కూడిన శిక్షణను అందించనున్నట్టు తెలిపారు. పలు రకాల మెషనరీపై రియల్ టైం ప్రాక్టికల్ ట్రైనింగ్, ఇంతకుముందు ఎప్పుడూ లేనటువంటి అత్యాధునిక పరికరాలతో శిక్షణ ఉంటుందని అన్నారు. మారుతున్న కాలంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు నిష్ణాతులైన ట్రైనర్ల పర్యవేక్షణలో శిక్షణ ఇస్తామని, మెషనరీపై పనిచేస్తూనే పని నేర్చుకుంటారు అవకాశం కలుగుతుందని తెలిపారు. ఉద్యోగాలకు లేదా సొంత వ్యాపారం చేసుకోవడానికి వీలుగా రూపొందించిన పలు కోర్సులు, ఇండస్ట్రీ అవసరాలకు తగిన విధంగా డిజైన్ చేసిన పూర్తిస్థాయి శిక్షణ అందిస్తామని వివరించారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏ.టి.సీ. కోర్సులు పొందేందుకు అర్హులని అన్నారు. ఈ కోర్సులతో మల్టి నేషనల్ కంపెనీలలో ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు. ప్రస్తుతం మార్కెట్ డిమాండ్ ప్రకారం టాటా కన్సల్టెంట్స్ వారితో సమన్వయం చేసుకొని ఈ కోర్సులను డిజైన్ చేశామని అన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని కోర్సులలో జాయిన్ కావాలని కలెక్టర్ కోరారు. నూతనంగా ఏటీసీ కోర్సులకు సంబంధించి ప్రాక్టికల్స్ నిర్వహణకు అవసరమైన పరికరాలను నూతనంగా నిర్మించిన భవనంలో అమర్చడం వలన విద్యార్థులకు మరింత నాణ్యమైన బోధన అందుతుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, శిక్షకులు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## వసతి గృహాల నిర్మాణం ఆలస్యం చేస్తే ఆందోళనకు సిద్ధం: ఎస్ఎఫ్ఐ హెచ్చరిక




చేవెళ్ల,ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర):నూతన వసతి గృహాలు నిర్మించకపోతే తీవ్ర పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు ఎర్రవల్లి శ్రీనివాస్, కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ లు అన్నారు. ప్రభుత్వ ఎస్సీ బాలికల, బాలుర కళాశాలలకు నూతన వసతి గృహాలు వెంటనే నిర్మించాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో బుధవారం చేవెళ్ల ఆర్డీఓ కార్యాలయం ఎదుట భారీగా ధర్నా నిర్వహించి ఆర్డీవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు ఎర్రవల్లి శ్రీనివాస్, కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ మాట్లాడుతూ... 2018లో మంజూరైన వసతి గృహాలు ఇప్పటివరకు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇస్తున్న అద్దె సరిపోకపోవడం వల్ల భవన యజమానులు సహకరించడం లేదని, దీనివల్ల హాస్టల్స్ మూతపడే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ పరిస్థితులు విద్యార్థుల విద్యా హక్కును భంగపెట్టేలా ఉన్నాయని, ఇప్పటికే వసతి సౌకర్యాల లేమితో అనేకమంది ఫస్ట్ ఇయర్ విద్యార్థులు చదువు మానేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి, శాశ్వత నూతన వసతి గృహాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. చేవెళ్ల ఎస్సీ నియోజకవర్గం అయినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే, అధికారులు సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే భవనాలు పూర్తి చేయకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్ గౌడ్, ఉపాధ్యక్షుడు యశ్వంత్, నాయకులు మాల చందు, మణి గౌడ్, భరత్, సాయిచరణ్, వినీత్, సన్నీ గౌడ్, రాము, అభిరామ్, విష్ణు, వేణు తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లును ఆమోదించాలి

**-సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్**



సిద్దిపేట , జూలై 6, విజన్ ఆంధ్ర : కేంద్ర ప్రభుత్వం బిసి బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేస్తూ రాష్ట కాంగ్రెస్ ప్రభుత్వము ఢిల్లీలో చేపట్టిన బిసి ధర్నాను విజయవంతం చేస్తామని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించనున్న బిసి ధర్నాలో పాల్గొనాలని సీఎం రేవంత్రెడ్డి మంత్రులు వివేక్ , పొన్నం ప్రభాకర్, సూచనల మేర కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో చేయని విధంగా బిసి కులగణన చేసి బిసి బిల్లును వెంటనే ఆమోదించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్రానికి బిల్లును పంపించారని అన్నారు. కానీ ప్రధానమంత్రి మోడీ బిల్లు ఆమోదించకుండా కాలయాపన చేస్తున్నారు అని అన్నారు. ముస్లింలకు రిజర్వేషన్ పెరుగుతుందని ఆరోపణలు చేస్తూ మోడీ ప్రభుత్వం బీసీ బిల్లును వ్యతిరేకిస్తున్నది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి ఏ వర్గమూ మీద ప్రేమ లేదు అని కేవలం అదానీ అంబానీలా మీద ఎక్కడలేని ప్రేమ చూపిస్తున్నాడు అని అన్నారు. బిసిల పట్ల మోడీ కి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో బయటపడింది అని అన్నారు. బిసిల వర్గానికి కట్టుబడి ఉండి బిసి అభివృద్ధి అభ్యున్నతి కోసం వెంటనే బిల్లు ను ఆమోదించాలి అని అన్నారు. కేంద్రం ప్రభుత్వం ప్రధానమంత్రి మోడీ మెడలు వచ్చి బిల్లు పాస్ చేయిస్తాం అని అన్నారు. పార్లమెంటులో బిల్లు ఆమోదించాలి అని రాహుల్ గాంధీ, ఖర్గే, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ ల ఆధ్వర్యంలో పోరాటం చేస్తాం అని అన్నారు. ఇప్పటికైనా మోడీ బిసి ప్రజల అభ్యున్నతి దృష్టిలో పెట్టుకుని బిల్లును పార్లమెంట్ లో పాస్ చేయించాలి అని అన్నారు. గయాజుద్దీన్, హర్షద్, ఆలకుంట మహేందర్, మల్లేశం, రఘు, గోవర్ధన్, రాజు, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# నకిరేకల్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని 20 శాతానికి తీసుకురావాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నల్లగొండ ఆర్ సి , ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర): ఈనెల 13 నాటికి నకిరేకల్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని 20 శాతానికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.బుధవారం ఆమె కేతేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని ఎంపీడీవోలు, తహశీల్దార్లు,ఏపిఎంలతో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సమీక్ష నిర్వహించారు.నియోజక వర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి తక్కువ శాతం ఉన్న మండలాలు ఈ నెల 13 నాటికి కనీసం 20 శాతం పురోగతి తీసుకురావాలని చెప్పారు. పురోగతి తక్కువగా ఉండడానికి గల కారణాలను విశ్లేషించగా ఇసుక సమస్య ఉందని,ఎం పి డి వోలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఇసుక ,మెటల్, రా మెటీరియల్ సమస్యలు రాకుండా తహసిల్దార్లు పరిష్కరించాలని చెప్పారు. "మన ఇసుక మన వాహనం" ద్వారా ఇసుకను ఇచ్చే విధంగా చూడాలని, ఏ రీచ్ నుండి ఎంత ఇసుకని ఇస్తున్నారో మ్యాపింగ్ చేయాలని, ఈ విషయంలో ఆర్డీవో ఏ మండలం నుండి ఎక్కడ ఇసుక ఇవ్వాలో నిర్ణయించాలని చెప్పారు. ఇండ్లు మంజూరై నిర్మాణం చేసుకోలేని అతి బీదవారిని గుర్తించి స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల ఋణం ఇచ్చేందుకు గుర్తించిన లబ్ధిదారుల జాబితాను ఈ నెల 8లోగా బ్యాంకులకు పంపించే బాధ్యత ఏపీఎంలపై ఉందని అన్నారు. ఎవరైనా స్వయం సహాయక మహిళా సంఘాలలో సభ్యత్వం లేని వారు ఉంటే వారిని వెంటనే సభ్యులుగా నమోదు చేసుకుని వారికి లోన్ వచ్చేలాగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల బాధ్యత అందరిదని, ఈ విషయంలో తహసిల్దారులు, ఎంపీడీవోలు చొరవ తీసుకోవాలని, ముఖ్యంగా లక్ష రూపాయల రుణం ఇప్పించే విషయంలో కచ్చితంగా పురోగతి తీసుకువచ్చేలా ఏపిఎంలు పనిచేయాలన్నారు. వన మహోత్సవం కింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని ,భూభారతి దరఖాస్తులను కలెక్టర్ సమీక్షించారు. గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, జడ్పీ సీఈఓ శ్రీనివాసరావు, నల్గొండ ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి లు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ఘనంగా తెలంగాణ సిద్ధాంతకర్త"ప్రొఫెసర్ జయశంకర్ 90 వ జయంతి మహోత్సవం



నేరేడుచర్ల ఆగస్టు 06 విజన్ ఆంధ్ర పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు "తెలంగాణ సిద్ధాంతకర్త"ప్రొఫెసర్ జయశంకర్ 90 వ జయంతి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఉపాధ్యాయులు విద్యార్థులు కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ తెలంగాణ సాధనకోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు కొత్తపల్లి జయశంకర్ సార్ అని కొనియాడారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి వీరబాబు ఎన్ సైదులు రషీద్ ఖాన్ జానకిరాములు శౌరి వెంకటేశ్వరరావు అన్నపూర్ణ నరసింహ రావు నాగమణి హఫ్రూన్ ఎన్ వి భానుమతి జానయ్య కొనతం వెంకటరెడ్డి యాదగిరి రామ్మూర్తి శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసరావు లాల్ సాహెబ్ సరస్వతి వినోద్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# ప్రొఫెసర్ జయశంకర్ జీవితం తెలంగాణకే అంకితం



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని బుధవారం రోజున బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో నిర్వహించారుఈ సందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ..స్వరాష్ట్ర సాధనే ధ్యేయంగా బతికిన మహనీయుడు జయశంకర్ సర్తెలంగాణ తొలి దశ ఉద్యమకారుడు, మలిదశ ఉద్యమానికి దిక్సూచిగా నిలిచిన సిద్ధాంతకర్త జయశంకర్ సర్ పుట్టుక నీది, చావు నీది, బతుకంతా తెలంగాణది అని నమ్మి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు జీవితాన్ని త్యాగం చేసిన మహనీయులు జయశంకర్ సర్ తెలంగాణ సమాజాన్ని ఉద్యమ బాటలో నడిపిన గొప్ప వ్యక్తి జయశంకర్ సర్కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి, నన్నపునేని నరేందర్ , కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి , కార్పొరేటర్లు చెన్నం మధు, సంకు నర్సింగ రావు, నాయకులు జనార్దన్ గౌడ్, పులి రజినీకాంత్, నాయీముద్దీన్, జానకిరాములు, వినీల్ రావు, దేవమ్మ, తస్లీమా, ఇస్మాయిల్, ఖలీల్, రమేష్, మహమూద్, విజయ్ రెడ్డి, రామ్ చందర్, శేఖర్, రాజేందర్, శరత్, రాకేష్ యాదవ్, రాజ్ కుమార్, మనోజ్, శ్రీకాంత్, రాజు, శ్యామ్ రెడ్డి, ప్రభాకర్, అనిల్, సలాం అబ్దుల్, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ జాతిపితకు ఘనంగా జయంతి నివాళులు అర్పించిన బీసీ సమాజ్..

మహబూబ్ నగర్ (విజన్ ఆంధ్ర) ప్రొఫెసర్ జయశంకర్ గారి జన్మదిన సందర్భంగా పద్మావతి కాలనీ లోని గ్రీన్ బెల్ట్ దగ్గర బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ మరియు వివిధ కుల సంఘ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త, స్వరాష్ట్ర సాధన కోసం జీవిత మొత్తం త్యాగం చేసిన త్యాగశీలన్నారుతెలంగాణ తొలి దశ ఉద్యమానికి ఊపిరి పోసి మలిదశ ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచాడని, 1969 తెలంగాణా ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న వ్యక్తి జయశంకర్ అని 1952 లో నాన్ ముల్కీ ఉద్యమంలో అలాగే సాంబార్ ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొని మరియు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పుస్తకాలు రాసి తెలంగాణలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేసిన గొప్ప మహానుభావుడు జయశంకర్ అన్నారు. జయశంకర్ తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేసిన గొప్ప త్యాగశీలన్నారు. విదేశాల్లో తెలంగాణ ఉద్యమాన్ని నడిపి తెలంగాణ ఉద్యమాన్ని గల్లీ నుంచి ఢిల్లీదాకా, ఢిల్లీ నుంచి అమెరికా దాకా వ్యాప్తిచేయడంలో ఆయన పాత్ర మరవలేనిదనీ, విద్యార్థి దశ నుంచే తెలంగాణకు జరుగుతోన్న అన్యాయాల పట్ల, అసమానతల పట్ల తీవ్రంగా పోరాటం చేసి, విశాలాంధ్ర ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ మొదటి ఎస్సార్సీ కమిషన్ ముందు హాజరై తెలంగాణ వాణిని బలంగా వినిపించిన మేధావి కొత్తపల్లి జయశంకర్ అని అధ్యాపకునిగా పరిశోధకుడిగా ఆయన ఏం చేసినా తెలంగాణ కోణంలోనే నిత్యం ఆలోచించి ఆచరించే మహనీయుడు అని శ్రీనివాస్ సాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, ఎంబీసీ నాయకులు శేఖరా చారి, జాంగ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం, బీసీ జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్న ముదిరాజ్, నాయి బ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, బీసీ సమాజ్ జడ్చర్ల నియోజకవర్గం కన్వీనర్ నాగోజి తదితరులు పాల్గొన్నారు

# నేషనల్ క్రష్ చిట్టి చెల్లెలు..భవిష్యత్ లో హీరోయిన్!




నేషనల్ క్రష్ రష్మికా మందన్నా పరిచయం అవసరం లేని పేరు. పాన్ ఇండియాలో అమ్మడిప్పుడో సంచలనం. వరుస విజయాలతో ఓ బ్రాండ్ గా మారింది. తెలుగు, హిందీలో ఎంత మంది హీరోయిన్లు ఉన్నా? రష్మిక మాత్రం సంథింగ్ స్పెషల్ గా మార్కెట్ లో వెలిగిపోతుంది. స్టార్ హీరోలే అమ్మడితో కలిసి నటించడానికి క్యూ కడుతున్నారు. భవిష్యత్ లో మరిన్ని శిఖరాలను అధిరోహించడం ఖాయంగా కనిపిస్తోంది. ప్రస్తుతం వరుస ప్రాజెక్ట్ లతో బిజీగా ఉంది. మార్కెట్ కు తగ్గట్టు పారితోషికంగా భారీగానే అందుకుంటుంది. కెరీర్ పరంగా కొన్నాళ్ల పాటు చూసుకునే పనిలేదు. ఇక ఖాళీ సమయం దొరికిందంటే కుటుంబంతో అంతే ఆస్వాదిస్తుంది. మామ్ -డాడ్ తో ఉన్న వీడియోలను నెట్టింట పోస్ట్ చేస్తుంది. అయితే ఈ అమ్మడికి ఓ చిట్టి చెల్లెలు ఉందన్నది? పెద్దగా ఎవరికీ తెలియదు. చిట్టి చెల్లెలు అంటే ఏకంగా మేక పిల్ల ఎక్కించుకుని మరీ తిప్పేంత చెల్లెలు ఉంది? అన్నది ఇప్పుడే బయటకు వచ్చింది. రష్మిక వయసు 29 సంవత్సరాలు కాగా...చెల్లితో వయసు వ్యత్యాసం 16 ఏళ్లు ఉంది. ఈ విషయాన్ని రష్మిక స్వయంగా తెలిపింది. ఆ చిట్టి చెల్లి పేరు షీమన్. చెల్లెలు రష్మికకు తల్లితో సమానంగా భావిస్తుంది. తన అవసరాలన్ని అక్కగా తానే చూసుకుంటుంది. చెల్లి ఏం కోరుకున్నా క్షణాల్లో తెచ్చి ముందు పెట్టేంత ప్రేమ అక్కలో ఉంది. ఇప్పటి వరకూ చెల్లికి ఇచ్చిన బహుమతులు ఎన్నో. అలాగని అనవసరమైన వస్తువులు కోరితే మాత్రం కొననంటోంది. అది అవసరమా? కాదా? అన్నది నిర్ధారించుకున్న తర్వాతే దానిపై ఖర్చు పెడతానంటోంది. పెద్దాయ్యాక హీరోయిన్ అవుతానని చెప్పిందిట. రష్మిక కూడా అందుకు తన నుంచి అన్నిరకాల సహాయం అందుతుందని భరోసా కల్పించిందిట. చదు వులో కూడా షీమన్ ముందుంటుందని...తెలివైన పిల్లగానే చెప్పుకొచ్చింది రష్మిక. అలాగే ఇంటిల్లాపాది కలిసి చూసింది నాలుగు సినిమాలేనట. రష్మిక ఇండస్ట్రీకి వచ్చిన తర్వాత నటిగా బిజీ అవ్వడంతో కుటుంబంతో కలిసి సినిమా చూసే సమయం లేకుండాపోయిందని తెలిపింది.

# మధుప్రియ ఇంట పెళ్లి సందడి..హల్దీ వేడుకలలో తెగ రచ్చ చేశారుగా..!




ప్రముఖ ఫోక్ సింగర్ మధుప్రియ ఇంట పెళ్లి హంగామా మొదలైంది. తన చెల్లి శ్రుతిప్రియ పెళ్లి వేడుకలకి సంబంధించిన అన్ని పనులని స్వయంగా మధుప్రియే చూసుకుంటూ, కుటుంబంలో ఆనందాన్ని నింపుతోంది. ఇటీవలే చెల్లి నిశ్చితార్థాన్ని ఘనంగా నిర్వహించిన మధుప్రియ.. ఇప్పుడు పెళ్లి పనుల్లో కూడా బిజీ అయిపోయింది. ఆగష్టు 5న ప్రీ వెడ్డింగ్ వేడుకలో భాగంగా హల్దీ ఫంక్షన్ అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకలో చెల్లితో కలిసి మధుప్రియ తీన్మార్ స్టెప్పులతో అందరినీ అలరించింది. ఆ సందర్భంలో తీసిన ఫొటోలు, వీడియోలు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేస్తూ.. “మా చెల్లి పెళ్లి కూతురయ్యింది!” అంటూ తన ఆనందాన్ని వ్యక్తం చేసింది. ప్రస్తుతం ఈ వీడియోలు, ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు మధుప్రియ చెల్లికి ముందస్తు శుభాకాంక్షలు చెబుతున్నారు. తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన మధుప్రియ, చిన్నతనంలో ఓ స్టేజ్ షోలో ‘ఆడపిల్లనమ్మా’ పాట పాడి ఒక్కసారిగా పాపులర్ అయ్యింది. అప్పుడు ఆమె వయస్సు కేవలం 10 ఏళ్లు మాత్రమే. 2011లో ‘దగ్గరగా దూరంగా’ సినిమాలో “పెద్దపులి” పాటతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. అప్పటి నుంచి ఫిదా, సరిలేరు నీకెవ్వరు, బంగార్రాజు, సాక్ష్యం, టచ్ చేసి చూడు, లైలా, సంక్రాంతికి వస్తున్నాం వంటి ఎన్నో చిత్రాల్లో పాడింది. ముఖ్యంగా ఈ ఏడాది విడుదలైన ‘సంక్రాంతికి వస్తున్నాం’ సినిమాలో గోదారి గట్టుమీద పాటను మధుప్రియ ఆలపించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. మేల్ వర్షన్ లో రమణ గోగుల పాడిన ఈ పాటకు, లేడీ వర్షన్ లో మధుప్రియ చక్కటి ప్రాణం పోసింది. ఇక 18ఏళ్ల వయసులో శ్రీకాంత్ అనే వ్యక్తిని వివాహం చేసుకున్న మధుప్రియ, కొంతకాలానికి విడాకులు తీసుకుంది. ప్రస్తుతం తల్లిదండ్రులతో కలిసి జీవితం గడుపుతోంది. ఇప్పుడు తన చెల్లి పెళ్లి వేడుకతో మధుప్రియ నెట్టింట తెగ హంగామా చేస్తుంది. మధుప్రియ చెల్లెలి పెళ్లి వేడుకలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారుతున్నాయి. మరి పెళ్లి రోజు వేడుకల్లో మధుప్రియ ఇంకెన్ని జోష్ పెర్ఫార్మెన్స్‌లతో మెప్పిస్తుందో చూడాలి!

# కార్తి లాంటి టైర్ 2 హీరోతో అవసరమా లోకేష్ సమాధానమిదే



డైరెక్టర్ లోకెష్ కనగరాజ్ తమిళ్ లో సెన్సెషనల్ దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. లోకేష్ కనగరాజ్ యూనివర్స్ అనే ఓ సిరీస్ ను క్రియేట్ చేసి ఆయన వరుసగా సినిమాలు తెరకెక్కిస్తున్నారు. ఖైదీ, విక్రమ్, లియో సినిమాలు అందులో భాగంగా వచ్చినవే. అయితే ఆయన తాజాగా తెరకెక్కించిన కూలీ మాత్రం ఎల్ సీయూలో భాగం కాదని ఇప్పటికే చెప్పారు.రజనీకాంత్ హీరోగా లోకేష్ తెరకెక్కించిన కూలీ ఆగస్టు 14న గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో మూవీటీమ్ ప్రమోషన్స్ లో బీజీగా ఉంది. అందులో భాగంగా దర్శకుడు లోకేశ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఇందులో తన తదుపరి చిత్రం ఖైది 2 గురించి లోకేష్ కు ఓ ప్రశ్న అధిగారు. ఆయన ఇప్పటివరకు కమల్ హాసన్, విజయ్, రజనీకాంత్ లాంచి బడా హీరోలతో పనిచేసిన తర్వాత కార్తీ లాంటి టైర్ 2 హీరోతో సినిమా చేయడంతో తన స్టార్ వ్యాల్యూ తగ్గిపోతుందా అని అడిగారు.దీనికి లోకేశ్ సమాధానమిచ్చారు. నేను ఎవరో ఈ ప్రపంచానికి తెలియనప్పుడు కార్తి సార్ నాకు, నా టాలెంట్ చూపించుకోడానికి అవకాశం ఇచ్చారు. అందుకే నా దృష్టిలో ఆయన పెద్ద స్టార్ హీరోనే. నాపై ఆయనకున్న నమ్మకమే నన్ను ఈ రోజు నేను ఉన్న స్థితిలో నిలబెట్టింది. ఖైదీ 2 తో నేను ఆయనకు భారీ హిట్ ఇస్తానని బలమైన నమ్మకంతో ఉన్నాను.లోకేష్ దర్శకత్వం వహించిన తొలి సినిమా ఖైదీ. 2019లో విడుదలైన ఈ సినిమా భారీ విజయం దక్కించుకుంది. ఈ స్టోరీతో ఇండస్ట్రీ అంతా తన వైపునకు తిప్పుకున్నాడు లోకేష్. ఈ సినిమాలో కార్తి ఖైదీగా కనిపిస్తారు. మాదకద్రవ్యాల సిండికేట్లతో జరిగిన వివాదంలో తన కూతుర్లను కలుసుకునే పాత్రలో కనిపిస్తారు.ఈ సినిమా సక్సెస్ తోనే లోకేష్ యూనివర్స్ కు పునాది పడింది. అయితే ఖైదీ 2 విషయంలో లోకేష్ కు కార్తిపై ఉన్న గౌరవం కనిపిస్తుంది. ఆయనకు లైఫ్ ఇచ్చిన హీరోను ఎంత గౌరవిస్తున్నాడో తెలుస్తోంది.

# సినిమా



# ఫ్లాపులతో కొట్టుమిట్టాడుతున్న మృణాల్..



హిందీ టీవీ సీరియల్ నటిగా కెరియర్ ఆరంభించి, ఆ తర్వాత నటిగా గుర్తింపు సొంతం చేసుకుంది మృణాల్ ఠాకూర్. తెలుగులో హను రాఘవపూడి దర్శకత్వంలో.. మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో నేరుగా తెలుగులో నటించిన తొలి చిత్రం సీతారామం. ఈ సినిమాలో సీత పాత్రలో చాలా అద్భుతంగా ఒదిగిపోయి నటించింది మృణాల్ ఠాకూర్. తెలుగులో మొదటి సినిమానే అయినా.. ఆ సినిమాలోని పాత్రతో తెలుగువారి హృదయాలను దోచుకుంది.పైగా తెలుగు ఆడియన్స్ ఈమెను ఓన్ చేసుకున్నారు. తర్వాత నాచురల్ స్టార్ నాని హీరోగా నటించిన హాయ్ నాన్న సినిమాలో కూడా నటించి మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. ఆ తర్వాత విజయ్ దేవరకొండ హీరోగా వచ్చిన ది ఫ్యామిలీ స్టార్ సినిమాలో కూడా కథానాయికగా నటించింది కానీ ఈ సినిమా పెద్దగా వర్కౌట్ కాలేదు. ఇక ఈ సినిమా తర్వాత ఈమెకు తెలుగులో అవకాశాలు రాలేదు. పైగా దాదాపు ఐదు సంవత్సరాల సినీ కెరియర్లో రెండు చిత్రాలు తప్ప మరో సినిమా ఈమెకు విజయాన్ని అందించలేదు. అటు కథానాయికగా ఎదిగిన బాలీవుడ్ లో కూడా వరుసగా ఎదురు దెబ్బలు తగులుతూనే వచ్చాయి. 2019లో హృతిక్ రోషన్ హీరోగా నటించిన సూపర్ 30 సినిమాతో మంచి బ్రేక్ అందుకున్న ఈమె.. ఆ తర్వాత ఒక్క సినిమాతో కూడా సక్సెస్ అందుకోలేకపోయింది. సూపర్ 30 తరువాత బాలీవుడ్ లో తూఫాన్, బాట్లా హౌస్, జెర్సీ, సెల్ఫీ, గుమ్రా, ఆంఖ్ మిచోలి, పిప్పా ఇలా పలు చిత్రాలు చేసింది. కానీ వరుస పరాజయాలే పలకరించాయి. ఇక ఇప్పుడు సన్నాఫ్ సర్దార్ 2లో కూడా నటించింది. అజయ్ దేవగన్ హీరోగా నటించిన ఈ సినిమా కూడా గత శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాకు ప్రీ రిలీజ్ బస్ పెద్దగా లేకపోవడం వల్ల ఓపెనింగ్స్ రాలేదు. టికెట్ పై 50% ఆఫర్ పెట్టినా కూడా తొలిరోజు థియేటర్లలో జనం కనిపించకపోవడం, పైగా డివైడ్ టాక్ రావడంతో కలెక్షన్లు కూడా సాధించలేకపోయింది. దాంతో వారంలోపే డిజాస్టర్ మూవీగా తేలిపోయింది ఈ సినిమా.

# నాని టైర్-2 హీరోనా? అంతకుమించా?



టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని ఇప్పుడు ఓ రేంజ్ లో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. వరుస హిట్స్ తో ఫుల్ జోష్ లో ఉన్న ఆయన.. ఇప్పుడు మరిన్ని సినిమాలతో బిజీగా ఉన్నారు. క్రేజీ ప్రాజెక్టులు తన లైనప్ లో చేర్చుకుంటున్నారు. రీసెంట్ గా హిట్-3తో వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ ను సొంతం చేసుకున్న నాని.. అంతకుముందు హ్యాట్రిక్ సాధించారు. దసరా మూవీతో మంచి హిట్ సొంతం చేసుకున్న నేచురల్ స్టార్.. ఆ తర్వాత హాయ్ నాన్న మూవీతో మెప్పించారు. మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. అనంతరం సరిపోదా శనివారంతో ఇంకో హిట్ ను సాధించారు. ఇప్పుడు హిట్-3తో వరుసగా నాలుగో విజయాన్ని అందుకున్నారు. ఇప్పుడు ప్యారడైజ్ మూవీలో నటిస్తూ బిజీగా ఉన్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా.. నాని కెరీర్ లోనే హైయెస్ట్ బడ్జెట్ తో రూపొందుతోంది. వచ్చే ఏడాది మార్చి 26న రిలీజ్ కానున్న ఆ మూవీపై ఇప్పటికే ఆడియన్స్ లో భారీ అంచనాలు ఉన్నాయి. రీసెంట్ గా లీక్ అయిన నాని లుక్.. వాటిని మరింత పెంచింది. హైదరాబాద్ బ్యాక్ డ్రాప్ లో గ్యాంగ్ స్టర్ డ్రామాగా రూపొందనుంది. ఆ సినిమాతో కూడా హిట్ అందుకుంటారని అంతా అప్పుడే ఫిక్స్ అయిపోయారు. అదే సమయంలో టాలీవుడ్ టైర్-2 హీరోల్లో నాని ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు. అనేక విషయాల్లో నాని టాప్ లో ఉన్నారు. కొంతకాలంగా ఆయన నటిస్తున్న సినిమాలు అన్ని.. స్ట్రాంగ్ ఓపెనింగ్స్ సాధిస్తున్నాయి. బలమైన బాక్సాఫీస్ పుల్ ను చూపిస్తున్నాయి. ఓవర్సీస్ లో కూడా మిలియన్ డాలర్ మార్క్ క్రాస్ చేస్తున్నాయి. అక్కడ కూడా నానికి మంచి ఫ్యాన్ బేస్ ఉంది. దీంతో ఆయన నటించిన సినిమాలు ఫారిన్ లో కూడా సాలిడ్ కలెక్షన్స్ సాధిస్తున్నాయి. ముఖ్యంగా నేచురల్ స్టార్ సినిమాలు మినిమమ్ గ్యారంటీ అంతా ఫిక్స్ అయ్యేలా క్రేజ్ సంపాదించుకున్నారు. వర్త్ బుల్ మూవీస్ అనేలా స్టాంప్ వేసుకున్నారు. అదంతా ఆయన స్క్రిప్ట్ సెలక్షన్ వల్లే అని చెప్పాలి. ఎందుకంటే ప్రేక్షకులు భావోద్వేగపరంగా కనెక్ట్ అయ్యే కథలు మాత్రమే నాని ఎంచుకుంటున్నారు. అటు కమర్షియల్ గా.. ఇటు కంటెంట్ బేస్డ్ గా సమతుల్యం చేసుకుంటున్నారు. ముఖ్యంగా యాక్టింగ్ తో మెప్పిస్తున్నారు. ఓవరాల్ గా టైర్-2లో ఎవరూ చేరుకోలేని స్టేజ్ కు చేరుకున్నారని అంతా అంటున్నారు. అదే సమయంలో టైర్-2 కాదు.. నాని టైర్ -1 హీరో అనే చెప్పాలి. సెకెండ్ టైర్ నుంచి ఎప్పుడో ఫస్ట్ టైర్ కు వెళ్లిపోయారు. వరుస హిట్స్ తో తన రేంజ్ ను పెంచుకున్నారు. అందుకే ఇప్పుడు ఆయన టైర్-2 హీరో కాదు.. అంతకుమించే. అయితే నానికి మాత్రం టైర్-2, టైర్-1 వంటి పదాలు అస్సలు నచ్చవన్న విషయం తెలిసిందే.

# అందుకోసమే అయితే పొలం పనులు చేస్తా!



సత్యదేవ్ కెరీర్ జర్నీ గురించి తెలిసిందే. క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా పరిచయమై ప్రధాన పాత్రలకు ప్రమోట్ అయిన నటుడు. వైవిధ్యమైన నటనతో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును దక్కించుకున్నాడు. లెజెండరీ చిరంజీవే సత్యదేవ్ నటనకు ఫిదా అయిన సందర్భం తెలిసిందే. ‘గాడ్ ఫాదర్’ లో విలన్ పాత్రకు చిరు యువ నటుడి ఏరికోరి మరీ తీసుకున్నారు. ఎలాంటి పాత్రైనా అవలీలగా పోషించగల నటుడు కావడంతో? ఈ తరహా అవకాశాలు అందుకుంటున్నాడు. ఇటీవలే రిలీజ్ అయిన ‘కింగ్ డమ్’లో సత్యదేవ్ కీలక పాత్రతో అలరించిన సంగతి తెలిసిందే. విజయ్ దేవరకొండకు అన్నయ్య పాత్రలో ప్రేక్షకుల్ని అలరించాడు. ప్రస్తుతం నటుడిగా కొన్ని సినిమా లతో బిజీగా ఉన్నాడు. నటుడిగా పారితోషికం కూడా మార్కెట్ ఆధారంగా అందుకుంటున్నాడు. అయితే సత్యదేవ్ ముందుకు ఓ ఇంట్రెస్టింగ్ క్వశ్చన్ వెళ్లింది. సినిమాల్లోకి రావడానికి కారణంగా ఫ్యాషన్ తోనా? పారితోషికం కోసమా? అనే ప్రశ్న ఉత్పన్నమైంది. అందుకు సత్యదేవ్ తాను కేవలం ఫ్యాషన్ తో మాత్రమే సినిమాల్లోకి వచ్చినట్లు తెలిపారు. చెప్పుకోవడానికి సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఉన్నా? మనసంతా సినిమాలపై ఉండటంతో ఉద్యోగం చేస్తూనే సినిమా ప్రయత్నాలు చేసి సక్సెస్ అయినట్లు తెలిపారు. కేవలం డబ్బు కోసమే సినిమాలను అనుకుంటే? తన ఊరి వెళ్లి పొలం పనులు చేసుకున్నా డబ్బు వస్తుందన్నారు. ఇండస్ట్రీకి వచ్చిన చాలా మంది తన లాగే ఆలోచిస్తారన్నారు. ‘డబ్బు కోసమేతే ఇంకా చాలా రంగాలున్నాయి. వాటినే ఎంచుకోకుండా ప్రత్యేకించి నటనా రంగాన్ని ఎందుకు ఎంచుకుంటారు? ఇక్కడ పేరుతో పాటు డబ్బు కూడా వస్తుంది.

## హాస్పిటల్ లో మెరుగైన సదుపాయాలు కల్పించాలని డిఎంహెచ్ఓ పి చంద్రశేఖర్ కి వినతి....



నేరేడుచర్ల ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర): నేరేడుచర్ల గవర్నమెంట్ హాస్పిటల్ సందర్శించడానికి వచ్చిన సూర్యాపేట జిల్లా డి ఎం హెచ్ ఓ పి చంద్రశేఖర్ కి మెరుగైన సదుపాయాలు కల్పించాలని బిఆర్ యస్ రాపోలు నవీన్ కుమార్ వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ హాస్పిటల్ లో మెరుగైన సదుపాయాలు కల్పించాలని ఎప్పుడు యన్ ఎస్ బాటిల్ లాంటి చిన్న చిన్న ఎక్విప్మెంట్ అందుబాటులో ఉంచాలని దవాఖానలో లేని పరికరాలను వెంటనే ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు. గతంలో ఈ దవాఖానలో 80 శాతం సాధారణ ప్రసవాలు జరిగితే, నేడు ప్రసవాల సంఖ్య తగ్గిందన్నారు. మందులు ప్రైవేట్‌లో తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉందని డైరెక్ట్ గా అధికారులే స్టాక్ లేదు ఏది కావాలన్నా బయటనుండి తెచ్చుకోవాలి అని పేషంట్లతో అనడం చాలా బాధాకరం అని అటువంటి సిబ్బంది పై వెంటనే చర్యలు తీసుకోవాలి అని డి ఎం హెచ్ ఓ ని కోరారు ఈ కార్యక్రమం లో బిఆర్ యస్ ముస్లిం మైనారిటీ పట్టణ అధ్యక్షులు ఎస్ కే హుస్సేన్ సారెడ్డి సుబ్బారెడ్డి షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు

## కోలూర్ తాండాలో భారతీయ కిసాన్ సంఘ్ కమిటీ ఎన్నిక

తానూర్,ఆగస్టు 06(విజన్ ఆంధ్ర): రైతుల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంచడమే లక్ష్యమని భారతీయ కిసాన్ సంఘ్ తానూర్ మండల అధ్యక్షుడు జగన్ , ఉపాధ్యక్షుడు కె. రవిందర్ రెడ్డి తెలిపారు,బుధవారం మండల కేంద్రంలోని కోలూర్ తాండాలో రైతుల తో సమావేశం నిర్వహించి బీకేఎస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు, అధ్యక్షుడిగా జె.సాయినాథ్, ఉపాధ్యక్షుడిగా ఆర్. సాయిరాం, కార్యదర్శి గా జె. జ్ఞానేశ్వర్, రాజు తోపాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు,ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు మాట్లాడారు, మండలంలోని ఆయా గ్రామాల్లో రైతు కమిటీల ఏర్పాటు చేస్తామన్నారు, రైతుల సమస్యలపై పోరాడేందుకు రైతులంతా సంఘటితం కావాల్సిన అవసరముందని పేర్కొన్నా రు, గ్రామాలలో విద్యుత్ సమస్యలు పరి ష్కరించేలా కృషి చేస్తామని చెప్పారు,ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదని అన్నారు,ఈ కార్య క్రమంలో ప్రధాన కార్యదర్శి పి.సాయినాథ్,బి.కిరణ్, రైతులు పాల్గొన్నారు.

# ఫోన్ కొట్టేసి.. అకౌంట్ ఖాళీచేసి.....!!



## సైబర్ నేరగాళ్ల నయా దందా..... పనిచేయని పోలీస్ అవగాహన ప్రచారం... సైబర్ నేరగాళ్ల పై పోలీసులను ఆశ్రయిస్తున్న బాధితులు..... అప్రమత్తంగా ఉండండి.. మేడిపల్లి సీఐ గోవింద రెడ్డి..

మేడిపల్లి,ఆగస్ట్ 06(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : పోలీసులు ఎంత అవగాహన కల్పిస్తున్నా.. సైబర్? నేరగాళ్ల చేతిలో చిక్కుకునే వారి సంఖ్య మాత్రం తగ్గడం లేదు. రోజూ ఏదో ఒకచోట ఇలాంటి ఘటనలు చూస్తూనే ఉన్నాం. అయినా జనాల్లో మార్పు రావడం లేదు. చదువుకున్న వారు, విద్యావంతులూ ఇందుకు మినహాయింపేమీ కాదు. తాజాగా దేశంలో సైబర్? నేరాలు ఐదు రెట్లు పెరిగినట్లు పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ మధ్య కాలంలో సైబర్ నేరగాళ్ళు కొత్తమార్గాన్ని ఎంచుకున్నారు. మొబైల్ కొట్టేసి ఆపై అకౌంట్ ఖాళీ చేస్తున్నారు. ఈ తరహా కేసులు ప్రతీ పోలీస్ స్టేషన్ లలో నమోదు అవుతున్నాయి. వేల నుండి లక్షల రూపాయల వరకు బాధితుల అకౌంట్ నుండి నేరగాళ్ల తమ అకౌంట్ కు డబ్బు బదిలీ చేసుకుంటున్నారు.. వీరు ఫేక్ అడ్రస్,ఐడీ ప్రూఫ్ లతో విరుచుకు పడుతున్నారు. ఎత్తుకు పై ఎత్తులతో పోలీసులు వారి ఆట కట్టిస్తున్నే అప్రమత్తంగా ఉండండి అంటూ సూచిస్తున్నారు...

పనిచేయని పోలీస్ అవగాహన ప్రచారం...

సైబర్ మోసాలను గురించి ప్రభుత్వం, సైబర్, పోలీస్ శాఖలు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్న ప్రజల్లో దాని ప్రభావం కనిపించడం లేదు. బ్యాంకు నుంచి లింక్ రాగానే, బ్యాంకుకు వెళ్లే పని తప్పుతుందని, ఫోన్ లో వివరాలు ఇస్తే సరిపోతుందని భావిస్తూ ముందూ వెనకా ఆలోచించకుండా లింక్స్ క్లిక్ చేసి అడిగిన వివరాలు ఇస్తూ చేజేతులా కష్టపడి సంపాదించిన సొమ్మును కర్కోటకులైన సైబర్ దొంగల చేతిలో పెడుతున్నారు. ముఖ్యంగా విద్యావంతులు కూడా ఈ జాబితాలో ఉండడం మరింత ఆందోళన కలిగిస్తున్నది.

30 రూపాయలు ఆశ చూపించి లక్షలు కాజేశారు...

ఓ వ్యక్తి కూరగాయలు కొనాలని బోడుప్పల్ లో సంతకు కి వెళ్లి కూరగాయలు కొంటుంటే ఓవ్యక్తి వచ్చి 30 రూపాయలు చూపించి ఇవి మీవేనా కిందపడ్డాయి అని అడిగి అవి తీసుకునే లోపే నేరగాళ్లు అతని మొబైల్ కొట్టేస్తారు. అక్కడి నుండి ఇంటికి వెళ్ళాక మొబైల్ పోయిందని గ్రహించాడు. అప్పటికే జరగవలసిన నష్టం జరిగిపోయింది. అకౌంట్ నుండి 2 లక్షల 90 వేల రూపాయలు కొట్టేశారు. ఇతనికి యూనియన్ బ్యాంక్, హెచ్ డి ఎఫ్ సి రెండు బ్యాంక్ ఖాతాలు ఉండగా రెండిటికి ఒకే యూపీఐ నంబర్ ఉండటం తో గమనించిన నేరగాళ్ళు మొత్తం ట్రాన్సఫర్ చేసుకున్నారు. వెంటనే మేడిపల్లి సైబర్ క్రైమ్ లో పిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన సైబర్ టీమ్ వారి తరహాలో అలర్ట్ అయ్యి వారంలోపు పోయిన డబ్బులు మొత్తం తిరిగి ఇప్పించారు.

ఫోనే కదా డబ్బు ఎలా పోతాయిలే అనుకుంటే లక్షల ఖాళీ.....

ఒక వ్యక్తి ఉప్పల్ డిపో నుండి మోత్కుర్ వెళ్ళడానికి బస్సు కోసం ఎదురు చూస్తున్నాడు. బస్సు కోసం ఎదురు చేసేవాళ్లతో అక్కడ రద్దీగా ఉంది. బస్సు రాగానే బస్సు ఎక్కే సమయంలో తోపులాటలో తన మొబైల్ కొట్టేశారు. చేసేదిలేక అలానే తన ఊరికి వెళ్ళిపోయాడు. కానీ అతను తన బ్యాంక్ అకౌంట్ బ్లాక్ చేయలేదు. ఫోనే కదా పోయింది అనుకున్నాడు.నెల రోజుల తరవాత అతని అకౌంట్ నుండి 1 లక్ష,40 వేలు వేరే అకౌంట్ కి ట్రాన్సఫర్ అయినట్లు గమనించి మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశాడు.ఇతని అకౌంట్ నుండి మహారాష్ట్ర, తమిళనాడు అకౌంట్స్ కి డబ్బు బదిలీ అయినట్లు గుర్తించారు.ఈ కేసు సైబర్ టీమ్ వారు విచారణ చేస్తున్నారు.

గూగుల్ పే,ఫోన్ పే పాస్వర్డ్ ఈజీ .....90 వేలు కొట్టేశారు .....

మార్కెట్ లో టూరిజం డిపార్ట్మెంట్ లో రిటైర్డ్ అయిన వ్యక్తి కూరగాయలు కొంటుంటే అతను కొన్న ప్రతీ షాప్ వద్దకి ఒక వ్యక్తి వచ్చి ఏమి కొనకపోయినా అతనిని గమనించి పాస్ వర్డ్ నంబర్స్ తెలుసుకుని అతని మొబైల్ తస్కరించి వెంటనే వేరే షాప్స్ కి వెళ్లి అర్జెంట్ క్యాష్ కావాలి అంటూ ఒకే గల్లీలో కొన్ని షాప్స్ లలో 5 వేలు, చొప్పున ట్రాన్స్ఫర్ చేసి క్యాష్ తీసుకున్నాడు. పెద్దాయన నుండి 90 వేలు కాజేశాడు.సైబర్ క్రైమ్ కు పిర్యాదు రావడంతో విచారించి పైసలు పెద్దాయనకు ఇప్పించారు.

ప్రయాణాల్లో సైబర్ నేరగాళ్ల చేతివాటం....

నారపల్లి నుండి ఉప్పల్ కి బస్సు లో ప్రయాణిస్తున్న వ్యక్తి ఉప్పల్ కి వెళ్లి చూస్తే తన మొబైల్ పోయిందని గమనించాడు. అప్పటికే అతని అకౌంట్ నుండి 3లక్షల 90 వేలు కొట్టేశారు. కానీ గమనించిన స్థలం ఉప్పల్ పోలీస్ స్టేషన్ వెంటనే కేసు ఉప్పల్ పీఎస్ కి బదిలీ చేశారు.



### అప్రమత్తంగా ఉండండి : మేడిపల్లి సీఐ గోవింద రెడ్డి



సెల్ ఫోన్ తస్కరించి అకౌంట్ నుండి డబ్బు కాజేసిన కేసులు ఈ మధ్యకాలంలో అన్ని పోలీస్ స్టేషన్ లలో కోకోల్లోలుగా పిర్యాదులు వస్తున్నాయి. మేడిపల్లి పోలీస్ స్టేషన్లో లో ఈ తరహా కేసులు నమోదు అవుతున్నాయి. చాలా వరకు డబ్బు రీకవరి చేశాము. ఇంకా కొన్ని విచారణలో ఉన్నాయి. వృద్ధులు మార్కెట్‌లకు పోతే అప్రమత్తంగా ఉండాలి. ప్రయాణాల్లో మొబైల్ ఫోన్లు జాగ్రత్తగా చూసుకోవాలి. ఇలాంటివి జరిగిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ లలో పిర్యాదు చేసి అకౌంట్ బ్లాక్ చేసుకోవాలి.. బ్యాంక్ లో పెద్ద మొత్తం లో డబ్బు ఉంటే లిమిట్ ఆప్షన్ ఎంచుకోవాలి, సంబంధిత బ్యాంక్ టోల్ ఫ్రీ నంబర్ కి కాల్ చేసి అకౌంట్ బ్లాక్ చేయాలి.తెలియని లింకు లను ఓపెన్ చేయొద్దు. ఓటీపీ నంబర్ ఎవ్వరికీ చెప్పొద్దూ. వీలుంటే ఫోన్ కి ఫింగర్ ప్రింట్ లాక్ ఉపయోగించుకొండి. ట్రాన్సక్షన్ చేసిన వెంటనే మొబైల్ కి లాక్ వేసుకోవాలి. గూగుల్ పే టోల్ ఫ్రీ నంబర్ 18004190157 కి, ఫోన్ పే అయితే 08068727374 లకు కాల్ చేసి వాటిని బ్లాక్ చేయించుకోవాలి.

## తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు జయశంకర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ కె. హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 ( విజన్ఆంధ్ర): సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన అభివృద్ధిశాఖవారిఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆచార్య కొత్త పల్లి జయశంకర్ గారి జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ముఖ్యఅతిథిగాపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, సిపిఓ దశరథం, ఐ అండ్ పిఆర్ డివై ఈఈ భూపాల్ రెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారితదితరులుపాల్గొన్నారు. ఈ వేడుకలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధననే శ్వాసగా, ఆశయంగా భావించి తన జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన గొప్ప యోధుడు ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన తొలి ఉద్యమం అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన అనే లక్ష్యం ప్రజల్లో నీరుగారి అహర్నిశలు కష్టపడి తెలంగాణ సాధించేవరకు నిద్రపోని గొప్ప వ్యక్తి ఎవరంటే జయశంకర్ చెప్పుకోక తప్పదు తెలంగాణ ఉద్యమాన్ని రూతలు ఇచ్చిన మహానుభావుడు. తాను నిరంతరం మేధావులు, ఉన్నత విద్యావంతులు, యువకులు మరియుప్రజలతోనిరంతరంసభలు సమావేశాలు నిర్వహిస్తూ జాగృతం చేసే తెలంగాణ మలి ఉద్యమానికి ప్రేరణగా నిలిచి ఎప్పటికీ. ఆయన మరణించినప్పటికీ ఆయన యొక్క భావాలు చిరస్థాయిగా ఉండే విధంగా తెలంగాణలో ప్రతి వ్యక్తి మరువలేని నాయకుడిగా చరిత్ర పుటల్లో నిలిచిపోయారని

## రాయపోల్ మండల కేంద్రంలో గలఆగ్రోస్ రైతు సేవ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అటెండెన్స్ రిజిస్టర్, ఓ పి రిజిస్టర్, విసిట్ రిజిస్టర్ వెరిఫై చేశారు. డాక్టర్ దుబ్బాక లో మీటింగ్ వెళ్లారని సిబ్బంది తెలపగా స్థానిక అధికారులతో మాట్లాడి నిజనిర్ధారణ చేశారు. ల్యాబ్ సిబ్బందితో శాంపిల్స్ టి-హబ్ కి పంపిస్తున్నారా అని అడిగి రాండమ్ టెస్ట్ లు చేస్తున్నారని ఆరా తీశారు. ర్యాపిడ్ టెస్టులు తప్పనిసరిగా పిహెచ్ సి లో చెయ్యాలని ల్యాబ్ టెక్నీషియన్ ను ఆదేశించారు. రిజిస్టర్ మెయింటెన్ లో పలు సూచనలు చేశారు. విధులు సక్రమంగా నిర్వర్తించాలని రోగులకు వైద్య సేవల విషయం లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి ఎల్లపుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మండల కేంద్రంలో నీ తహసిల్దార్ కార్యాలయం లో రెవెన్యూ సదస్సుల డిస్పోసల్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పెండింగ్ అప్లికేషన్లు త్వరగా పూర్తిచేయాలని తహసీల్దార్ నీ ఆదేశించారు మండలంలో ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మండలంలో 393 ఇండ్లు శాంక్షన్ కాగా 225 గ్రౌండింగ్ అయ్యాయని ఏంపిడిఓ కలెక్టర్ కి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు నాట్ స్టార్టెడ్ వారికి స్టార్ట్ చేసే విదంగా చర్యలు తీసుకోవాలి. PMAY యాప్ లో రోజు వారిగా టార్గెట్ పెట్టుకుని అప్లోడ్ చెయ్యాలి. హౌసింగ్ డి ఈ పర్యవేక్షణ పెండింగ్ ఉందా, పేమెంట్ లు వస్తున్నాయని ఆరా తియ్యగా బ్యాంక్ అకౌంట్ సాంకేతిక సమస్యలు ఉంటే ఈ-కేవైసి చేయించుకోవాలని సూచించారు. మండలకేంద్రం లో బొడ్డు సంతోష ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా ఇంటి నిర్మాణం పూర్తి చెయ్యాలని సూచించారు. వనమహొత్సవం టార్గెట్ ను 100% పూర్తి చెయ్యాలని ఎం పి డి ఓ ను ఆదేశించారు. మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంన్నీ జిల్లా కలెక్టర్ ఆకస్మిక సందర్శించారు. సేల్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. రైతుకి భూమి ప్రకారమే ఎరువులు అందజేయాలని తెలిపారు. రైతులకు ఎరువులు అదికంగా వాడకూడదని దాని వల్ల ఆరోగ్యం పాడవుతుందనీ తెలిపారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ కృష్ణ మోహన్, ఎంపిడిఓ బాలయ్య, ఎంపిఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

## వేల్పూర్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

### ఎంపీడీఓ, తహసీల్ కార్యాలయాల సందర్శన భూభారతి దరఖాస్తులపై రెవెన్యూ అధికారులతో సమీక్ష పీ.హెచ్.సీ, జెడ్పీ హైస్కూల్, ఎరువుల గోడౌన్ తనిఖీ





నిజామాబాద్, ఆగస్టు 06 :( విజన్ ఆంధ్ర ) వేల్పూర్ మండల కేంద్రంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సహకార సంఘం ఎరువుల గోడౌన్ లను కలెక్టర్ సందర్శించారు. పాఠశాలలో బోధన, బోధనేతర సిబ్బందితో పాటు విద్యార్థుల హాజరును ఫేస్ రికగ్నేషన్ విధానం (ఎఫ్.ఆర్.ఎస్) ద్వారా చేపడుతున్నారా లేదా అని పరిశీలించారు. సాంకేతిక ఇబ్బంది కారణంగా కొంతమంది విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు నమోదు కావడం లేదని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజన్న తెలుపగా, కలెక్టర్ అప్పటికప్పుడు తన సమక్షంలోనే ఎఫ్.ఆర్.ఎస్ పద్ధతిన విద్యార్థుల హాజరును ఆన్లైన్ లో నమోదు చేయించారు. నూతనంగా ప్రవేశపెట్టిన ముఖ గుర్తింపు హాజరు విధానం సంపూర్ణంగా అమలు అయ్యేలా చూడాలని, క్షేత్రస్థాయిలో ఇబ్బందులు తలెత్తితే వాటిని పరిష్కరించుకుంటూ ముందుకువెళ్లాలని సూచించారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులకు వివిధ సబ్జెక్టులలో ఉపాధ్యాయులు విద్యను బోధిస్తున్న తీరును గమనించారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి, అలాంటి వారి పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని హితవు పలికారు. వంట గది, మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, ఉడకబెట్టిన కోడి గుడ్డును అందించాలని ఆదేశించారు. విద్యార్థులు అందరూ తరగతులకు ప్రతిరోజూ హాజరయ్యేలా చూడాలని అన్నారు. అంతకుముందు కలెక్టర్ వేల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీ.హెచ్.సీ ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను, అందుబాటులో ఉన్న ఔషధ నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. కాన్పులు చేసేందుకు వీలుగా అన్ని వసతులు అందుబాటులో ఉన్నందున గర్భిణీలు స్థానికంగానే సుఖ ప్రసవాలు చేయించుకునేలా అవగాహన కల్పించాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వీణకు సూచించారు. జాతీయ నులి పురుగు నివారణ మాత్రల పంపిణీ, వ్యాక్సినేషన్, గర్భిణీలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షల నిర్వహణ తదితర కార్యక్రమాలు సంపూర్ణంగా అమలయ్యేలా చూడాలని అన్నారు. లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలు వంటివి చోటుచేసుకోకుండా గట్టి నిఘా ఉంచాలని, ఏదైనా స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు గమనిస్తే వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని, అలాంటి కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. కాగా, పీ.హెచ్.సీలలో బేబీ వార్మర్లు పని చేయడం లేదని తెలుసుకున్న కలెక్టర్, టీ.జీ.ఎం.ఎస్.ఐ.డీ.సీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు ఫోన్ చేసి, వెంటనే అన్ని పీ.హెచ్.సిలలో బేబీ వార్మర్లకు మరమ్మతులు చేయించాలని, అవసరమైన చోట కొత్తవి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్, ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఎరువుల స్టాక్ వివరాలతో కూడిన బోర్డును రైతులకు కనిపించే విధంగా ప్రదర్శించాలని, పూర్తి స్థాయిలో అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, జిల్లాలో ఎక్కడ కూడా ఎరువుల పంపిణీ సమయంలో టోకెన్ పద్ధతి, క్యూ విధానాలను అమలు చేయకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో గ్రామం వారీగా రెవెన్యూ అధికారులు, సిబ్బందితో సమీక్ష జరిపారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అక్కడి నుండి ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ఎంపీడీఓ బాలకిషన్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలన సేవా కేంద్రంలో దరఖాస్తులు స్వికరిస్తున్నారా అని ఆరా తీసిన కలెక్టర్, ఆన్లైన్ వివరాలను పరిశీలించారు. ప్రజా పాలన సేవా కేంద్రం కొనసాగుతున్నట్లు ప్రజలకు తెలిసేలా ఫ్లెక్సిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కాగా, ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల ప్రగతి గురించి పంచాయతి కార్యదర్శి వినోద్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. లబ్దిదారులు అందరూ ఇళ్ళను నిర్మించుకునేలా పర్యవేక్షణ జరపాలని సూచించారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

హైదరాబాద్,ఆగస్టు 6 : తమ పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు జిల్లాల నుంచి భారీగా తరలివచ్చి, డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం వద్ద ధర్నాకు దిగారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మధ్యాహ్న భోజన కార్మికులపై పోలీసులు ఉక్కుపాదం మోపడంపై మండిపడ్డారు. మహిళా కార్మికులందరినీ బలవంతంగా పోలీసు వ్యాన్లలో ఎక్కించి, ఆయా పోలీసు స్టేషన్లకు తరలించారు. పెండింగ్ బకాయిలు చెల్లించకపోవడమే కాకుండా తమను అరెస్టు చేయడంపై మహిళా కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.